పేజీలు :12
వేల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి:.. సంచిక:.. శనివారం, 11 అక్టోబర్, 2025 ఎడిటర్:.... పేజీలు: 12 వేల: 05/-



## చెదిరిన ట్రంప్ కల..

- 8 యుద్ధాలు ఆపినా నోబెల్ రాలేదు..!


న్యూఢిల్లీ,
ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారం వెనిజుల ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు దక్కింది. దాంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ కల చదిరిపోయింది. ఈ క్రమంలో ఈ అవార్డుపై వైట్ హౌస్ స్పందించింది. డొనాల్డ్ ట్రంప్‌కు బదులుగా వెనిజులా ప్రతిపక్ష నాయకురాలికి శాంతి పురస్కారాన్ని ఇవ్వాలన్న నోబెల్ కమిటీ నిర్ణయాన్ని శ్వేత సౌధం విమర్శించింది.నోబెల్ బహుమతిని ఎంపిక చేసే ప్యానెల్ శాంతికి బదులుగా రాజకీయాలను ఎంచుకుందని పేర్కొంది. వైట్ హౌస్ ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.

-మిగతా 2 లో

## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు చెక్

### రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల

- ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పన ఫండ్స్ రిలీజ్
- సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



హైదరాబాద్
సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ

-మిగతా 2 లో



## పాక్‌కు భారీ షాక్ ఇచ్చిన యూఎస్

- ఆ మిస్సైల్స్ సరఫరాకు నో..!


న్యూఢిల్లీ,
దాయాది దేశం పాకిస్తాన్‌కు భారీ షాక్ తగిలింది. అత్యాధునిక మిస్సైల్స్‌ను సరఫరా చేసేందుకు అమెరికా నిరాకరించింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. పాకిస్తాన్‌కు కొన్ని ఆయుధాలు, సామగ్రి సరఫరా చేస్తామని.. అయితే, కొత్త ఆయుధాలను మాత్రం సరఫరా చేయబోమని అగ్రరాజ్యం స్పష్టం చేసింది. పాక్‌కు ఆధునిక అడ్వాన్స్‌డ్ మీడియం రేంజ్ ఎయిర్-టు-ఎయిర్ క్షిపణులను అందిస్తుందని పలు నివేదికలు తెలిపాయి. తాజాగా ఈ వార్తలను యూఎస్ ఖండించింది. ఈ మేరకు అమెరికా రాయబార కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేసింది.సెప్టెంబర్ 30న యుద్ధ విభాగం పాక్‌తో సహా అనేక దేశాలకు ఆయుధాలు, సామగ్రి అమ్ముతున్నట్లుగా ప్రకటించింది. పలు మీడియా నివేదికలు మాత్రం అమ్రామ్ మిస్సైల్స్‌ను పాకిస్తాన్‌కు సరఫరా చేస్తారని పేర్కొన్నాయి. అయితే, పాక్ సైనిక ప్రస్తుత సామర్థ్యాలను పెంచే ప్రణాళిక ఏం లేదని తాజాగా యూఎస్ తేల్చి చెప్పింది. పాక్‌కు అమ్రామ్ మిస్సైల్స్‌ను అమ్మకాన్ని యూఎస్ యుద్ధ విభాగం ఆమోదించిందని అనేక పాకిస్తాన్ మీడియా

-మిగతా 2 లో

## ఆఫ్ఘన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

- తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ

న్యూఢిల్లీ,
అఫ్ఘాన్ భూభాగంలో ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన మీడియా సమావేశంలో పాక్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘానిస్థానీల ధైర్యసాహసాలకు పరీక్ష పెట్టొద్దని కూడా గట్టి వార్నింగ్ ఇచ్చారు. కాబుల్‌లోని తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులను టార్గెట్ చేస్తూ పాక్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. అయితే, అఫ్ఘాన్ కేంద్రంగా చేసుకుని తమపై దాడులు చేస్తున్న ఉగ్రవాదుల తీరుతో సహనం నశించి ప్రతి దాడి చేస్తు?న్నామని పాక్ పేర్కొనడం గమనార్హం. పాక్ దాడులపై అఫ్ఘాన్ మంత్రి ముత్తకీ



-మిగతా 2 లో

## హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

- మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటి సీఎం
- హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

హైదరాబాద్
హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు.

-మిగతా 2 లో



## హైడ్రా దూకుడు


### బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

- 5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు
- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా
- చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా
- భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా



హైదరాబాద్
హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు

-మిగతా 2 లో



## కొరినా మచాడోకు నోబెల్ శాంతి బహుమతి

- నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం
- తమ పోరాటానికి అండగా నిలబడ్డందుకు కృతజ్ఞతలు

న్యూఢిల్లీ,
ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతినిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం ఇస్తున్నట్లు వెనిజులా పోరాటయోధురాలు మరియా కొరీనా మచాడో ప్రకటించారు. ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ.. చివరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం వరించింది. దీనిపై తాజాగా మచాడో తన సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ.. ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తోన్న డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితం

-మిగతా 2 లో




## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్

- మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే
- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం
- పార్టీ నేతల సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్

హైదరాబాద్,
బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

-మిగతా 2 లో

## కొట్లాడడమే జాగృతి లక్ష్యం



- ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం
- జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు

హైదరాబాద్,
జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు

-మిగతా 2 లో

## ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ మెరుపు దాడులు

- తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఈ దాడులు
- ఆఫ్ఘాన్ మంత్రి భారత్ పర్యటన వేళ ఈ ఘటన



న్యూఢిల్లీ,
తాలిబన్ పాలనలోని ఆఫ్ఘనిస్థాన్‌పై దాయాది పాకిస్థాన్ మెరుపు దాడులు చేసినట్లు తెలుస్తోంది. గురువారం రాత్రి ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ లో బాంబు పేలుళ్లు కలకలం సృష్టించాయి. తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్లు సమాచారం. ఈ దాడుల్లో టీటీపీ చీఫ్ ముఫ్తీ నూర్ మెహ్సూద్ మరణించి ఉండొచ్చని పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి.పలు అంతర్జాతీయ నివేదికల ప్రకారం.. కాబూల్‌లోని తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్

-మిగతా 2 లో

# చెదిరిన ట్రంప్ కల..

(మొదటి తరువాయి)



యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ శాంతి ఒప్పందాలకు మధ్యవర్తిత్వం చేస్తూ యుద్ధాలను అడ్డుకుంటూ ప్రాణాలను కాపాడుతూనే ఉంటారన్నారు. ఆయనకు మనవతావాది అని.. ఆయనలాంటి వారు తన దృఢ సంకల్పంతో పర్వతాలను సైతం కదిలించగలరన్నారు. ఇదిలా ఉండగా.. ఐరల్ లేడీగా పిలుచుకునే వెనిజుల ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో టైమ్ మ్యాగజైన్ 2025 వంద మంది అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. వెనిజులా ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటంలో ఆమె కృషికి శాంతి పురస్కారంతో మచాడోను సత్కరిస్తున్నట్లు నోబెల్ కమిటీ పేర్కొంది.

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు చెక్

(మొదటి తరువాయి)

సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టేక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

# పాక్‌కు భారీ షాక్ ఇచ్చిన యూఎస్

(మొదటి తరువాయి)

ఛానెల్స్‌ను సైతం పేర్కొనడం గమనార్హం. టక్సన్, అరిజోనాలో ఉన్న రేథియాన్ కంపెనీ పాకిస్తాన్‌కు అధునాతన క్షిపణులను సరఫరా చేస్తుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ నివేదికలను పాకిస్తాన్ వైమానిక దళం సైనిక సామర్థ్యాలను పెంచే చర్యగా భావించగా.. తాజాగా అమెరికా అలాంటి ప్రణాళికలు లేవని స్పష్టం చేసింది. పాకిస్తాన్ F-16 ఫైటర్ జెట్‌ల కోసం 2007లో అమెరికా నుంచి 700 అమ్రామ్ మిస్సైల్‌ను తీసుకుంది. ఆ సమయంలో ఇది ఎయిర్-టు-ఎయిర్ అమ్రామ్ మిస్సైల్స్ కోసం అతిపెద్ద అంతర్జాతీయ ఆర్డర్. పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ సెప్టెంబర్‌లో వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసినప్పుడు కొత్త ఒప్పందంపై ప్రచారం జరిగింది. యూఎస్ ఎయిర్ ఫోర్స్ ప్రకారం.. ఈ ఈ మిస్సైల్ ప్రత్యేక లక్షణం దాని టార్గెట్-లాక్ సామర్థ్యం దీని సొంతం. ఇది సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించి, కంటి రెప్పపాటులో తన లక్ష్యాన్ని ధ్వంసం చేస్తుంది. దీనిని సెప్టెంబర్ 1991లో యూఎస్ సైన్యంలో చేర్చారు. హ్యూస్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీ, రేథియాన్ సంయుక్తంగా తయారు చేస్తున్నాయి. ఈ క్షిపణి 143.9 అంగుళాలు పొడవు, 150.75 కిలోల బరువు ఉంటుంది.

# అఫ్ఘన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

(మొదటి తరువాయి)




స్పందించారు. ’సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాలపై దాడులు జరిగినట్టు తెలుస్తోంది. పాక్ తప్పు చేస్తోంది. దాదాపు 40 ఏళ్ల తరువాత అఫ్ఘానిస్థాన్‌లో శాంతి నెలకొంది. అభివృద్ధి కనిపిస్తోంది. ఈ సమయంలో మా ధైర్యసాహసాలను పరీక్షించే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ఏం జరుగుతోందో రష్యా, అమెరికా, నాటోలను వెళ్లి అడగొచ్చు. అఫ్ఘాన్‌తో గేమ్స్ వద్దని వారు చెబుతారు’ అని ముత్తకీ వార్నింగ్ ఇచ్చారు. సీమాంతర ఉగ్రవాదం అంశంలో గత కొన్ని నెలలుగా పాక్, అఫ్ఘానిస్థాన్ మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో తాలిబన్ ప్రభుత్వం భారత్‌కు దౌత్య బంధాలు మెరుగు పరుచుకునేందుకు ప్రయత్నించడం పాక్‌కు కంటగింపుగా మారింది. ఈ క్రమంలోనే సీమాంతర దాడులకు దిగొద్దంటూ పాక్‌ను అఫ్ఘాన్ మంత్రి హెచ్చరించారు. ఇలాంటి చర్యలతో సమస్యలు పరిష్కారం కావని హెచ్చరించారు. ఇక అఫ్ఘానిస్థాన్ సౌర్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యానికి తాము పూర్తి మద్దతు ఇస్తామని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ముత్తకీకి భరోసా ఇచ్చారు.

# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

(మొదటి తరువాయి)




రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు.

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్

(మొదటి తరువాయి)



భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్దంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

# హైడ్రా దూకుడు

(మొదటి తరువాయి)

నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది

## కొట్లాడడమే జాగృతి లక్ష్యం

(మొదటి తరువాయి)

తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ.2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. అడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

## ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ మెరుపు దాడులు

(మొదటి తరువాయి)

శిబిరాలే లక్ష్యంగా పాక్ జెట్‌లు వైమానికి దాడులు చేశాయి. టీటీపీ చీఫ్ నూర్ మెహ్సూద్‌ను హతమార్చడమే లక్ష్యంగా షాహిద్ అబ్దుల్ హక్ స్క్వేర్ సమీపంలో వైమానిక దాడి జరిగినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే, పాక్ వైమానిక దాడుల్లో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని నివేదికలు తెలిపాయి. పౌర నిర్మాణాలు దెబ్బతిన్నట్లు వెల్లడించాయి. ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగమంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఈ సమయంలో కాబూల్‌పై పాక్ దాడులు చేయడం గమనార్హం.

## కొరినా మచాడోకు నోబెల్ శాంతి బహుమతి

(మొదటి తరువాయి)

ఇస్తున్నానని చెప్పారు. వెనెజువెలా ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించడం మా పోరాటం ముగింపునకు ఊతమిస్తుంది. స్వేచ్ఛ పొందేందుకు దోహదపడుతుంది. విజయానికి దగ్గరలో ఉన్నాం. గతంలో లేనంతగా అధ్యక్షుడు ట్రంప్, అమెరికా, లాటిన్ అమెరికా ప్రజలపై ఆధారపడతాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు ప్రధాన మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అధ్యక్షుడు ట్రంప్‌నకు అంకితం చేస్తున్నా అని మరియా పేర్కొన్నారు. అంతకుముందు నార్వే నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బ్రెగ్ హార్ప్‌క్వెన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శాంతి పురస్కారాన్ని ఇవ్వనున్న విషయాన్ని ఆమెకు ముందుగానే తెలియజేశారు. నాకు ఈ పురస్కారం రావడం నమ్మలేకపోతున్నా. మాటలు రావట్లేదు. వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు. మేము సాధించాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. తప్పకుండా విజయం సాధిస్తాం. ఇదో ఉద్యమం అని మీరు అర్థం చేసుకున్నారని భావిస్తున్నా. అయితే, ఇది నా ఒక్కరి గెలుపు కాదు. వ్యక్తిగతంగా నేను దీనికి అర్హురాలిని కాదని అనుకుంటున్నా. ఇది సమాజం మొత్తం సాధించిన విజయం. మా ప్రజలకు లభించిన అతిపెద్ద గుర్తింపు అని మరియా కొరీనా పేర్కొన్నారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని పేర్కొంది.

# బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ఆటంకం

- రాజకీయ దురుద్దేశంతోనే అడ్డగింత
- బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి
- విలేకర్ల సమావేశంలో జూలకంటి



మీడియాటుడే ప్రతినిధి ఆరిఫ్ మిర్యాలగూడ. బీసీ రిజర్వేషన్ అమలులో కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగించిందని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి గవర్నర్కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదని చెప్పారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందని తెలిపారు బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా తమ అనుకూలంగా ఉంటే జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని ప్రజా ప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముంగిట అనేక అవకాశాలు ఉన్నాయని దానిలో ప్రధానంగా సుప్రీంకోర్టుకు వెళ్లడమా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడమా పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికలకు వెళ్లడమా లేకపోతే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు దీనికోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి రాగిరెడ్డి మంగారెడ్డి నాయకులు గోవర్ధన కోటిరెడ్డి అరుణ నాగేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకంగా ఉన్న బిజెపిని గద్దె దించాలి

- బెల్లంకొండ సత్యనారాయణ
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



మీడియా టుడే అక్టోబర్ 10 కోదాడ (నడిగూడెం)–: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద గురువారం హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే ఇప్పటికైనా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోరే శక్తులు ప్రజాస్వామిక వాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలో విలేకరులతో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపిన స్పందించలేదు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపిన ఆమోదించకపోవడం వల్లనే రిజర్వేషన్లు ఆగిపోయాయి అని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. బిజెపి కులతత్వ మనువాద పార్టీ అయినందున కుల వ్యవస్థ అసమానతలు ఉండాలని మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుంది ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ మహిళలకు రావాల్సిన హక్కులంటిని కాల రాస్తుంది అని రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. కేంద్రంలో అధికారంలో బిజెపి ఉండటం వల్లనే ఈరోజు రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడింది బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలంటే రాష్ట్రంలో కేంద్రంలో బిజెపి లేకుండా ఓడిస్తేనే బీసీ రిజర్వేషన్ అమలు అవుతాయని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్రాలకి నిధులు ఇవ్వకుండా యూరియా సరఫరా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద వ్యతిరేకత రావాలని కేంద్ర ప్రభుత్వం నాటకాల ఆడుతుందని విదేశాల నుండి పత్తినీ ఎలాంటి సుఖాలు లేకుండా దిగమతి చేసుకోవడానికి అనుమతి ఇచ్చిందని పత్తి రైతులను దెబ్బతీయటం కొరకే కేంద్ర ప్రభుత్వం చూస్తుందని, యూరియా అవసరమైనప్పుడు యూరియా సరఫరా చేయదు, పంట చేతికొచ్చినప్పుడు గిట్టుబాటు ధర ఇవ్వదు ఇలాంటి రైతు వ్యతిరేక నిర్ణయాలనీ తీవ్రంగా వ్యతిరేకించలనీ రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు, బీసీ, ఎస్సీ,మైనార్టీ, మహిళ మహిళలు మొత్తం పోరాటాలకు సిద్ధం కావాలని బెల్లంకొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# బీసీల సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి



మీడియా టుడే ప్రతినిధి కృష్ణ అక్టోబర్ 10 కోదాడ నడిగూడెం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు జరిగేంత వరకు బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని బహుజన సామాజిక న్యాయం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయరామారావు శుక్రవారం నాడు నడిగూడెం మండల కేంద్రంలో పత్రికా విలేకరి సమావేశంలో స్థానికం గా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లకు సంబంధిం చి ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 పై రెడ్డి జాగృతి సంఘం నాయకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి బీసీల నోటి దగ్గర కూడని కాళ్ల దనడం సరైంది కాదన్నారు.ఇప్పటికైనా బీసీ సమాజం మేల్కొనాలన్నారు. రాష్ట్ర శాసనసభలో 42 % శాతం బిసి రిజర్వేషన్లకు సంబంధించి బిల్లు ఆమోదించి గవర్నర్ వద్దకు పంపి నేటికీ ఆమోదం తెలుపకపోవడం కారణాలను తెలపాలన్నారు. బిల్లు ఆమోదానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు, బీసీ సంఘాల నాయకులు ఢిల్లీ వెళ్లి ఆందోళనలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వము అనుమతి ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వము బాధ్యత వహించాలన్నారు. మరోసారి బీసీలంతా ఐక్యమై సమస్య సాధనకు పోరు సాగించాలన్నారు.

# డిపిఓ రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ప్రెస్ క్లబ్.

- డిపిఓ ని సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్
- అక్రమ నిర్మాణాలపై డిపిఓ కు వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రెస్ క్లబ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు , అక్టోబర్ 10 (మీడియా టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలో నూతన జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు డిపిఓ రాంబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ... మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తేవడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.జిల్లా కేంద్రం కొత్తగూడెం చుట్టూ పక్కల మండలాల్లో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల ను నిలుపుదల చేయాలని, గిరిజన చట్టాలను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డిపిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్ భద్రాచలం, ప్రభాకర్ కొత్తగూడెం ,జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సమాచార హక్కు చట్టం 2005 వేడుకలు

- సమాచార హక్కు చట్టానికి నేటితో 20 ఏళ్లు పూర్తి
- దరఖాస్తు చేసిన 30 రోజులలోపు పౌరులకు సమాచారం అందించాలి ఎంపీడీవో శేషగిరి శర్మ




మీడియా టుడే ప్రతినిధి ఆరిఫ్ మిర్యాలగూడ. మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలొ సమాచార హక్కు చట్టం 2005 వేడుకలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధికారి శేషగిరి శర్మ పాల్గొని కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది ఏపిఎం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 మనదేశంలో 12.10.2025 నుండి అమలులోకి వచ్చిందని ఈనెల అక్టోబర్ 12వ తేది నాటికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పౌరులలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు పారదర్శకత పౌరుల భాగస్వామ్యం మరియు సుపరిపాలనను ప్రోత్సహించడానికి ఈ చట్టం ఉపయోగ పడుతు%శీ%దన్నారు ప్రజా ప్రయోజనంగా దీనిని పరిగణించాలని పారదర్శకత మరియు ప్రజాస్వామ్యం యొక్క పనితీరు ఇది తెలియజేస్తుందని సమాచార హక్కుచట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరుడికి 30 రోజులలో సమాచారం అందజేయాలని తెలియజేశారు పౌరులు తెలుగు భాషలో దరఖాస్తు రాసి పేపర్ పైన పది రూపాయల స్టాంపు అతిచించి వారు కోరిన సమాచారాన్ని రాసి సంబంధిత అధికారికి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి ద్వారా సమాచారాన్ని పొందవచ్చు అన్నారు దానికి సంబంధిత అధికారి 30 రోజులలో సమాధానం సమర్పించవలసి ఉంటుందని తెలిపారు పౌర సమాచార అధికారి ఇచ్చిన సమాచారం సంతృప్తికరంగా లేకుంటే తప్పుదారి పట్టించే విధంగా ఉంటే అది అసత్యమని భావిస్తే చెల్లించమని కోరిన రుసుము సహేతికము అనిపిస్తే మొదటి అప్పీలు అధికారికి దాఖలు చేయాలని ఎంపీడీవో శేషగిరి శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతతో సంపూర్ణ ఆరోగ్యం

- కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు,అక్టోబర్ 10(మీడియా టుడే): అనవసర ఆలోచనలకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్, చుంచుపల్లిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలి, ఒత్తిడి,ఆందోళనల కారణంగా చాలా మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు.పనివత్తిడి, నిద్రలేమి,ఆరోగ్య అలవాట్లు మార్పులు, విచారణ, మానసిక స్థితి మార్పులతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని సుజాత నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి .రమేష్ అన్నారు. చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు.మానసిక ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పురుషోత్తం రావు, పి.నిరంజన్ రావు, సాహితీ పాల్గొన్నారు.

# విఠల్ రావు నగర్‌లో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.



మణుగూరు, అక్టోబర్ 10 (మీడియా టుడే : మణుగూరు మండల పరిధిలోని విఠల్ రావు నగర్‌లో శుక్రవారం సింగరేణి సేవా సమితి ,,సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ మాట్లాడుతూ.. బొగ్గు గనుల పరిసర గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా ఈ శిబిరం నిర్వహించడం జరిగిందని అన్నారు.గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు ఇంటి మరియు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 155 మందికి సాధారణ వ్యాధులపై ఉచిత మందులు పంపిణీ చేయగా, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందులు కూడా అందజేశారు.అనంతరం గ్రామ ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పించిన సింగరేణి వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.ఈ శిబిరంలో డాక్టర్ బెనర్జీ, స్టాఫ్ నర్స్ అనంతలక్ష్మి, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ వి. మారీశ్వరరావు,ఏరియా ఆసుపత్రి సిబ్బంది రమ,రాము,భాను,విఠల్ రావు నగర్ గ్రామస్తులు, శ్రీరామ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ రాకపోవటానికి కారణం బిజెపి ప్రభుత్వమే

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మీడియా టుడే ప్రతినిధి కృష్ణ అక్టోబర్ 10 కోదాడ మోతే సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయిని,దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయంకోరేశక్తులు,ప్రజాస్వామికవాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా కేంద్ర ప్రభుత్వం స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపించినాఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయని గుర్తు చేశారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని విమర్శించారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ తీయలేదని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో బిజెపి ఉండడం వల్లనే ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిరదని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీకి పుట్టగతులు లేకుండా చేస్తేనే సాధ్యం అవుతుందన్నారు.

# వైద్య సిబ్బందికి పూర్తి రక్షణ కోసం హెపటైటిస్-బి వ్యాక్సినేషన్ - అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు.

- నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశిత సమయానికి వాక్సిన్ తీసుకోవాలి.



భద్రాచలం,అక్టోబర్ 10 (మీడియా టుడే : నేషనల్ వైరల్ హెపాటైటిస్ కంట్రోల్ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి సూచనల ప్రకారం వైద్య ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే అధికారులు, సిబ్బంది వర్కర్లందరూ హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను తప్పనిసరిగా తీసుకోవాలని అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు అన్నారు. శుక్రవారంనాడు ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టరు. సైదులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే సిబ్బంది తాను చేస్తున్నటువంటి పనిలో భాగంగా తెలిసో తెలియకనో వృత్తిలో భాగంగా హెపటైటిస్– బి బారిన పడే ఆస్కారం ఉంటుందని అన్నారు.ఆస్పత్రిలో పనిముట్లు, సిరంజిలు, బెడ్లు, ఫ్లోరో, ఇతర కలుషిత వ్యర్థాలను తాకినప్పుడు ఈ వ్యాధి బారిన పడితే సిరోసిస్ (కాలేయం పనిచేయక), కాలేయ క్యాన్సర్ సోకే వీలుందని,అందువల్ల హెల్త్ కేర్ సిబ్బంది అందరూ ముందస్తుగా హెపటైటిస్ బి వాక్సినేషన్ ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది హెపటైటిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని మిగతా అన్ని ఆసుపత్రిలలో పనిచేసే సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ వ్యాక్సినేషన్ మూడు డోసుల్లో ఉంటుందని, ప్రస్తుతం ఇచ్చే డోసు జీరో డోస్ అని, మిగిలిన రెండు డోసులను కూడా నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయానికి అనుకూలంగా తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం జిల్లా పోగ్రామ్ పర్యవేక్షణ అధికారి డాక్టరు పుల్లారెడ్డి హైపోటైటిస్ బి వ్యాక్సిన్ తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలు ,సిబ్బందికి ఉన్న అపోహలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ రామకృష్ణ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య, జిల్లా ప్రోగ్రాం అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం

- బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్




మీడియా టుడే /మాడుగుల పల్లి (అక్టోబర్10) ప్రతినిధి రామకృష్ణ మాకు రావలసిన వాటా రానీయకుండా రిజర్వేషన్ వ్యతిరేకులు కుట్రలు పన్నుతున్నారని జనాభాలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేక కొంతమంది రెడ్డి జాగృతి సంస్థకు చెందినటువంటి నాయకులు హైకోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం చాలా సిగ్గుచేటని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్ అన్నారు బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ. రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు ఇప్పటికైనా బీసీలు అంత ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని మేమేంతో మాకు అంత వాటాకై ఐక్యంగా ఉండకపోతే భవిష్యత్తులో బీసీలు వెనుకబడిపోతారని అన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకులని గ్రామాలలో తిరగనీయకుండా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో : బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్, బీసీ యువజన సంఘం నాయకులు జానపాటి రవి రజక, గుండెపూరి సత్యనారాయణ రజక, బంటు సత్యచంద్ర ముదిరాజ్, చాకలి బాలయ్య, పిట్టల శ్రీనివాస్, ఘంటా రాంబాబు యాదవ్, బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రెస్ క్లబ్ ముఖ్య సమావేశం.

- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు , అక్టోబర్ 10 (మీడియా టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఎలా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయో సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తేవాలని ఆయన అన్నారు..ఈ సమావేశంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గోపి, సతీష్, మనోజ్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, రబ్బానీ, రిషి, పాల్గుణ, శ్రీమన్నారాయణ, వాసు, భూపేష్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీ పరిధిలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంప్ కార్యక్రమం



మీడియం టుడే అక్టోబర్ 10 హాలియా: హాలియా మున్సిపల్ కార్యాలయ పరిధిలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంప్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ: హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనధికార వ్యర్థ సేకరణకారులు కాగితాలు ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను సేకరించి జీవనోపాధి పొందుతున్న వారిని గుర్తించడానికి మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర సామాజిక న్యాయం మరియు అధికార పరిరక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నమస్తే పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వ్యర్థ సేకరణకారులకు గుర్తింపు కార్డులు సామాజిక భద్రత ఆరోగ్య బీమా నైపుణ్యాభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా, ఈ కార్యక్రమం ద్వారా వీరికి ఇతర ఆర్థిక వనరులు సృష్టించుకునే అవకాశాలు కూడా కల్పించబడతాయని కమిషనర్ వివరించారు. క్యాంప్ లో సిబ్బంది వారికి ఈ పథకం యొక్క ఉద్దేశ్యాలు, లాభాలు, నమోదు ప్రక్రియ మొదలైన విషయాలను వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గా రెడ్డి పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, అలాగే వ్యర్థ సేకరణకారులు పాల్గొన్నారు.

# వర్క్ చేశారు నాణ్యతను మరిచారు బిల్లు తీసుకున్నారు.

**– నాసిరకం పనులతో కోట్లు సోహా**
**– సంబంధిత శాఖ వారికి భారీ మొత్తంలో ముడుపులు అందాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి**
**– కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త**





మీడియా టుడే అక్టోబర్ 10 కోదాడ (మునగాల) –: కోదాడ డివిజన్ పరిధిలో ముత్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనుల్లో నాణ్యత లోపాలు, మట్టి పని చేయకుండానే చేసినట్లుగా బిల్లులు డ్రా చేశారు, సాండ్, సిమెంట్ ప్రామాణికంగా వాడకుండా దాదాపు 5 కోట్ల ప్రజాధనానికి గండి కొట్టారు.

**ప్రాజెక్టు లక్ష్యం**
లక్షలాది ఎకరాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని సమర్థవంతంగా అందించేందుకు ముత్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులను చేపట్టినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పనుల లక్ష్యం నీటి లీకేజీ నివారించి సాగునీటి సరఫరాను మెరుగుపరచడం, రైతులకు లాభాదాయకమైన వ్యవసాయ ఉత్పాదకతను పెంచటం లక్ష్యంగా ఉన్నాయి. ఈ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంతో జరిగాయి దీనివల్ల దాదాపు 5 కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యింది. కాబట్టి దీనిపై నిజనిర్ధారణ, వాస్తవ నిరూపణ కమిటీతో, (డీజీ) విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ తో విచారణ జరిపించగలరని కోరుతూ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త. ముత్యాల బ్రాంచ్ కెనాల్ కాలువ లైనింగ్ పనుల్లో గుర్తించిన ప్రధాన నాణ్యత లోపాలు భారతీయ ప్రమాణాలు, సాంకేతిక నిబంధనలను ఉల్లంఘించడమే కాక ప్రాజెక్టు లక్ష్యాలను నీరుగారిచేలా చేసినారు, కాలువలో పూడిక తీసి తిరిగి అదే మట్టిని శ్లోపుల్లో వాడడం జరిగింది. బయటనుండి మట్టినితెచ్చి పొయ్యకుండా ప్రభుత్వం నుండి మట్టి పనికి బిల్లులు డ్రా చేశారు. కాలువ పునరుద్ధరణలో మొదటి దశగా కాల్వలో పూడిక పూర్తిగా తొలగించి బయటపోసి ఫౌండేషన్ను సిద్ధం చేయాలి. కాని కాలువలో తీసిన పాత నాసిరకమైన మట్టిని తిరిగి శ్లోపుల్లో బేస్ మట్టిగా వాడినారు, బేస్ మట్టి నాసిరకంగా ఉండడం వల్ల లైనింగ్ బేస్ బలహీనంగా మారుతుంది. లైనింగ్ స్థిరత్వం దెబ్బతింటుంది. నీటి ఒత్తిడిని తట్టుకోలేక లైనింగ్ లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది.

**కాంక్రీట్ లైనింగ్ బేస్ ఐఎస్ కోడ్ ప్రమాణాలను ఉల్లంఘించినారు**
రోలింగ్ లేకుండా సోపుల్లో, బేస్ లో లూజు మట్టిపై లైనింగ్ వేసినారు. లైనింగ్ వేసే ముందు బేస్ లోని లూజు మట్టిని రోలర్ తో కంపాక్ట్ చేయాలి కానీ లూస్ మట్టి పైనే కాంక్రీట్ లైనింగ్ వేశారు. దానివల్ల కాంక్రీట్ సరిగా కూర్చోదు బలహీనమైన లూజు మట్టి అండర్ బెండింగ్ కాంక్రీట్ లైనింగు బేస్ మట్టికి గ్యాప్స్ ఏర్పడడం వల్ల కాంక్రీట్ కుంగిపోయి విరిగిపోతుంది. తద్వారా లైనింగ్ నీటి ఒత్తిడికి గురై బలహీన ప్రాంతంలో లైనింగ్ విరిగిపోయి లీకేజీలు ఏర్పడే ప్రమాదం ఉంది.

**కాంక్రీట్ మందం వెయ్యడంలో నిర్లక్ష్యం**
కాంక్రీట్ మందం అత్యంత తక్కువగా 40–60 ఎం ఎం వరకు మాత్రమే వేశారు. గవర్నమెంట్ డిజైన్ ప్రకారం కాంక్రీట్ లైనింగ్ కనీసం 70 ఎం ఎం మందం ఉండాలి కానీ ఇక్కడ 40–60 ఎం ఎం మాత్రమే వేసినారు, దీనివలన లైనింగ్ నీటి ఒత్తిడిని తట్టుకోలేక త్వరగా విరిగిపోతుంది(పాడైపోతుంది) దీనివల్ల నీటి పొదుపు లక్ష్యం నెరవేరదు, మరమ్మత్తుల ఖర్చు పెరిగిపోతాయి.

**ఇసుకకు బదులు పూర్తిగా రాక్ డస్ట్ వాడినారు**
నాణ్యమైన రివర్ సాండ్ ను 50% వాడవలసి ఉండగా మొత్తం నాసిరకమైన రాక్ డస్టును వాడినారు. చూడడానికి ఒక లారీ ఇసుకను అక్కడ అద్దపోసి ఇన్స్పెక్షన్ కు వచ్చిన క్వాలిటీ కంట్రోల్, అధికారులకు చూపిస్తున్నారు కానీ వాడలేదు. కాంక్రీట్ అతుక్కోవడంలో డస్ట్ వాడడం వల్ల బలం తగ్గుతుంది, త్వరగా చిట్లిపోవడం లేదా పాడైపోయే ప్రమాదం ఉంది తద్వారా లైనింగ్ నిర్మాణ జీవితకాలం గణనీయంగా తగ్గుతుంది.

**సిమెంట్ అత్యల్ప స్థాయిలో వినియోగించారు**
ఒక క్యూబిక్ మీటర్ కాంక్రీట్ కు డిజైన్ ప్రకారం 6 నుండి 7 సిమెంట్ కట్టలు వాడాల్సిన అవసరం అయినా 2 నుంచి 3 సిమెంట్ కట్టలు మాత్రమే వాడినారు. దీనివల్ల కాంక్రీట్ బలం లేక తక్కువ కాలంలో పగుళ్లు ఏర్పడతాయి దీర్ఘకాలంలో నీటి ఒత్తిడి తట్టుకోలేక కాంక్రీట్ లైనింగ్ దెబ్బతింటుంది. తద్వారా ప్రాజెక్ట్ లక్ష్యం చెదిరిపోతుంది. వర్షపు నీరు కాలువలోకి పోకుండా లోపల అంచున కట్టలు కట్టాలి కాని కట్టకుండానే బిల్లులు చేసుకున్నారు. కాలువ అంచుపై కట్ట నిర్మాణం చేయకపోవడం వల్ల వర్షపు నీరు కాలవలోకి చచ్చుకుపోయి సిల్ట్ ఏర్పడుతుంది, కాలవ కట్టలు కోతకు గురయితాయి లైనింగ్ అరిగిపోతుంది మరియు కాంక్రీట్ లైనింగ్ క్రింద నీరు లేదా గాలి చేరడం వల్ల లైనింగ్ విరిగిపోతుంది, తద్వారా లైనింగ్ స్థిరత్వం దెబ్బతింటుంది. కెనాల్ బెడ్ కింద నిలువు మరియు అడ్డంగా ఊట కాలువలు తీయ్యలేదు.

**కెనాల్ బెడ్ వేశారు ఊట కాలువలు మరిచారు**
కెనాల్ బెడ్ కింద నిలువుగా, అడ్డంగా డిజైన్ ప్రకారం ఊట కాలవలు తీయవలసి ఉంది, కానీ అవి ఏర్పాటు చేయలేదు. దానివల్ల కెనాల్ బెడ్ కింద ఊటనీరు చేరి ప్రెజర్ కి కాంక్రీట్ లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. సోపుల్లో ఊటనీటి గుంతలు తీయకుండానే లైనింగ్ వేసినారు, లైనింగ్ డిజైన్ ప్రకారం శ్లోపుల్లో ఊట గుంతలు తీసి ఊటనీరు పోయే విధంగా ఏర్పాటు చేయాలి కానీ అవి ఏర్పాటు చేయలేదు. పొలాల్లో నీరు లోయగా ఉన్న కాలువలోకి ఊటనీరు రూపంలో వస్తుంది ఆ వచ్చిన ఊటనీరు ప్రెజర్ వల్ల కాలువ సైడ్ లైనింగ్ విరిగిపోయే అవకాశం ఉంది.

**కొత్త మట్టి తేకుండా పాత మట్టితోనే పనులు పూర్తి**
బయట నుండి మట్టిని తెచ్చి వాడకుండా కట్ట అంచులో ఉన్న మట్టితో రోడ్డు గుంతలు మరియు శ్లోపులు నింపి పూడ్చినారు. కాలువ అంచుల నుండి మట్టితీసి రోడ్డు గుంతలు పూడ్చడం వల్ల కాలువ కట్టలు బలహీనపడి కాలవ కట్టలుతెగే ప్రమాదం ఉన్నది.

**మెట్లు ప్రమాణాలకు విరుద్ధంగా కట్టినారు**
కాలువలకు దిగే మెట్లు కాలువ డిజైన్ ప్రకారం నిర్మించలేదు, నాసిరకంగా, నిర్మించినారు, దీనిని ఉపయోగించుకునే రైతులు, గ్రామస్తులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది. కాబట్టి అవినీతి అవకతవకలకు పాల్పడి బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం దుర్వినియోగమైన దాదాపు ఐదుకోట్ల ప్రభుత్వ సొమ్మును బాధ్యులైన సంబంధిత అధికారుల జీతాలనుండి రికవరీ చేయగలరు.

# నిజాయితీ చాటుకున్న కోదాడ డిపో కండక్టర్ ప్రవీణ్ కుమార్




కోదాడ అక్టోబర్ 10 (మీడియా టుడే)–: శుక్రవారం ఖమ్మం రూట్లో ఖమ్మంలో ఎక్కి నేలకొండపల్లి వరకు ప్రయాణం చేసిన ప్రయాణికురాలు తన తన లక్ష విలువైన ఐఫోన్, మరొక ఆండ్రాయిడ్ ఫోన్, 4000/– నగదు కలిగిన బ్యాగ్ ను బస్సులో మర్చిపోవడం జరిగింది. దీనిని గమనించిన బస్ కండక్టర్ యమ్ .ప్రవీణ్ కుమార్ బ్యాగును కోదాడ డిపో కంట్రోలర్ వద్ద అందజేయడం జరిగింది. దీనిని సంబంధిత మహిళకు సెక్యూరిటీ అధికారుల సమక్షంలో అందజేయడం జరిగింది. దీనికి ఆ మహిళ సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. డ్యూటీలో నిజాయితీ చాటిన కండక్టర్ ను డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు డిపో సిబ్బంది అభినందించడం జరిగింది.

# రైల్వే క్రాసింగ్ క్రింద అండర్ పాసింగ్ లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం



మీడియా టుడే మాడుగుల పల్లి మండలం (అక్టోబర్ 9) ప్రతినిధి మాడుగులపల్లి మండల పరిధిలోని అవంగాపురం గ్రామ శివారులోని రైల్వే క్రాసింగ్ క్రింద అండర్ ప్రాసింగ్ లో గుర్తు తెలియని శవాన్ని గ్రామస్తులు వ్యవసాయ పనులకు వెళ్తుండగా శవాన్ని చూసి అవంగాపురం గ్రామ సెక్రెటరీ అయినా షేక్ బషీర్ కు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న సెక్రటరీ అక్కడికి వెళ్లి పరిశీలించి చూడగా అట్టి వ్యక్తి యొక్క వయసు అందాజ 50 నుండి 60 సంవత్సరాల వరకు ఉంటుందని, అట్టి వ్యక్తి కాకి కలర్ ఫుల్ షర్ట్, లోన కలర్ టీ షర్ట్ కింద బ్రౌన్ కలర్ ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడని అట్టి గుర్తులు ఉన్న మగ వ్యక్తి యొక్క ఆచూకీ గురించి పోలీసులకు సమాచారం ఇవ్వగా అభంగాపురం గ్రామ పంచాయతీ సెక్రెటరీ షేక్ బషీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నరు.

# కాంగ్రెస్ పాలన– కొండ తవ్వి ఎలుకను పట్టినట్లుంది.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు, అక్టోబర్ 10 (మీడియా టుడే): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయాలని కుట్రలు చేస్తున్నాడని, గొర్రె కసాయి వాడిని నమ్మినట్టు 50 ఏళ్లు గోస పెట్టిన కాంగ్రెస్ ను తెలంగాణ ప్రజలు గుడ్డిగా నమ్మారని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సీనియార్టీ ఉన్నా, ప్రజా సమస్యల పట్ల ఎలాంటి సబ్జెక్టు లేదని విమర్శించారు. గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, "ముక్కిన బియ్యం, పురుగులు కలిసిన అన్నం, నీళ్ల చారు తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు భయంతో వణికిపోతున్నారు. ఈ దుస్థితికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే" అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కెసిఆర్ చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ, చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించామని ,మొండి సమస్యలను పరిష్కరించి, అన్ని రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించామన్నారు. 50 ఏళ్లలో సాధ్యం కాని అభివృద్ధిని కేవలం 10 ఏళ్లలో కెసిఆర్ సాధించారని తెలిపారు. కాంగ్రెస్ పాలనను ఎద్దేవా చేస్తూ కొండను తవ్వి ఎలక పట్టిన చందంగా కాంగ్రెస్ పనితీరు మారిందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధ్యం కాదని తెలిసి కూడా కాలయాపన చేశారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్న సమయంలోనే బీసీ రిజర్వేషన్ అంశాన్ని తెరపైకి తెచ్చారని ,ఇది కాంగ్రెస్ మోసపూరిత ధోరణికి నిదర్శనమన్నారు. ఏ ఎన్నికైన ప్రజలు కాంగ్రెస్, బిజెపిలను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతున్నదని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్ష అన్నారు. బిసి బిల్ పాస్ అయ్యేలా చేసి వారికి న్యాయం చేయాలని, లేని పక్షంలో బీసీ వర్గాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, కుర్రి నాగేశ్వరరావు, పోశం నరసింహారావు, ముత్యం బాబు, ఎడ్ల శ్రీనివాస్, నూకారపు రమేష్ , ముద్దంగుల కృష్ణ, వట్టం రాంబాబు, యాదగిరి గౌడ్, అడప అప్పారావు, యూసఫ్ షరీఫ్, గుర్రం సృజన్, వేర్పుల సురేష్, కోటి, మడి వీరన్నలు పాల్గొన్నారు.

# సాందీపని జూనియర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**– ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి**



మీడియా టుడే, కామారెడ్డి, అక్టోబర్ 10: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని జూనియర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ నాగరాణి, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష, జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ, సాందీపని డిగ్రీ కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పరీక్షా సమయంలో సన్నద్ధం కావాలని, టీనేజ్ లో వచ్చే అవరోధాలను అధిగమించాలని తద్వారా మానసిక ఆరోగ్యం ప్రశాంతంగా ఉండటమే కాకుండా చదువుపై ఎక్కువ దృష్టి పెట్టె ఆలోచన తీరు మారుతుందన్నారు. పరీక్ష కాలంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతూ సరైన విధంగా పరీక్షలు రాయలేని కారణంగా ఫెయిల్ అవ్వడం జరుగుతుందని, దానికి ఏమాత్రం కృంగిపోకుండా విద్యార్థులు మరల ప్రయత్నించాలే కానీ ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు లోను కావద్దని సూచించారు. ముఖ్యంగా సమాజంలో ప్రతి చిన్న విషయానికి చిన్న పిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు మానసిక ఆందోళనలకు, నిరాశ,నిస్పృహలకు గురై తమ జీవితాలను వృధా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలు ఎదురైన తమను సంప్రదించాలని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎటువంటి మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావాద్దని, విద్యార్థులు తమ జీవితాలను పాడు చేసుకోకుండా, తల్లిదండ్రులు కలలు కంటున్న లక్ష్యం కోసం శ్రమించాలని సూచించారు. మొబైల్ ఫోనులను విద్యార్థులు సాధ్యమైనంతవరకు దూరం పెట్టాలని అన్నారు. విద్యార్థులలో మానసిక ఆరోగ్య దృఢత్వాన్ని నింపడం కోసం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ముందుందని పేర్కొన్నారు. సాందీపని విద్యా సంస్థల ద్వారా 5సం.ల నుండి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడంపై ప్రశంసించారు. అనంతరం జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష విద్యార్థుల చేత మాదకద్రవ్యాలు నిరోధానికి, మానసిక ఆరోగ్య సంరక్షణకు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సాందీపని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, హెల్త్ ఎడ్యుకేటర్ సిద్దార్థ్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాయికల్–మీడియా టుడే–అక్టోబర్ 10: రాయికల్ పట్టణంతో పాటు మైతాపూర్, కుమ్మరిపెల్లి గ్రామాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 32కేవి ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ శాఖ డిఈ గంగారాం, ఏఈ నవీన్ లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# బీసీలను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**– బిసి యువజన సంఘం అధ్యక్షులు**
**– గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్**




మీడియా టుడే ప్రతినిధి కృష్ణ అక్టోబర్ 10 కోదాడ టౌన్ తెలంగాణలో బీసీలను మోసం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారని కోదాడ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ అన్నారు. కోదాడ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో 15 శాతం ఉన్న ఓసీ కు ఎన్నికల్లో 25 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పటికీ బీసీ రిజర్వేషన్ల పై కోర్టుకి వెళ్ళడం ఎంతవరకు సమంజసం అన్నారు. తెలంగాణలో బీసీలు 56 శాతం మంది జనాభా ఉండి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఉద్యోగాల్లో కూడా మా వాటా మాకు వచ్చేలా ఉద్యమం చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు , స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతే అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీనే రెడ్డి సంఘం వాళ్ళతో కోర్టు లో కేసు వేయించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి తప్పుడు వ్యాఖ్యలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఆరు గ్యారెంటీలు అమలు వంద రోజులని చెప్పి నేటికి రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు కాలేదన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్టీ పరంగనైన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ నెల 14 న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త బందుకు అన్ని పార్టీలు మద్దతు తెలపాలన్నారు.

# వైద్య విద్యార్థినికి ఆర్థిక చేయూత

**– విద్యా నిధి నుంచి 25,000/– రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే**
**– దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపు**





మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి: మెడికల్ కాలేజీ లో ప్రవేశం పొంది, ఫీజు చెల్లించలేని దీనస్థితిలో ఉన్న మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మాచన్ పల్లి తండాకు చెందిన వర్షానాయక్, కమలమ్మ ల కుమార్తె కె.రాజేశ్వరికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు. రాజేశ్వరి నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ లో 6526వ ర్యాంకును సాధించి, మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో రెండవ విడుత ద్వారా ఎంబిబిఎస్ లో సీటు పొంది, ఫీజు చెల్లించలేని దీనస్థితిలో ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె కలిసింది. తాను ప్రభుత్వ గుండుమాల్ మాడల్ కళాశాలలో ఇంటర్ చదివానని, తనకు ఇంటర్మీడియట్ లో 969 మార్కులు వచ్చాయని, మంచిగా చదువుకొని పేదలకు సేవ చేయాలనే కోరిక ఉందని ఎమ్మెల్యే కి తెలిపింది. తన ఇంటి ఆర్థిక పరిస్థితి బాగా లేదని తన తండ్రి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని ఎమ్మెల్యే కి వివరించారు, ఎమ్మెల్యే వెంటనే స్పందించి, విద్యా నిధి నుంచి 25 వేల రూపాయలను ఆమెకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సరస్వతి పుత్రికలను ప్రొత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మోతీలాల్, నాయకులు హరికిషన్,జిఎంఆర్, రవీందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి బిసి నాయకుల యత్నం

**– అడ్డుకున్న పోలీసులు బీసీ సంఘం నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట**
**– మా నోటి కాడ ముద్ద లాక్కోవద్దు.....బీసీ నేత లింగంగౌడ్**



మీడియా టుడే /మాడుగుల పల్లి (అక్టోబర్ 9 )ప్రతినిధి రామకృష్ణ మాకు రావలసిన వాటా రానీయకుండా రిజర్వేషన్ వ్యతిరేకులు కుట్రలు పన్నుతున్నారని జనాభాలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేక కొంతమంది,రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి సంస్థకు చెందినటువంటి నాయకులు హైకోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం చాలా సిగ్గుచేటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. రిజర్వేషన్ వ్యతిరేకులని గ్రామాలలో తిరగనీయకుండా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ శ్రీనివాస్ ముదిరాజ్ వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఆక్రమణదారులకు అడ్డేది... ఫుట్ పాత్ ను సైతం వదలని వైనం.

**–సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి**
**– అక్రమ అద్దె, ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి.**
**– ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి**




మణుగూరు ,అక్టోబర్ 10 (మీడియా టుడే): ణుగూరు సురక్ష బస్టాండ్ పరిధిలో ఆక్రమణదారులకు అడ్డు లేకుండా పోయింది. ఆక్రమించడానికి స్థలం లేదా అంటూ పాదాచారులు ప్రశ్నిస్తే అవమానకరమైన మాటలతో వాళ్లని హింసిస్తున్నారని సామాజిక కార్యకర్త కర్నే రవి శుక్రవారం ఆరోపించారు. ఈ విషయమై మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని సురక్ష బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రధాన రహదారిని ఆక్రమించారని తెలిపారు. రహదారిని ఆక్రమించడమే కాకుండా షాపులు నిర్మించి, ఫుట్ పాత్ మీద, వీధి వ్యాపారులుకు రెంట్ కు ఇస్తూ 3000 నుండి 5000 రూపాయలు అక్రమంగా అద్దె సంపాదిస్తున్నారని అన్నారు. ఇదేమిటని ప్రశ్నించే పాదాచారులు, ద్విచక్ర వాహనదారులపై సైతం తిరగబడుతున్నారని, వారిపై అసభ్యకరంగా మాట్లాడుతున్నారని రవి ఆరోపించారు. సురక్ష బస్టాండ్ దగ్గర ఉన్న ఫుట్ పాత్ పై ఆక్రమణలను ప్రధాన రహదారి పై ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణదారులు తొలగించాలన్నారు. ఈ విషయం మీద సామాజిక కార్యకర్త కర్నే రవి మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.

# ఆసక్తికరం... బీహారీయం




**పాట్నా :** ఈ సంవత్సరం జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు గత ఎన్నికల కంటే భిన్నంగా ఉండబోతున్నాయి. కొత్త పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. చిరాగ్ పాస్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) తిరిగి ఎన్డీఏ శిబిరంలోకి చేరడం, ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జాన్ సురాజ్ ఎన్నికల అరంగేట్రం చేయడం, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని మజ్లీస్ ప్రభావం మొత్తం ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశంతో మరో అనిశ్చితి కనిపిస్తుంది. ఇక, ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది..! బీహార్‌లో సీట్ల పొత్తుపై అటు ఎన్డీఏ కూటమి , ఇటు ఇండి కూటమి కసరత్తును వేగవంతం చేశాయి. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనలో భారతీయ జనతా పార్టీ, జేడీయూ పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఆర్జేడీ 55 సీట్లను ఆఫర్ చేసింది.బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యింది. సీట్ల పొత్తుపై ఎన్డీఏ, ఇండి కూటమి నేతలు చర్చలు ప్రారంభించారు. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనతో జేడీయూ, బీజేపీ ఉన్నట్టు తెలుస్తోంది. 205 సీట్లలో రెండు పార్టీలు పోటీ చేయాలని నిర్ణయించాయి. మిత్రపక్షాలకు 38 సీట్లు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఒఏఖ తమకు 40 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అయితే బీజేపీ నేతలు మాత్రం 25 సీట్లు ఆఫర్ చేశారు. అయితే 40 సీట్లు ఇవ్వకుంటే ప్రశాంత్ కిశోర్‌తో పొత్తుకు చిరాగ్‌పాశ్వాన్ రెడీ అవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. చిరాగ్ పాశ్వాన్‌కు నచ్చచెప్పడానికి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆయనతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లలో పోటీ చేస్తే తాము అన్ని సీట్లలో గెలిచామని, దీని ఆధారంగా తమకు సీట్లు కేటాయించాలని చిరాగ పాశ్వాన్ పట్టుబడుతున్నారు.మాకు ఎలాంటి అసంతృప్తి లేదు. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏతో కలిసి పోటీ చేస్తామని పార్టీ అధ్యక్షులు చిరాగ్ పాశ్వాన్ ఇప్పటికే ప్రకటించారు. సీట్ల పొత్తుపై సీనియర్ నేతలు చర్చలు జరుపుతున్నారు. చర్చల్లో చిరాగ్ పాశ్వాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 100 శాతం స్ట్రయిక్ రేటు ఉందని, యువ నాయకత్వం ఉంది. మహిళలకు ప్రాతినిధ్యం ఉంది. గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు కేటాయించాలని ఒఏఖ ఎంపీ శాంభవి చౌదరి అన్నారు. ఎన్డీఏ కూటమిలో జేడీయూ, బీజేపీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీలు ఉన్నాయి. హెచ్ఏఎంకు ఏడు, ఆర్ఎల్ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు బీజేపీ రెడీగా ఉంది. ఇండి కూటమిలో కూడా సీట్ల పొత్తుపై చర్చలు కొనసాగుతున్నాయి. 150 సీట్లు కావాలని ఆర్జేడీ నేతలు పట్టుబడుతున్నారు. కాంగ్రెస్‌కు 55 సీట్లు ఇస్తామని ఆఫర్ చేస్తున్నారు. మిగతా సీట్లను మిత్రపక్షాలకు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమవుతుంది. ఈ సమావేశం తరువాత పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.ఎన్నికల వ్యూహకర్త, రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్ తాను కొత్తగా స్థాపించిన జాన్ సురాజ్ రాబోయే బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పార్టీ అభ్యర్థుల జాబితాను అక్టోబర్ 9న ప్రకటిస్తామని కిషోర్ సోమవారం తెలిపారు. రాబోయే బీహార్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. అయితే, తాను పోటీ చేసే నియోజకవర్గం పేరును ఆయన వెల్లడించలేదు. ఎన్డీయే లేదా ఇండియా బ్లాక్‌కు ఓటు వేయని 28 శాతం ఓటర్ల జన్ సురాజ్ పార్టీకి వస్తాయని కిషోర్ ఆశాభావం వ్యక్తం చేశారు.2020 నాటి విజయాన్ని పునరావృతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే బీహార్ ఎన్నికలకు సీమాంచల్ నుండి తన పార్టీ ప్రచారాన్ని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రారంభించారు. కిషన్‌గంజ్, కతిహార్, అరారియా, పూర్ణియా అనే నాలుగు జిల్లాలను కలిగి ఉన్న సీమాంచల్ ప్రాంతంలో అడుగుపెడుతోంది. 2020 బీహార్ ఎన్నికల్లో, ఎఐఎంఐఎం నాలుగు సీమాంచల్ జిల్లాల్లోని 24 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వాటిలో ఐదు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, 2022లో, మజ్లీస్ కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఖీఏఆకి ఫిరాయించారు.నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బీహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులగణన, నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగబోతున్నాయి.243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో 121 స్థానాలకు నవంబర్ 6న ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 122 నియోజకవర్గాలకు నవంబర్ 11న ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత అసెంబ్లీలో అధికార ఎన్డీఏకు 138 మంది సభ్యులు ఉండగా, ప్రతిపక్ష కూటమికి 103 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పదే పదే ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు..
## 51 మంది అభ్యర్థులతో ప్రశాంత్ కిషోర్ పార్టీ తొలి జాబితా

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ 51 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. పాఠ్యపుస్తకాలు రాసిన గణిత శాస్త్రజ్ఞుడు, రిటైర్డ్ పోలీసు అధికారి, వైద్యుడు, మాజీ అధికారులు ఈ జాబితాలో ఉన్నారు. అవినీతిపై గళమెత్తిన ప్రశాంత్ కిషోర్, క్లీన్ ఇమేజ్ ఉన్న అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించారు. తొలి జాబితా అభ్యర్థుల్లో 17 శాతం బీసీలు, 16 శాతం ముస్లిం అభ్యర్థులున్నారు. కాగా, ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు కేసీ సిన్హా, కుమ్రార్ స్థానం నుంచి జన్ సురాజ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. గతంలో పాట్నా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన ఆయన రాసిన పాఠ్యపుస్తకాలు బీహార్‌తోపాటు పలు రాష్ట్రాల్లో పాపులర్ అయ్యాయి. పాట్నా




హైకోర్టులో సీనియర్ న్యాయవాది వైబీ గిరి, బీహార్ అదనపు అడ్వకేట్ జనరల్‌గాను, పాట్నా హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ కేసులకు అదనపు సొలిసిటర్ జనరల్‌గా కూడా పనిచేశారు. మాంఝీ స్థానం నుంచి ఆయన పోటీ చేస్తున్నారు. పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ పూర్వ విద్యార్థి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలకు కృషి చేసిన డాక్టర్ అమిత్ కుమార్ దాస్, ముజఫర్‌పూర్ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. మరోవైపు రాజకీయ వ్యూహకర్త నుంచి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ పేరు తొలి జాబితాలో లేదు. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఆర్జేడీ బలమైన స్థానం, తేజస్వీ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాఘోపూర్ నుంచి ఆయన పోటీ చేయవచ్చని తెలుస్తున్నది.

## భారత అభివృద్ధిపై యూకే ప్రధాని ప్రశంసలు

**ముంబై :** 'భారత్‌ది డెడ్ ఎకానమీ..' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న యూకే ప్రధాని.. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గుర్తు చేశారు. 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందంటూ ప్రశంసలు కురిపించారు. యూకే ప్రధాని భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2028 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు గానూ ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం' అంటూ యూకే ప్రధాని తెలిపారు.



**భారత్, బ్రిటన్ కొత్త ఒప్పందం**

బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత్‌లో సందర్శిస్తున్నారు. అమెరికా సుంకాల కారణంగా ఆర్థిక వ్యవస్థ గురించి ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో ఈ పర్యటన చాలా ముఖ్యమైనది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య బలమైన వాణిజ్య ఒప్పందానికి దారితీస్తుందని భావిస్తున్నారు.ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాపార నాయకులను ఉద్దేశించి స్టార్మర్ మాట్లాడుతూ, భారతదేశం, యుకె మధ్య వాణిజ్య భాగస్వామ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య 25.5 బిలియన్ పౌండ్ల విలువైన వాణిజ్యాన్ని ఉత్పత్తి చేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు బ్రిటన్‌కు ఇదే అతిపెద్ద వాణిజ్య మిషన్ అని ఆయన పేర్కొన్నారు.

**భారతదేశం -బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం**

జులైలో భారతదేశంతో ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందం కుదిరిందని, వస్త్రాలు, విస్కీ, కార్లపై సుంకాలను గణనీయంగా తగ్గించిందని బ్రిటిష్ ప్రధానమంత్రి గుర్తించారు. కీర్ స్టార్మర్ పర్యటన కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. భారతదేశం- ఐఐ మధ్య ఈ ఒప్పందం పూర్తి వాణిజ్య విలువ అంతటా సున్నా సుంకాలను అమలు చేస్తుంది, భారతీయ వ్యాపారాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది, వారు తమ ఉత్పత్తులను బ్రిటిష్ మార్కెట్‌లో మరింత సులభంగా ,లాభదాయకంగా విక్రయించడానికి వీలు కల్పిస్తుంది. రెండు దేశాల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం వస్త్ర, పాదరక్షలు, క్రీడా వస్తువులు, ఇంజనీరింగ్ రంగాల్లో ఉపాధిని పెంచుతుందని భావిస్తున్నారు. దీని వలన వేల మందికి కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ చర్య రెండు దేశాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తుంది.ప్రధాన మంత్రి మోదీ కీర్ స్టార్మర్‌కు హృదయపూర్వక స్వాగతం పలికారు. బలమైన, మరింత సంపన్నమైన భవిష్యత్తు కోసం పనిచేయడానికి రెండు దేశాల నిబద్ధతకు ఈ పర్యటన నిదర్శనమని ప్రధాని తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. బ్రిటిష్ ప్రధాని ముంబైలోని అంధేరిలోని యష్ రాజ్ ఫిల్మ్స్ స్టూడియోను కూడా సందర్శించారు. ఆ తర్వాత ఆయన ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ నిర్వహించిన దక్షిణ ముంబైలోని కూపరేజ్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన ఫుట్‌బాల్ ప్రదర్శనకు హాజరయ్యారు.

## కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌కు సహకరించడం లేదు



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై సుప్రీం కోర్టులో గురువారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. కొన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు ఈసీ ప్రయత్నాలకు సహకరించకుండా.. తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్‌పై దాఖలైన పలు పిటిషన్లపై గురువారం వాదనలు కొనసాగాయి. అంతకుముందు ప్రతిపాదిత జాబితాలో పేరు ఉండి, తుది జాబితాలో తొలగించిన 3.36లక్షల ఓటర్ల వివరాలను అందజేయాలని సుప్రీం పేర్కొంది. వీటిని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీల ధర్మాసనం.. ఈ అంశం గందరగోళంగా ఉందని, వీరికి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని స్పష్టం చేసింది. ఇందుకోసం పారా లీగల్ వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని బిహార్ లీగల్ సర్వీసెస్ ఛైర్‌పర్సన్‌ను ఆదేశించింది. బిహార్ ఎస్ఐఆర్‌కు సంబంధించి పలువురు పిటిషనర్లు వాదనలు వినిపించారు. దాదాపు 10శాతం ఓటర్లు తమ హక్కును కోల్పోయారని సామాజిక వేత్త యోగేంద్ర యాదవ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు చేరగా.. వారి నుంచి నిర్దేశిత ధ్రువీకరణ పత్రాల్లో ఒక్కటి కూడా తీసుకోలేదని ఆరోపించారు. వీటికితోడు లక్షలాది మహిళా ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని, లక్షల కుటుంబాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉండటం కూడా పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. ఎన్నికల సంఘాన్ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్ఐఆర్‌ను దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారని, బిహార్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటారని, ఇప్పటికైనా మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. అధికారులకు వాళ్లు ఏం చేస్తున్నారో అనే విషయం తెలుసునని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను అక్టోబర్ 16కు వాయిదా వేసింది.

## కోల్డ్ రిలీఫ్ ఎండీ అరెస్ట్

**చెన్నై :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్డ్‌రిఫ్ దగ్గు సిరఫ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్‌లో మూత్రపిండాల వైఫల్యం కారణంగా 20 మంది మరణించిన కేసులో ప్రధాన చర్యలు తీసుకున్నారు. మధ్య ప్రదేశ్ ప్రత్యేక దర్యాప్తు బృందం విషపూరిత దగ్గు సిరప్ "కోల్డ్‌రిఫ్" తయారు చేసిన శ్రీసాన్ ఫార్మా కంపెనీ యజమాని రంగనాథన్ గోవిందన్‌ను అరెస్టు చేసింది. బుధవారం రాత్రి అతన్ని పట్టుకున్నారు. అయితే అతనిపై పోలీసులు 20,000 రూపాయల రివార్డును ప్రకటించిన సంగతి తెలిసిందే.. నిజాని రంగనాథన్ గోవిందన్ చెన్నైలోని తన ఇంటికి, తమిళనాడులోని కాంచీపురంలోని తన ఫ్యాక్టరీకి తాళం వేసి తన భార్యతో కలిసి పరారీలో ఉన్నాడు. నివేదికల ప్రకారం కోల్డ్‌రిఫ్ అనే విషపూరిత దగ్గు సిరప్ తాగి 20 మంది పిల్లలు మరణించిన తరువాత చింద్వారాలోని పరాసియా పోలీస్ స్టేషన్‌లో అక్టోబర్ 5న ఫార్మాస్యూటికల్ కంపెనీ శ్రీసాన్ ఫార్మా డైరెక్టర్లు, పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని, ఇతర బాధ్యతాయుతమైన వ్యక్తులపై ఃఔ సెక్షన్లు 105, 276లతో పాటు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లోని సెక్షన్ 27జీ కింద కేసు నమోదు చేయబడింది. పోలీసులు శిశువైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోనిని అరెస్టు చేశారు. అయితే ఇంకా మిగిలిన మందిని అరెస్టు చేయాల్సి ఉంది. ఔషధ కంపెనీ యజమానులను అరెస్టు చేయడానికి చింద్వారా ఎస్పీ అజయ్ పాండే 12 మంది సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.పోలీసు వర్గాల సమాచారం ప్రకారం సిట్ బృందం రంగనాథన్‌ను చెన్నై నుంచి భోపాల్‌కు తీసుకువెళ్తోంది. అక్కడ దగ్గు సిరప్ తయారీ, ముడి పదార్థాల సరఫరా, పంపిణీ నెట్‌వర్క్ , లైసెన్సింగ్‌కు సంబంధించిన అవకతవకలపై ఆయనను ప్రశ్నించనున్నారు. సిరప్‌లో ప్రాణాంతక రసాయనం ఎలా కలిసింది. కంపెనీ నాణ్యత తనిఖీ విధానాలు ఎందుకు అంత తప్పుగా ఉన్నాయో తెలుసుకోవడానికి దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయి.

**పిల్లల మరణంతో కలకలం**

మధ్యప్రదేశ్‌లో కోల్డ్‌రిఫ్ అనే దగ్గు సిరప్ తాగి ఇరవై మంది పిల్లలు మరణించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని, భయాందోళనలను రేకెత్తించింది. ఆరోగ్య శాఖ వెంటనే ఆ మందు అమ్మకాలను నిషేధించింది, కంపెనీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించింది. ఈ సంఘటన రాష్ట్రంలో ఔషధాల భద్రతా ప్రమాణాల గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది.రంగనాథన్ అరెస్టు నుంచి తప్పించుకుంటూ అనేక వారాలుగా పరారీలో ఉన్నాడు. పోలీసులు అతనిపై బహుమతి ప్రకటించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలలో తమ శోధనను ముమ్మరం చేశారు. ఈ విషయంలో ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఎలక్ట్రానిక్ నిఘా , స్థానిక వనరులను ఉపయోగించి నిందితుడిని గుర్తించి చెన్నైలోని ఒక అపార్ట్‌మెంట్‌లో అరెస్టు చేసింది.

## భారత్‌కు తాలిబాన్ మంత్రి



**న్యూఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ గురువారం భారత్ చేరుకున్నారు. ఆమిర్ ఖాన్ అధికారికంగా భారత్‌లో జరుపుతున్న తొలి పర్యటన ఇది. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు, పలు ప్రాంతీయ అంశాలపై చర్చించేందుకు వారం రోజుల పాటు ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్న ముత్తఖీని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఘనంగా స్వాగతించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఇరు దేశాల దౌత్య సంబంధాలు, ప్రాంతీయ సమస్యలపై చర్చలు జరగనున్నాయని తెలిపింది. ఈ పర్యటనలో ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను కలుసుకోనున్నారు. ఈ పర్యటన ఇంతకుముందే జరగాల్సి ఉన్నప్పటికీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) విధించిన ప్రయాణ నిషేధం నుంచి ఆమిర్ ఖాన్ ముత్తఖీకి మినహాయింపు లభించకపోవడంతో వాయిదా పడింది. ఇటీవలే యూఎన్ఎస్‌సీ కమిటీ ముత్తఖీ ప్రయాణానికి ప్రత్యేక మినహాయింపు మంజూరు చేసింది. దీంతో అతని పర్యటనకు మార్గం సుగమమైందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మీడియాకు తెలిపారు. ఇరు దేశాల భేటీలలో భారత్ అందిస్తున్న మానవతా సాయం, ఆఫ్ఘనిస్థాన్‌లో చేపడుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఆమధ్య ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించినప్పుడు భారత్ వెంటనే స్పందించి సహాయ సామగ్రిని పంపించిందని జైస్వాల్ తెలిపారు. ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు పెరుగుతున్న నేపథ్యంలో ముత్తఖీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. గత జనవరిలో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీతో సమావేశమయ్యారు.

## " సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్."

**– టి. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి.**




కందుకూరుబీ అక్టోబర్ 8 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం. టి.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం సూపర్ జీఎస్టీ., సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ, జిఎస్టి 2. 0 లో విద్యారంగంనకు సంబంధించిన స్టేషనరీ, పలు వస్తువులు, యంత్రాలు, యంత్ర పరికరాలపై భారీగా పన్ను ఉపశమనం కలిగిందన్నారు . విద్యార్థులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలపై ఎటువంటి పన్ను లేదన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ ప్రస్తుతం రెండు స్లాబులకు కుదించడం, పన్ను శాతాన్ని తగ్గించడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి విరివిగా పెరుగుతుందని ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి విద్యార్థులకు తెలిపారు. జీఎస్టీ స్లాబుల కుదింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రమారమి ?.8000 నుండి 9000. కోట్లు, కేంద్ర ప్రభుత్వానికి సాలీన ? 1.లక్ష కోట్లకు పైగా ఆదాయం తగ్గుతుందన్నారు. అయినప్పటికీ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జీఎస్టీని తగ్గించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. హజరత్తయ్య, వాణిజ్య శాస్త్రఅధ్యాపకులు చుండూరి బాబురావు, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు ఎం.మాలకొండయ్య తదితరులు పాల్గొని జీఎస్టీ పై విద్యార్థులకు పరిపూర్ణంగా అవగాహన కల్పించారు.

## "అనారోగ్యంతో బాధపడుతున్న గురుకుల పాఠశాల గిరిజన విద్యార్థులను పరామర్శించిన రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత."



విశాఖపట్నంబీఅక్టోబర్ 8 అనారోగ్య సమస్యలతో బాధపడుతూ విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న కురుపాం గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులను రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత సోమవారం ఆసుపత్రికి వెళ్లి స్వయంగా విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించడం జరిగింది.వారికి అందుతున్న వైద్య సౌకర్యాల గురించి వివరంగా తెలుసుకున్నారు. వారి ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం డాక్టర్లతో సమావేశమై, విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## "ఉప్పు చెరువు అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం."



కందుకూరుబీఅక్టోబర్-6 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం. కందుకూరు ప్రాజెక్టు ఏ- సెక్టార్ లోనీ ఉప్పుచెరువు అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ ఎస్.కె. షకీలా బేగం పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమవారం ఈసిసి ఈఅనే యాక్టివిటీ మీద 3 నుండి 6సం పిల్లల తల్లి తండ్రులను ఆహ్వానించి ఆ పిల్లలచే ప్రీస్కూల్ కార్యక్రమాలు, కథలు, వర్క్ బుక్ చేపించి చూపించుట జరిగింది. ప్రవేటు స్కూల్స్ తో పోటీపడుతూ ఇంగ్లీష్ మీడియం బుక్స్ అంగన్వాడీ కేంద్రంలో ఉన్నాయని తల్లులకు తెలియ చెప్పి పిల్లలచే ఇంగ్లీష్ రైమ్స్ కూడా చెప్పించుట తర్వాత పోషక విలువలు కలిగిన వివిధ రకాల ఆహార పదార్థాల వంటల ప్రదర్శనల ద్వారా తల్లులకు పోషకారం పై అవగాహన కలిగించారు. గర్భవతులకు సీమంతాలు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుశీల, నీలిమ, దివ్యా, శ్రీదేవి , కరీమ, ధనలక్ష్మి ,మెరమ్మ, కేశవ కుమారి ,వరల్డ్ విజన్ స్టాఫ్ శ్రీదేవి పాల్గొన్నారు.

## " పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి."



కందుకూరుబీ అక్టోబర్ -8 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం మాచవరం ఎస్టీ కాలనీ వద్ద గొర్రెలు కాపరి గొర్రెలు మేపుకుంటూ ఉండగా హఠాత్తుగా ఉరుములు మెరుపులతో వర్షం కురవడం జరిగింది. ఈ వర్షంలో హఠాత్తుగా వచ్చిన మెరుపులు కారణంగా పిడుగు పడి మాచవరం ఎస్టీ కాలనీకి చెందినటువంటి తలపల రామ్మూర్తి ( 58) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. గుర్తించిన స్థానికులు ఆయన మృతదేహాన్ని ఇంటికి తరలించడం జరిగింది. దీనితో మాచవరం ఎస్టీ కాలనీలో వారి కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలముకున్నాయి.

# " అద్భుతంగా పొదలకూరు రోడ్డు నిర్మాణం."

**– రిటైర్డ్ కార్గిల్ వింగ్ కమాండర్ వల్లూరు శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభం చేయించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**







నెల్లూరు రూరల్‌బీ అక్టోబర్-8 బట్వాడిపాళెం నుంచి డైకాస్ రోడ్డు వరకు 5 కిలోమీటర్లు 11 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్, డ్రైన్, గ్రీనరీ అభివృద్ధి పనులను భారతీయ వాయుసేన విశ్రాంత కార్గిల్ వింగ్ కమాండర్ వల్లూరు శ్యామ్ ప్రసాద్ గారి చేత ప్రారంభింపచేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలోని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కాటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాజీ సైనికులకు ఇంతటి గౌరవం ఇచ్చిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భారతీయ వాయుసేన విశ్రాంత కార్గిల్ వింగ్ కమాండర్ వల్లూరు శ్యామ్ ప్రసాద్. సైనికులను ఇలాంటి కార్యక్రమాలకు పిలిచి, మా చేత ప్రారంభింపచేసే ఆలోచన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి రావడం శుభపరిణామం. భారతీయ వాయుసేన విశ్రాంత కార్గిల్ వింగ్ కమాండర్ వల్లూరు శ్యామ్ ప్రసాద్.ఎక్కడో మారుమూల ఉన్న నన్ను ఇలాంటి కార్యక్రమానికి పిలిచి, పొదలకూరు రోడ్డు ను నాచేత ప్రారంభింపచేయడం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దార్శనికతకు ఉదాహరణ. భారతీయ వాయుసేన విశ్రాంత కార్గిల్ వింగ్ కమాండర్ వల్లూరు శ్యామ్ ప్రసాద్. సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బట్వాడిపాళెం నుంచి డైకాస్ రోడ్డు వరకు 5 కిలోమీటర్లు 11 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్, డ్రైన్, గ్రీనరీ అభివృద్ధి పనులను భారతీయ వాయుసేన విశ్రాంత కార్గిల్ వింగ్ కమాండర్ వల్లూరు శ్యామ్ ప్రసాద్ చేత ప్రారంభింపచేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ దేశంకోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికులచేత ఈ పొదలకూరు రోడ్డును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలతోనే ఉంటా. ఎమ్మెల్యే అంటే మా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలా ఉండాలి అనే గర్వంగా చెప్పుకునేవిధంగా పనిచేస్తా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైనా నేడు చంద్రబాబు నాయుడు తన అపారమైన అనుభవంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అమరావతి రాజధానిని, పోలవరాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఇంతమంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి, యువనేత నారా లోకేష్ కి మీ అందరి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ జనసేన కో-ఆర్డినేటర్ పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు, కో- క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ, జనసేన , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## " స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర అవార్డును జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల చేతులు మీదుగా అందుకున్న ఆనం అరుణమ్మ."




నెల్లూరుబీ అక్టోబర్- 8 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయమునకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బెస్ట్ కార్యాలయంగా అవార్డు రావడం జరిగింది. ఈ అవార్డును సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్స శుక్ల ఐఏఎస్ చేతుల మీదుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ స్వీకరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా జిల్లా స్థాయిలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయమునకు "స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయము కేటగిరిలో" అవార్డు రావడం నాకు చాలా సంతోషకరముగా వుంది.ఈ అవార్డు పొందుటకు నాతో పాటు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, అన్ని విభాగాల ఉద్యోగులు నిబద్ధతతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొన్నందుకు అందరికి నా శుభాకాంక్షలు అని తెలియజేశారు.

## "ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్. శ్రీనివాసులు"



కందుకూరు బీఅక్టోబర్- ప్రయాణికుల సౌకర్యార్థం కందుకూరు ఆర్టీసీ డిపో ఆవరణలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. అన్నంగి వెంకటరత్నం జ్ఞాపకార్థం వారి కుమారుడు సావిటర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నంగి వెంకట రమేష్ సహకారంతో ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేసామని చెప్పారు. ఈ ప్లాంటును డీఎంతో పాటు రమేష్ మామ ఉమ్మడిశెట్టిసుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్యాంప్రసాద్ , టి ఐ 3 హనుమంతరావు , రిటైర్డ్ కండక్టర్ పద్మారావు , డిపో ఉద్యోగులు కస్తూరి రమేష్, మహేష్ , సుబ్బారావు, సురేష్, కృష్ణ, అధిక సంఖ్యలో ప్రయాణికులు పాల్గొని విజయవంతం అయిందని తెలిపారు.ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని ప్రయాణికులుఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యాపార విభేదాల నేపథ్యంలో హత్య – నిందితుల అరెస్ట్



మెదక్ జిల్లా మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన షేరి మహబూబ్ సర్దార్ హత్య కేసులో నలుగురు నిందితులను మెదక్ రూరల్ సీఐ జర్జ్ గారి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా సేకరించిన సాక్ష్యాధారాలు, వాంగ్మూలాలు మరియు వైద్య ఆధారాల ప్రకారం, మృతుడు మరియు నిందితుల మధ్య వ్యాపార విభేదాలు కారణంగా పాత శత్రుత్వం కొనసాగుతుండగా, అదే నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగా హత్య చేసినట్లు నిర్ధారించబడింది.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్‌ను నిలదీశారు కేవిపిఎస్, పేరెంట్స్, విద్యార్థులు**



విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన "బెస్ట్ అవైలబుల్ స్కీమ్" కింద గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం వలన వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి, విద్యార్థులను తిరిగి ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పించాలి" అని డిమాండ్ చేశారు. ఆందోళన సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి గారి కారును అడ్డగించి, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని వేడుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20,038 స్కూల్స్‌లో 23 వేలమంది %ాజ% విద్యార్థులు, 7 వేలమంది %ాు% విద్యార్థులు బకాయిలు చెల్లించకపోవడంతో స్కూల్ యాజమాన్యం వారిని బయటకు పంపిందని తెలిపారు. ప్రైవేట్ స్కూల్ యజమానులు కూడా పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఎటువంటి స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి గారు విద్యార్థుల సమస్యలపై స్పందించి, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో చర్చించి విద్యార్థులను స్కూళ్లలో, హాస్టళ్లలో చేర్చే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ గారికి వినతిపత్రం సమర్పించగా, ఆయన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో మీటింగ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ నాయకులు కార్తీక్, మామిడి జగన్, స్వామి, గాదె నర్సింహ, శోభన్, పేరుమల్ల సాహితి, అరుణ, రాజేశ్వరి, లక్ష్మి, సోమని, శ్యామ్, నరేష్, నామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### శామీరుపాలెం అంగన్వాడీ కేంద్రంలో

## " 8వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం."



కందుకూరుబీ అక్టోబర్ 8 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం. 8వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం సీడీపీఓ ఉషారాణి ఆదేశాలు మేరకు శా మీరుపాలెం అంగన్వాడీ సెంటర్లో సోమవారం నిర్వహించడం జరిగింది .ఈకార్యక్రమంలో సూపర్వైజర్ యు. ప్రభావతి, వరల్డవిసన్ వాలంటీర్ లూదియ, ఆశ వెంకమ్మ, ఏ డబ్ల్యు డబ్ల్యు హసీనా, అపర్ణ,సుభాషిణి,వరమ్మ, అనిత, రేవతి, గ్రామములోని తల్లులు పాల్గొన్నారు. తల్లులకు ఈసిసిఈ గురించి తెలియచేయటమైంది. 5 రకాల డెవలప్మెంట్ గురించి వారికీ చెప్పి 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను ఖచితంగా అంగన్వాడీ సెంటర్ కు పంపించాలి అని చెప్పి మేధోభివృద్ధి, శారీరక అభివృద్ధి, సంగీకాభివృద్ధి, భాషాభివృద్ధి, ఉద్వేగాభివృద్ధి గురించి ప్రతి విషయం గురించి తల్లులకు అవగాహన కల్పించారు.

## " నిరుపేదలకు 70 తోపుడు బండ్లు, ఐదు ఇస్త్రీ బండ్ల పంపిణీ."



నెల్లూరుబీ అక్టోబర్ -6 శీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని గోమతి నగర్ లోని మంత్రి పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ సోమవారం 75 మంది పేదలకు తోపుడు బండ్లు అందజేశారు. అందులో 70 తోపుడు బండ్లు, ఐదు ఇస్త్రీ బండ్లు అందించారు. ఇప్పటివరకు 476 మందికి తోపుడు బండ్లు మంత్రి ఆధ్వర్యంలో అందజేశారు. తమ కష్టాలను తెలుసుకొని తమకు అండగా నిలిచిన మంత్రి నారాయణకు చిరు వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ 75 మంది వీధి వ్యాపారులకు మంత్రి నారాయణ ఒకేసారి తోపుడు బండ్లు ఇవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలు అయిపోయాక ఇప్పటివరకు 476 మందికి తోపుడు బండ్లను మంత్రి అందించి చిరు వ్యాపారులు బాడుగకు బండ్లు తీసుకొనే బాధ లేకుండా చేసారన్నారు.సంచార వ్యాపారంతో ఆదాయాన్ని పెంచుకొనే అవకాశం కల్పించారని, వ్యక్తిగా మంత్రి నారాయణ గొప్ప మనసును చాటుకొంటున్నారన్నారు. అభివృద్ధి అంటే నారాయణ – నారాయణ అంటే అభివృద్ధి ఇది నిజం అని హర్షం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంలో కూడా నారాయణ భాగస్వామి అయ్యారన్నారు.మన నెల్లూరు ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారన్నారు.

## "చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం."

**– నెల్లూరు జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల, ఐపియస్**





నెల్లూరుబీ అక్టోబర్- 8 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలో సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 121 ఫిర్యాదులు ఫిర్యాదుదారుల నుంచి స్వీకరణ చేయటం జరిగిందని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదు. ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఆదేశాలు ఎస్పీ జారీ చేశారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా యస్.పి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 121 ఫిర్యాదులు వచ్చాయి. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా యస్.పి. డా. శ్రీమతి అజిత వేజెండ్ల,ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా యస్.పి. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) శ్రీమతి సిహెచ్.సౌజన్య , టౌన్ డీఎస్పీ శ్రీమతి సింధు ప్రియ , లీగల్ అడ్వైజర్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి , ఉమెన్ పిఎస్ సీఐ. సుబ్బారావు, సేబ్-2 సీఐ శ్రీనివాసరెడ్డి , కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## "విజయనగరం శ్రీ పైడితల్లి అమ్మవారు జాతర ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత."



విజయనగరంబీ అక్టోబర్-6 విజయనగరం శ్రీ పైడితల్లి జాతర ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత పరిశీలించడం జరిగింది. అమ్మవారి ఆలయం నుండి కోట వరకు పర్యటించి, క్యూ లైన్‌లో భక్తులతో మాట్లాడి ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను స్వయంగా ఆమె తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులతో సమావేశమై, భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసుకుని ,మౌలిక సదుపాయాల కల్పనపై తగిన ఆదేశాలు ఇచ్చారు. అనంతరం విజయనగరం కోట వద్ద గోవా గవర్నర్ శ్రీ అశోక్ గజపతి రాజుతో కలిసి లేజర్ షోను ఆమె వీక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# వృద్ధాశ్రమాలు.. సేవా కేంద్రాలా!

మీరు ఒకసారి రండి అని నాకు ఓ ఫోన్ వచ్చింది.. ఆయనకు 80 ఏళ్లుంటాయి. నాకు తీరిక కుదరగానే వెళ్లాను. మంచం మీద నీరసంగా పడుకుని ఉన్నారు. లో గొంతుకతో 'ఆకలి తీరా అన్నం తిని మూడు రోజులయింది. రుచీ, పచీ లేని భోజనం. చెప్పుకుందామంటే వినే నాధుడు లేడు'. నిర్వాహకుడు వస్తారంటారు కానీ ఇవాల్టి వరకు రాలేదు అని బాధ వ్యక్తం చేశారు. నాకు ఒక దారి తోచింది. ట్రాన్స్ జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమం చూడడానికి ఒక ప్రత్యేక విభాగం ఉంది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలలో.. మన జిల్లా అధికారి ఫోన్ నెంబర్ మీకు ఇస్తాను. ఆయనకు చెప్పండి అన్నాను. ఒప్పుకోలేదు. 'వద్దండి. వాళ్లూ, వీళ్లూ ఒకటే' అన్నారు. వారో విశ్రాంత అధికారి. గత అనుభవం గుర్తొచ్చి వారి మాటలు కాదనలేకపోయాను. ఇలాంటిదే మరొక ఆశ్రయం. మా స్నేహితుడు ఒకరిని చూడడానికి వెళ్లినప్పుడు, ఆ గదిలోనే ఉన్న 20-25 సంవత్సరాల కుర్రవాడు పరిచయమయ్యాడు. మాట సరిగా రాదు. తిన్నగా నడవలేడు. కష్టపడి ఫోన్‌లో కొద్ది మాటల సందేశాలు పంపగలడు. తల్లి లేదు. తండ్రి పట్టించుకోడు. మేనమామలు ఆశ్రయంలో చేర్చారు. ఎప్పుడైనా చూసి వెళ్తారు. ఒక ఉదయాన్నే సందేశం వచ్చింది. 'నన్ను కొడుతున్నారు'. ఇందాక ప్రస్తావించిన జిల్లా అధికారి గుర్తొచ్చారు. ఫోన్‌లో విషయం విన్నవించాను. చూస్తానన్నారు. ఉత్సాహం వచ్చింది. కాస్సేపటికి ఫోన్ మోగింది. కర్కశ స్వరం. 'ఎవరు మీరు? ఏమనుకుంటున్నారు మీ గురించి? ఆ కుర్రవాడికి మీకు ఏం సంబంధం? ఇప్పుడు వాడిని తీసుకొచ్చి మీ ఇంటి ముందు వదిలేస్తే ఏం చేస్తారు?' అవాక్కయ్యాను. బింకంగా 'అలాగే చేయండి చూద్దాం' అన్నాను. కానీ, అప్పుడే నిర్ణయించుకున్నాను. ఈ సత్కార్యాలు చేయడం నా పరిమితికి మించినదని. ఇదంతా చదివి ఆ ఆశ్రయాలు ఉచితంగా వసతి, భోజన వగైరా సౌకర్యాలు కల్పిస్తాయి అనుకోకండి. కొంత ధరావత్తు, నిర్ణీత రుసుము నెలనెలా చెల్లిస్తేనే వృద్ధులకు, ఇతరులకు ప్రవేశాలు.

ప్రస్తుతానికి పార్లమెంటు ఆమోదించిన 'తల్లిదండ్రులు మరియు వరిష్ఠ పౌరుల పోషణ సంక్షేమ చట్టం-2007 గురించి చెప్పుకుందాం. ఈ చట్టం 2008 ఏప్రిల్ 28 నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలుకు వచ్చింది. 2011 డిసెంబర్ 28న ఇందుకు అవసరమైన నిబంధనలు జారీ చేయబడ్డాయి. ఆ నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వేతరుల నిర్వహణలో ఉన్న వృద్ధాశ్రయాలు, ఆయా జిల్లాలలో గల భిన్న ప్రతిభావంతుల, ట్రాన్స్ జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ సహాయ నిర్దేశకులకు దరఖాస్తు చేసుకుని, ధ్రువీకరణపత్రం పొందాలి. ఆ సంస్థలు ఆంధ్రప్రదేశ్ సంస్థల ( సొసైటీస్) నమోదు చట్టం- 2001, లేదా కంపెనీల చట్టం-1956, లేదా భారత ధర్మకర్తృత్వ (ట్రస్టీషిప్) చట్టం- 1882 క్రింద నమోదయి ఉండాలి. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ చెల్లింపు ప్రాతిపదికన చాలా వృద్ధాశ్రయాలు నడుస్తున్నాయి. అయితే కొన్ని వృద్ధాశ్రయాలు నమోదే కావడం లేదు. గూగుల్ పుణ్యమా అని సంబంధిత అధికారులు తమ కార్యాలయంలో కూర్చునే అంతర్జాలంలో వృద్ధాశ్రయాల వివరాలు తెలుసుకోవచ్చు. తెలుసుకుంటూ ఉండవచ్చు కూడా. రాష్ట్రంలో ఉన్న ఆ వృద్ధాశ్రయాలు తమవద్ద గల సదుపాయాలు, తాము అందించే సేవలు చార్టర్ రూపంలో ప్రకటించాలి. నివాసితుల వయసుకు తగ్గ, ఆయా ఋతువులలో లభించే కూరగాయలు, పండ్లతో కూడిన, రుచికరమైన పోషకాహారాన్ని అందించాలి. ఆ మెనూను వృద్ధాశ్రయంలో ప్రదర్శించాలి. వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వారి సమస్యలను త్వరగా, క్రమపద్ధతిలో పరిష్కరించడానికి, నివాసితుల గృహ కమిటీలు ఏర్పాటు చేయాలి. వృద్ధాశ్రయం లక్ష్యాలు, పేరు, చిరునామా, సంస్థలో పనిచేస్తున్న డైరెక్టర్లు/బోర్డు సభ్యులు సిబ్బంది అర్హతలు, నివాసితుల వివరాలు, వారి నుండి వసూలు చేసే నెలవారీ ఛార్జీలు, మొదలైన వాటిని ఆ సంస్థలు వెబ్‌సైట్‌లో, ప్రతి సంవత్సరం నవీకరిస్తూ, ప్రభుత్వం సూచించిన విధంగా ప్రదర్శించాలి. అంతేకాక వివిధ చట్టాలు, పథకాల ప్రకారం వరిష్ఠ పౌరులకు ఉద్దేశించిన అన్ని హక్కులు, ప్రయోజనాలు అన్నివేళలా అందేలా చర్యలు తీసుకోవాలి.

ఈ చట్టం అమలు తీరుపై కూడా జిల్లా కలెక్టర్ల స్థాయిలో సమీక్ష జరిపితే కొంత ప్రయోజనం ఉండవచ్చు. మళ్లీ మొదటికి వస్తే, వృద్ధాశ్రయ నిర్వాహకుడు వచ్చి, ఆ పెద్దాయనకి ఆహార నాణ్యత భద్రత పెంచుతామని హామీ ఇచ్చారు. ఐతే, పరిస్థితి యధాపూర్వం.

# బాలికల హక్కుల పరిరక్షణకు సమాజం సన్నద్ధం కావాలి

అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించ బడుతోంది. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది. కెనడా మహిళామంత్రి రోనా అంబ్రోస్ ఈ తీర్మానాన్ని స్పాన్సర్ చేసిందిబీ 2011, డిసెంబరు 19న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 2012, అక్టోబరు 11న తొలి అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఆమోదించే తీర్మానానికి ఓట్లు వేయగా, అధికారికంగా బాలికా దినోత్సవం గుర్తించబడిందిని తీర్మానం పేర్కొంది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్, 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది. 2012, అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం జరుపబడింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపు కుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వాషింగ్టన్ లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 62 మిలియన్లకు పైగా బాలికలకు విద్య అందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా 5 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు, అదే వయస్సు గల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా, నలుగురిలో బాలికల్లో ఒకరికి 18 ఏళ్ళకంటే ముందుగానే వివాహం జరుగుతోంది. 2016, అక్టోబరు 11న, ఐక్యరాజ్యసమితి వుమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మా వాట్సన్, బలవంతపు బాల్య వివాహాలను అంతం చేయాలని ప్రపంచ దేశాలను, కుటుంబాలను కోరింది. చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ




అమ్మాయిల పట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా... అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవు తున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం... చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తేలింది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగు తున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక వివక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణమించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యత స్థాయి, జనసాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక... "బేటీ బచావో బేటీ పడావో" స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవు తున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు. సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచు కోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసు కోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేదింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# పత్రికల పంపిణీలో పేపర్ బాయ్స్ నిరుపమాన సేవలు

### పేపర్ బాయ్స్ సేవలను గుర్తించాలి

ఆధునిక సమాజంలో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా వేగవంతంగా ముందుకు సాగుతోంది. స్మార్ట్ ఫోన్ లు అందుబాటు లోకి వచ్చాక డిజిటల్ యుగంలో సామాజిక, డిజిటల్ మాధ్యమాల ప్రభావం నానాటికీ పెరిగిపోతోంది. అప్డేట్స్ తో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ మాధ్యమాల ద్వారా విషయం వెనువెంటనే బహిరంగం అవుతుండగా, ప్రింట్ మీడియా వాటి వేగానికి, టెక్నిక్స్ కు పోటీ పడలేక పోతోంది. లైవ్ వీడియోలతో వస్తున్న అంశాలు, బ్రేకింగ్ న్యూస్ కోసం అధిక సంఖ్యాకులు ప్రభావితులు అవుతున్నారన్నది వాస్తవం. నేటి వార్త తెల్లవారి మార్కెట్ లోకి ప్రచురితం అయి వచ్చే సాంప్రదాయ పత్రికల కోసం చాలామంది ఎదిరి చూసే పరిస్థితులు కనిపించడం బాధాకరం. ఒకనాడు నిత్యం ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా ప్రజలకు వార్తా పత్రికలు మాత్రమే చెరవేసేవి. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యవర్తిత్వం వహిస్తూ వారధులుగా పత్రికలు పని చేసేవి. ప్రజా బాహుళ్యానికి నిత్యం చైతన్య పరుస్తూ, ప్రగతికి బాటలు వేసేవి. ఇప్పటికీ కొన్ని ఆ పనులు చేస్తూనే ఉన్నాయి. గతంలో దిన, వార, పక్ష, మాస, ద్వైమాసిక, పత్రికలు...సాహిత్య, విద్య, ఉపాధి, పరిశోధన, సినిమా, హాస్య, విజ్ఞాన, ఆధ్యాత్మిక పత్రికలు... చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి పిల్లల పత్రికలు వివిధ రకాలుగా అలరించేవి. దిన పత్రికలు ప్రాచుర్యాన్ని పొందాక, సమాచార వ్యవస్థ అంతంత మాత్రమే ఉన్న నాటి రోజుల్లో నేటి పేపర్ రేపు, ఉదయం రావాల్సిన పత్రికలు మధ్యాహ్నం పాఠకుల చేతికి చేరేవి. అయితే వేగవంతంగా పాఠకుని గుమ్మానికి పత్రికలను చేర్చేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చి, ప్రచురణ కేంద్రాలను పెంచుకుని, సర్క్యులేషన్లను త్వరితం చేసుకున్నాయి. అలాంటి స్థితిలో పత్రికలు పాఠకునికి చేర్చడంలో కీలక పాత్ర పోషించింది నిస్సందేహంగా పేపర్ బాయ్. నియమిత స్థలాల్లో పాత్రికేయులు ఆహరహం శ్రమించి, సేకరించి పంపిన వార్తలను ఉప సంపాదకులు సరిచేసి, సంపాదకుని ఆమోద ముద్ర పడిన తర్వాత ముద్రణకు రంగం సిద్దం చేశాక, ముద్రిత దిన పత్రికలను పాఠకులకు చేరవేయడం లో పేపర్‌బాయ్‌ల కష్టాలు, ఇబ్బందులు అందరికీ తెలిసిందే.

నిర్ణీత ప్రదేశాలలో పంపిణీ వాహనాల కోసం అర్ధ రాత్రి దాటి నప్పటి నుంచి ఎదిరి చూస్తూ, అందుకున్న కట్టలు విప్పి, సెట్లుగా అమర్చుకుని, ఇళ్ళల్లో చందాదారులు, కొనుగోలు దారులు నిద్రలేచి, లేవక ముందే నడిచి లేదా సైకిల్‌పై వెళ్లి గడప గడపకు ఆగి, ముంగిళ్ళలో వేసి, తలుపుల బిడియాలకు చెక్కి పై అంతస్థులో ఉంటే ఎగురవేత ద్వారా వేసిన, వేస్తున్న విషయాలు నిత్య జ్ఞాపకాలే.

స్వాతంత్రోద్యమ సమయంలో లోకమాన్యుడు బాలగంగాధర్ తిలక్ పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్ బాయ్‌గా పనిచేశారు. అలాగే ప్రఖ్యాత శాస్త్రవేత్త, దివంగత భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్ బాయ్‌గా పని చేయడం, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రాపూరి భరద్వాజ, తెలంగాణ తొలి బి సి కమిషన్ ఛైర్మెన్, ప్రముఖ తత్వవేత్త, శతాధిక గ్రంథ రచయిత బి ఎస్ రాములుగా చిర పరిచుతులైన బేతి శ్రీరాములు పేపర్ ఏజెంటుగా, బాయ్ గా ఇలా గొప్పవారు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే అన్న విషయం తెలుసు కోవాలి. అమెరికా లాంటి దేశాలలో వృత్తిపరంగా పెద్ద ఉద్యోగాలు చేస్తున్నా, నామోషీ గా భావించక వివిధ కారణాలతో కొందరు దిన పత్రికలు పంచడం చేస్తుండడం విశేషం. పేపర్ బాయ్ పేరుతో



జయశంకర్ దర్శకత్వం వహించిన, భీమ్స్ సిసిరొలియో సంగీతం అందించిన...సంతోష్ శోభన్, రియా సుమన్ తాన్యా హోప్, పోసాని కృష్ణ మురళి, అన్నపూర్ణ, బిత్తిరి సత్తి, విద్యుల్లేఖ రామన్, కల్పలత, సన్నీ, అభిషేక్ మహర్షి, మహేష్ విట్ట తదితర తారాగణం నటించిన ఒక తెలుగు చలన చిత్రం 2018, ఆగష్టు 31న విడుదల కావడం గమనార్హం. వాస్తవానికి ప్రింట్ మీడియా ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలను కల్పిస్తునే ఉంది. అమెరికా, కెనడా వంటి అనేక దేశాలు తమ ప్రకటనల వాహకాలుగా ప్రింట్ మీడియాపై ఎక్కువగా ఆధారపడు తున్నాయనే విషయం మరిచి పోలేనిది. ప్రభుత్వాలు కూడా చిన్న పెద్ద పత్రికలకు చేయూతను అందిస్తున్నాయి. పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు, ఆరోగ్య వైద్య సదుపాయాలు, ప్రయాణ టిక్కెట్ టికెట్ల రాయితీ గల బస్ పాస్ లు, వివిధ రకాల యాడ్స్ తదితరాలతో ప్రోత్సాహాలను అందించడం జరుగుతున్నది. అలాగే చదువుకోసం, ఆర్థిక స్వావలంబన కోసం, జీవనోపాధి కోసం చాలామంది చాలా పత్రికలకు పేపర్ బాయ్స్ గా పనిచేస్తున్న వారిని ప్రభుత్వాలు, యాజమాన్యాలు గుర్తించాల్సిన అవసరం ఉంది. చేస్తున్న పని చిన్నదా పెద్దదా అన్నది కాకుండా, వారి సేవలను గుర్తించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# ధరల, వ్యాపార, వినియోగదారుల సమగ్ర ప్రభావాలు

వస్తు మరియు సేవల పన్ను (జీఎస్టీ) భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణ. 2017 జూలై 1న 'ఒకే దేశం %-% ఒకే పన్ను' అనే నినాదంతో ప్రారంభమైన ఈ పన్ను విధానం భారత ఆర్థిక నిర్మాణంలో శాశ్వతమైన మార్పులకు దారి తీసింది. జీఎస్టీకి ముందు కేంద్రం, రాష్ట్రాలు వేర్వేరు పన్నులను విధించేవి %-% సెంట్రల్ ఎక్సైజ్, వ్యాట్, సర్వీస్ టాక్స్, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ వంటి పన్నులు ఒకదానిపై మరొకటి చేరి, వినియోగ దారునిపై ద్విగుణీకృత భారాన్ని మోపేవి. వ్యాపారవేత్తలు పన్నుల లెక్కలు, లావాదేవీలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. జీఎస్టీ అమలుతో ఆ అడ్డంకులు తొలగి, దేశవ్యాప్తంగా ఒకే పన్ను వ్యవస్థ ఏర్పడింది. జీఎస్టీ అమలులోకి రాగానే పన్ను శ్రేణులు 5%, 12%, 18%, 28%గా నిర్ణయించ బడ్డాయి. అవసరాల ఆధారంగా ఈ రేట్లను జీఎస్టీ కౌన్సిల్ సమీక్షిస్తూ మార్పులు చేస్తూ వస్తోంది. పాలు, పిండి, కూరగాయలు, ఫలాలు, ఔషధాలు, విద్యా సేవలు, ప్రాథమిక అవసరాల వస్తువులపై 0% 5% రేట్లు ఉండగా, లగ్జరీ వస్తువులు, ఆటోమొబైల్, సిగరెట్లు, సాఫ్ట్ డ్రింక్స్, ఏసీలు, ఆభరణాలు, విలాస సేవలపై 18% 28% పన్నులు అమలులో ఉన్నాయి. ఈ విభజన పన్ను వ్యవస్థలో సమతౌల్యాన్ని కల్పించిందిం అవసరాల వస్తువులకు సడలింపు, విలాస వస్తువులకు అధిక రేట్లు. కరోనా మహమ్మారి సమయంలో (2020%-%21) కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా పన్ను రాయితీలు ప్రకటించింది. వైద్య పరికరాలు, ఆక్సిజన్ కాన్‌సంట్రేటర్లు, శానిటైజర్లు, మాస్కులు, ఆరోగ్య సేవలపై పన్ను తగ్గింపులు చేయడం వల్ల వైద్య రంగానికి ఊరట లభించింది. అదే సమయంలో ప్రాథమిక అవసరాల వస్తువులపై తాత్కాలిక రేటు తగ్గింపులు ప్రజలకు ఉపశమనం కల్పించాయి. దీని వలన ద్రవ్యోల్బణం నియంత్రణలోకి రావడమే కాకుండా ప్రజల కొనుగోలు శక్తి నిలబెట్ట బడింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న ఆర్థిక అవసరాలు, ద్రవ్యోల్బణ ఒత్తిడి, ప్రభుత్వ ఆదాయ లక్ష్యాలు దృష్టిలో ఉంచుకొని పన్ను రేట్లలో కొన్ని మార్పులు జరిగాయి. ముఖ్యంగా లగ్జరీ ఉత్పత్తులు, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ పరికరాలు, సిగరెట్లు, సాఫ్ట్ డ్రింక్స్ వంటి వస్తువులపై 28% వరకు పన్ను పెంచబడింది. ఈ మార్పు వల్ల వినియోగదారుల ఖర్చు సగటున 5%-%10% పెరిగింది. అయితే పాలు, ధాన్యాలు, కూరగాయలు, వైద్య సేవలు, విద్యా సేవలపై తక్కువ పన్ను రేట్లు కొనసాగించడం వల్ల సామాన్య ప్రజలకు కొంత ఉపశమనం లభిస్తోంది. జీఎస్టీ మార్పుల ప్రభావం చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై స్పష్టంగా కనిపిస్తోంది. అధిక పన్ను రేట్లు ఉండే ఉత్పత్తుల తయారీ వ్యయాలు పెరగడంతో చిన్న వ్యాపారాలు లాభసాటిగా నిలబడలేక పోతున్నాయి. కొంతమంది %మీవీజు%లు ఖర్చు భారాన్ని వినియోగదారులపై మోపడం తప్ప వేరే మార్గం లేకుండా పోయింది. మరోవైపు తక్కువ రేట్ల కేటగిరీలో ఉన్న ఉత్పత్తులను తయారు చేసే చిన్న వ్యాపారాలు వేగంగా విస్తరించాయి. పన్ను చెల్లింపుల డిజిటల్ వ్యవస్థ, ఇన్వాయిసింగ్ సౌకర్యం, ఆన్‌లైన్ ఫైలింగ్ సిస్టమ్ వల్ల వ్యాపార పారదర్శకత పెరిగింది, అయితే కొందరు చిన్న వ్యాపారులు సాంకేతిక అవగాహన లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీఎస్టీ మార్పులు ప్రభుత్వ ఆదాయంపై కూడా ప్రభావం చూపుతున్నాయి. 2017%-%18లో కేంద్రానికి ?92,000 కోట్ల ఆదాయం లభించగా, 2024%-%25 నాటికి అది ?1.80 లక్షల కోట్లకు పెరిగింది. రాష్ట్రాల వాటా కూడా పెరుగుతూ, పన్ను వనరుల విస్తరణకు దోహద పడింది. పన్ను ఎగవేతలు తగ్గడంతో ప్రభుత్వ ఆదాయ స్థిరత్వం పెరిగింది. జీఎస్టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో కేంద్రం, రాష్ట్రాల సమన్వయం పటిష్టమవడంతో పన్ను సమగ్రత స్థిరపడింది. ప్రాథమిక అవసరాల వస్తువులపై రేటు తగ్గింపులు, సబ్సిడీలు వల్ల వినియోగదారులకు సుమారు ?10,000 కోట్ల ఉపశమనం లభించింది. 2025లో అమల్లోకి వచ్చిన తాజా జీఎస్టీ సవరణల్లో 'కొత్త పన్ను అమలు'గా పిలువబడే మార్పులు ఆర్థిక కార్యకలాపాలపై మరింత స్పష్టమైన ప్రభావం చూపుతున్నాయి. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాల ప్రకారం కొన్ని విలాస సేవలపై అదనపు 2% సెస్ అమలు చేయబడింది. ఈ సెస్ ద్వారా కేంద్రం 'గ్రీన్ ఫండ్' సృష్టించి పర్యావరణ పరిరక్షణ, పునరుత్పత్తి శక్తి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చే యత్నం ప్రారంభించింది. అదే సమయంలో ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ పరికరాలు, బయోఫ్యూయెల్ ఉత్పత్తులపై పన్ను రేట్లు 12% నుండి 5%కి తగ్గించ బడ్డాయి. ఈ మార్పు పర్యావరణ అనుకూల పరిశ్రమలకు ఊతమిచ్చి, స్వచ్ఛ శక్తి రంగాన్ని ప్రోత్సహించే దిశగా దోహద పడుతోంది. అలాగే ఆన్‌లైన్ సేవలు, డిజిటల్ మార్కెటింగ్, ఫ్రీలాన్స్ వృత్తులు, ఇన్‌ఫ్లూయెన్సర్ ఆర్థిక వ్యవస్థలపై కొత్త పన్ను నియమాలు అమలవుతున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరానికి అనుగుణంగా ఈ వర్గాలకు ప్రత్యేక జీఎస్టీ నిబంధనలు రూపొందించ బడ్డాయి, తద్వారా డిజిటల్ వాణిజ్యం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈ నిబంధనల ద్వారా ప్రభుత్వ ఆదాయం పెరగడం మాత్రమే కాదు, డిజిటల్ రంగంలో సమాన పోటీ వాతావరణం ఏర్పడుతోంది.

# సంపాదకీయం

## సంక్షోభాల ఊబిలో అగ్రరాజ్యం

ట్రంప్ వివిధ దేశాలపై విధిస్తున్న దిగుమతి సుంకాలు (టారిఫ్‌లు) ఆ దేశ ఆర్థిక సంక్షోభాన్ని, దాని డొల్లతనాన్ని మరోసారి వెల్లడి చేసింది. సామ్రాజ్యవాదం ఒక పరాన్నభుక్కు. ఇతరులపై ఆధారపడి జీవించటమే దాని విధానం. అమెరికా సామ్రాజ్యవాదం ఇతర దేశాల సహజ వనరులను దౌర్జన్యంగా తరలించుకుపోయి బతుకుతున్నది. వెనుకబడిన దేశాలను బెదిరించడం, దాడులు చేయడం, దేశాల మధ్య యుద్ధాలు ప్రేరేపించి ఆయుధాలు అమ్ముకోవటం అమెరికా విధానం. కొల్లగొట్టిన విదేశీ వనరులను రక్షణ వ్యవస్థకు, ఆయుధ తయారీకి అత్యధికం ఖర్చు చేయడం వల్ల అది తరచూ ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్నది. నేడు అమెరికా ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం అందులో భాగమే. ఈ సంక్షోభ ఫలితంగా ఏర్పడిన నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, నిరుద్యోగం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ వ్యతిరేకత నుండి బయటపడేందుకు విదేశాలనుండి దిగుమతి అవుతున్న సరుకులపై ట్రంప్ విధిస్తున్న దిగుమతి సుంకాలు. %నూశ్రీంశీ =ఘు౦% - నోబెల్‌పై వీడని ట్రంప్ వ్యామోహం %నూ౦జవతీఅంవఎవత్% మరిన్ని కనుగొనండి సినిమా టిక్కెట్లు ఆన్‌లైన్ కొనుగోలు ఆన్‌లైన్ ప్రకటనల ప్యాకేజీలు జ్యోతిష్య సేవలు ఆన్‌లైన్ బీమా పాలసీలు ఆన్‌లైన్ పర్యాటక ప్యాకేజీలు బుక్ చేయండి జిల్లా వార్తల సేవలు ఆఫ్ బీట్ సేవలు వెబ్‌సైట్ డిజైన్ ధరలు ఎడిటోరియల్ సేవలు ఈ-పేపర్ చందా దిగుమతులపై విధించే సుంకాల వల్ల దేశానికి చాలా డబ్బులు వస్తాయని, దేశం మరింత ధనిక దేశంగా మారుతుందని ట్రంప్ దేశ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాడు. ఆచరణలో ట్రంప్ అనుకున్నట్లు జరగకపోగా, అందుకు భిన్నమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. సుంకాల పెంపుతో అమెరికా పీకల్లోతు ఆర్థిక కష్టాల్లోకి కూరుకు పోయింది. దేశంలోకి దిగుమతులు తగ్గిపోయి వస్తువుల కొరత ఏర్పడి వాటి ధరలు పెరిగాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. కుటుంబ ఖర్చులు పెరిగాయి. ట్రంప్ వెడల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది. 2007లో దేశంలో ఆర్థిక మాంద్యాన్ని అంచనా వేసిన మొదటి ఎకనమిస్ట్ మార్క్ జండీ నేటి అమెరికా గురించి మాట్లాడుతూ.. ట్రంప్ టారిఫ్ ఒక చెత్త నిర్ణయమని తిట్టిపోశాడు. వచ్చే ఏడాది ద్రవ్యోల్బణం 3 నుండి 4 శాతానికి చేరుకుంటుందని హెచ్చరిక చేశాడు. టారిఫ్‌ల పెంపుతో అమెరికా కంపెనీలు తీవ్రంగా నష్టపోతాయని చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు రాబోయే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం 43 శాతం ఉందని 'ఇస్ బ్యాంకు' ఇటీవల నిర్వహించిన సర్వే హెచ్చరించింది. కొత్త సుంకాలు అమల్లోకి వస్తే, మాంద్యం ప్రమాదం 50% కన్నా ఎక్కువ ఉండవచ్చని జెపి మోర్గాన్ బ్రూస్ సాస్మాన్ సూచిస్తున్నాడు. అమెరికా ప్రభుత్వానికి తాత్కాలిక నిధులు సమకూర్చే బిల్లును రిపబ్లికన్లు సెనేట్‌లో ప్రవేశపెట్టగా, దానికి డెమొక్రాట్లు మద్దతు ఇవ్వకపోవటంతో ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రభుత్వ ఖర్చుల గడువు 30 ఆగస్టు, -25 అర్ధరాత్రి ఉదయం 00.01 నిమిషంతో ముగియడం వల్ల సంక్షోభం తలెత్తింది. ఏడు వారాల పాటు ఫెడరల్ ఫండింగ్‌ను పొడిపించే బిల్లును సెనేట్ ఆమోదించపోతే, గత ఏడేళ్లలో అమెరికాలో ఇదే తొలి షట్ డౌన్ అవుతుంది. షట్ డౌన్ అంటే, అమెరికా కాంగ్రెస్ ఫెడరల్ ప్రభుత్వ ఏజన్సీలకు నిధులు కేటాయించేందుకు ఒక చట్టాన్ని ఆమోదించడంలో విఫలమైనప్పుడు, ఆ నిధులు నిలిచిపోతాయి. ఫలితంగా అత్యవసరం గాని ప్రభుత్వ కార్యక్రమాలు నిలిచిపోయి, తాత్కాలిక ఉద్యోగులు సెలవులపై వెళ్లాల్సి వస్తుంది. షట్ డౌన్ ఏర్పడితే దాదాపు 75 వేల మంది ఉద్యోగులపై ప్రభావం పడుతుంది. ట్రంప్ నిర్ణయాల ఫలితంగా గత సెప్టెంబర్ 30 నుండి ఏకంగా లక్ష మంది ఫెడరల్ ఉద్యోగులు తమ విధులకు దూరమయ్యారు. 2025 సంవత్సరం చివరి నాటికి ఈ సంఖ్య 3 లక్షలకు చేరుకుంటుందని అంచనాగా ఉంది. ట్రంప్ ప్రభుత్వం డిఫర్డ్ రెసిగ్నేషన్ ప్రోగ్రామ్ (డిఆర్‌పి)పేరుతో ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే సెప్టెంబర్ నెల 30 వరకు ఎలాంటి పని చేయకుండానే పూర్తి జీతం పొందే అవకాశం కల్పిస్తూ రాజీనామాలను ప్రోత్సహిస్తున్నది. దీనికి తోడు కొత్త నియామకాలపై నిషేధం, అనవసరమైన ఉద్యోగుల తొలగింపు చర్యలు ప్రభుత్వం చేపట్టడంతో చాలా మంది ఉద్యోగులు ఒత్తిడికి లోనై ట్రంప్ పథకానికి అనుగుణంగా రాజీనామాల బాట పడుతున్నారు. గత జులైలో ఉద్యోగ గణాంకాలు తగ్గిపోవటం పట్ల సదరు డేటాను ఇచ్చిన బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ (బి ఎల్ఎస్) డైరెక్టర్‌ను ట్రంప్ ప్రభుత్వం తొలగించింది. ట్రంప్ విధానాలను సవాలు చేస్తూ ఉద్యోగ సంఘాలు సుప్రీం కోర్టును ఆశ్రయించగా 8.1 తేడాతో ప్రభుత్వ చర్యను సుప్రీం కోర్టు ఆమోదించి ఉద్యోగుల తొలగింపును సమర్థించింది. షట్ డౌన్ ఏర్పడితే చాలా మంది ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తామని ట్రంప్ బహిరంగంగానే హెచ్చరించాడు. ఆయన విధానాల ఫలితంగా అమెరికా ఉద్యోగ మార్కెట్ బలహీన పడింది. తయారీ వంటి కొన్ని రంగాలు కార్మికులను తొలగించటం ప్రారంభించాయి. 2024లో అమెరికా జిడిపి అభివృద్ధి రేటు 2.6% ఉండగా, 2025లో 1.6% తగ్గిందని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో- ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (డిఇసిడి) అంచనాగా ఉంది. 4- సెప్టెంబర్, 25న అమెరికా కార్మిక శాఖ ప్రచురించిన డేటా ప్రకారం 2024 సెప్టెంబర్ ఆ దేశ ద్రవ్యోల్బణం 2.4% ఉండగా, 2025 ఆగస్టు నాటికి 2.9%కి చేరింది. జిడిపి తగ్గి, ద్రవ్యోల్బణం పెరగటం వల్ల ధరలు బాగా పెరిగి వినియోగదారులకు ఖర్చు పెరిగి ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నారు. నేడు అమెరికా అప్పు 37 లక్షల కోట్ల డాలర్లు. ఎకనామిక్స్ టైమ్స్ నివేదిక ప్రకారం 2020లో 23.2 ట్రిలియన్ (ట్రిలియన్ అంటే లక్ష కోట్లు) డాలర్లుగా ఉంటే, గత ఐదు సంవత్సరాల్లో 17 ట్రిలియన్ల అప్పు పెరిగింది. ఈ సంవత్సరంలోనే 40 బిలియన్ డాలర్ల అప్పు చేసింది. ప్రతి సంవత్సరం ఒక లక్ష కోట్ల డాలర్లు అంటే 86 లక్షల కోట్ల రూపాయలు అప్పులకు వడ్డీలు చెల్లిస్తోంది. ఈ వడ్డీ ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణుల అంచనాగా ఉంది. అమెరికా పన్నుల ద్వారా సేకరించే డబ్బులో దాదాపు 25% వడ్డీలకే చెల్లిస్తోంది. 1900 సంవత్సరంలో ఈ వ్యయం జిడిపి 3.14% ఉంటే, 1950 నాటికి 13.83%, 2000 సంవత్సరం నాటికి 17.55%కి, 2025లో 23.87 కి చేరింది. దీన్ని గమనిస్తే అమెరికా అప్పులు ఏ స్థాయిలో ఉంది అర్థమవుతుంది. అమెరికాలో ఆర్థిక అసమానతలు తీవ్రమవుతున్నాయి.

అమెరికా పాలకులు అప్పుల ద్వారా పాలన సాగిస్తున్నారు. నిరుద్యోగం పెరుగుతూ ఉంది. దేశ స్థూల ఉత్పత్తి (జిడిపి) తగ్గి, ద్రవ్యోల్బణం పెరుగుతూ ఉంది. ట్రంప్ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరగటంతో సామాన్య కుటుంబాలపై అదనంగా ఆర్థిక భారం పడి ఇబ్బందులు పడుతున్నాయి. గత 12 సంవత్సరాల్లో కుటుంబాలు భవిష్యత్తు గురించి అత్యంత నిరాశావాదంలో ఉన్నాయి. ట్రంప్ దిగుమతి సుంకాలు పెంచటం వల్ల సమస్యలు పెరిగాయే తప్ప తగ్గలేదు. ఈ పరిస్థితుల నుండి ప్రజలు బయటపడాలంటే, సంపద వికేంద్రీకరణ జరగాలి. పాలకులు సామ్రాజ్యవాద విధానాలను విడిచిపెట్టాలి. ఆయుధ ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించాలి. ఇందుకు అమెరికా ప్రజల ముందు ఉన్న ఏకైక మార్గం పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం వైపు పయనించటమే.

# ఒత్తిళ్లే మానసిక వైకల్యానికి మూలం

ప్రతీ ఏడాది అక్టోబర్ 10న 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం' జరుపు కుంటున్నాం. నేటి ఔతాహిక యువ తరంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు ఉన్న వారి సంఖ్య పెరుగుతోంది. కొందరు వాటిని బయటకు చెప్పుకోలేక సత మవుతూ ఉంటారు. సమాజం వాటిని మరొక కోణం లోనే చూస్తున్న. ఈ నేపథ్యంలో మానసిక అనారోగ్య సమస్యను సాధారణ అనారోగ్యంగా భావించాలని తెలి పేందుకే ఈ రోజు నిర్వహిస్తున్నారు. 1992లో వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

మనిషి పుట్టాక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతుంది. ఐతే చిన్న వైకల్యం ఉన్నా అది జీవితాంతం అతడిని పీడిస్తుంది. ఐతే కొందరు పుట్టుకతో ఆరోగ్యకరంగా బాగానే ఉన్నప్పటికీ హఠాత్తుగా మానిసిక రోగులుగా మారి పోతుంటారు. నిజానికి మనలో 40 శాతం పిచ్చి వాళ్ళేననేది నిపుణుల అంచనా అది మెడికల్ అనాలిసిస్ మాత్రమే. ఇంకా ఫ్రాంకుగా, నిఖార్సుగా చెప్పాలంటే పూర్తి నార్మల్ గా వుండేవాళ్లు బహుశా ఏ రెండు శాతమో వుంటారు. మనచుట్టూ ఎంత అబ్ నార్మాలిటీ?! ఎన్ని వింత పోకడలు? తిండి పిచ్చి, డబ్బు పిచ్చి, నగల పిచ్చి, పుస్తకాల పిచ్చి పేరుపిచ్చి, సినిమాల పిచ్చి.. గొప్పలు చెప్పడం, అప్పులు చేయడం ఆడంబరాలు పోవడం, షాపింగు, అతి వాగుడు, మితిమీరిన కోపం... వైద్య పరి భాషలో డిప్రెషన్, యాంగ్జయిటీ, యాంగ్జయిటీ న్యూరోసిస్, బైపోలార్ డిజార్డర్, సోషల్ యాంగ్జయిటీ డిజార్డర్, పానిక్ డిజార్డర్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్, ఫోబియా, మానియా స్కిజోఫ్రీనియా, డిల్యూషనల్ డిజార్డర్, స్లీప్ డిజార్డర్ ఇన్సోమ్నియా), ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, సుపీరియారిటీ కాంప్లెక్స్ ఇల్యూషన్, అడిక్షన్ లాంటి మానసిక వైకల్యాలు అనేకం ఉన్నాయి. స్థూలంగా చెప్పాలంటే మానసిక ఉద్రేకాలను నిగ్రహించు కోలేకపోవడమే రుగ్మతను తెచ్చి పెడ్తుంది. ఏ లక్షణమైనా సరే అవధులు దాటినప్పుడు అది పిచ్చి చేష్ట అవుతుంది. హద్దుల్లో మనం వుండి, బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నంత వరకు ఎవరూ మనని తప్పుపట్టారు. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభ మవుతుంది. మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది. భయంకర సంఘటనలు, సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణమైన కారణంగా చెపుతారు. మానసిక సమస్యతో బాధపడే వారిని గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వెంటాడుతాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు పూర్తిగా ఆ సమస్యలో కూరుకుపోవడానికి కారణం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా కారణమవుతున్నారు. సమాజంలో మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. 1). సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం.... కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి కొన్నిసార్లు విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తిస్తూ అరుస్తూ పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. వీరి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేదిగా ఉంటుంది. 2).అమ్నోసియా...




ఇది కూడా సర్వసాధారణంగా కనబడేదే. వీరిలో కనిపించే లక్షణం మర్చిపోవడం. బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా చెప్పినవి, జరిగినవి మర్చి పోతుంటారు. 3).ఆస్పర్జెర్స్ సిండ్రోమ్.... వీరిని కూపస్త మండూకాలని చెప్పవచ్చు. సమాజంలో ఎవ్వరితోనూ వీరికి సంబంధాలు ఉండవు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. ఎవరితోనూ మాట్లాడేందుకు ఇష్టపడరు. ప్రత్యేకమైన వ్యక్తులుగా అగుపిస్తుంటారు. 4).మహా ఒత్తిడి... ఈ ఒత్తిడి అనేది చాలా పెద్దపదం. దీని కారణంగా చాలామంది ప్రాణాలు తీసుకున్న సంఘటనలున్నాయి. ఈ ఒత్తిడి సమస్య కారణంగా వారిపై వారికి నమ్మకం సన్నగిల్లుతుంది. సంతోష కరమైన పండుగలు ఇతరత్రా ఏవి వచ్చినా వాటిని జరుపు కునేందుకు ఆసక్తి చూపరు. ప్రతిదాన్ని విమర్శిస్తూ తిట్టుకుంటూ ఉంటారు. నలుగురితో కలిసి తిరగడం వీరికి అస్సలు ఇష్టం ఉండదు. ఇలాంటి వారి మానసిక స్థితిని మామూలు స్థితికి తీసుకు రాకపోతే ఆత్మ హత్యలకు పాల్పడేందుకు అవకాశం ఉంటుంది. 5).ఓసీడీ... ఒబెసివ్ కంపల్సివ్ డిజార్డర్... అంటే వీరు ఒకరకంగా మతిమరుపు టైపే. పెట్టిన చోట వస్తువు ఉందో లేదో అని పదేపదే చెక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే ప్రతి చిన్నదానికి చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఉన్న వస్తువులను లెక్కబెట్టడం, అకస్మాత్తుగా స్నానం చేయడం, తలుపులు వేసి ఉన్నాయో లేదో అని పలుమార్లు చెక్ చేసుకోవడం వంటివి చేస్తుంటారు. అలాగే వదిలేస్తే ఇవి కూడా ఆ వ్యక్తిలో ఆత్మహత్యల వైపు తీసుకెళతాయి.

కాబట్టి మానసిక వైకల్యం ఉన్న వారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకో వలసిన అవసరం ఉంటుంది.

వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది. పండుటాకులకూ పసిబిడ్డలకూ పెద్దగా తేడా ఉండదు. వృద్ధులతో వ్యవహరించేటప్పుడు కాస్త సున్నితంగా ఉండటం చాలా అవసరం. సగటు ఆయుర్దాయుం పెరగడంతో వృద్ధుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. వృద్ధుల సంఖ్యతోపాటే మలి వయసులో మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్యా పెరుగుతోంది. మానసిక చికిత్సా విభాగానికి వచ్చే ప్రతి వంద మందిలో 25 మంది వృద్ధులుంటున్నారు. వీరిలో అత్యధికులు డిప్రెషన్, నిద్రలేమి ఆందోళన, డిమెన్షియా వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.

మానసిక రుగ్మతలు ఉన్నవారికి మెరుగైన చికిత్స అందుబాటులో ఉంది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే వ్యాధిని పూర్తిగా నియంత్రించ వచ్చు. అలాంటి వ్యాధి సోకితే జబ్బు తీవ్రత కంటే ఎక్కువగా మనం తల్లడిల్లిపోతాం. మనతో బాటు మనవాళ్ళూ ఆందోళన చెందుతారు. నాడీ సంబంధిత ప్రసరణ వ్యవస్థ (న్యూరో ట్రాన్స్ మిట్టర్స్)...మానసిక రుగ్మతలు మెదడులోని న్యూరో ట్రాన్స్ మిట్టర్స్ అని పిలువ బడే ప్రత్యేక రసాయనాలలో కలిగే అసాధారణమైన సమతుల్యానికి సంబంధం కలిగి ఉంటాయి. మెదడులో ఉండే నాడీ కణాలు ఒకదానితో మరొకటి సంబంధాన్ని నెరపుతూ ఉండడానికి సహకరించు కుంటాయి. ఒకవేళ ఈ రసాయనాలలో సమతౌల్యం లోపించినా లేక అవి సరిగా పనిచేస్తూ ఉండకపోయినా, మెదడులో సంకేతాలు ఒకచోట నుండి మరొకచోటకు సరిగా పంపబడుతూ ఉండవు, మానసిక అనారోగ్య లక్షణాలకు దారి తీస్తాయి. జన్యు శాస్త్రం... కుటుంబాలలో వస్తూ వుండే మానసిక రుగ్మతలు తమ కుటుంబంలో మరో ఏ సభ్యుడికైనా అటువంటివి ఉన్నట్లయితే, మిగతా వారు కూడా అటువంటి మానసిక రుగ్మతల బారిన పడే అవకాశాలను ఎక్కువగా కలిగి ఉంటారని సూచిస్తున్నాయి. మానసిక రుగ్మత, వైకల్యం అనేది అనేక జన్యువుల పరస్పరక్రియ, ప్రభావం (ఇంటరాక్షన్) వల్ల మరియు ఇతర అంశాల వల్ల %-% అంటే ఒత్తిడి, దుర్వినియోగం, లేకపోతే ఒక శరాఘాతం (ట్రోమా) కలిగించే సంఘటన వంటివాటి వల్ల సంభవిస్తుంది. ఒక వ్యక్తి వారసత్వంగా ఈ రుగ్మతకు గురయ్యే అవకాశాన్ని కలిగి వున్నప్పుడు ఆ వ్యక్తిలో ఇవి అనారోగ్యాన్ని మరింత ప్రభావితం చేయడమో లేక అనారోగ్యాన్ని ఉసిగొల్పడమో చేస్తాయి.

అంటు రోగాలు...మెదడు దెబ్బ తినడానికి మరియు మానసిక రుగ్మత వృద్ధి చెందడానికి లేక క్షీణించిపోతూ ఉండే పరిస్థితిని తెలియజేసే రోగ లక్షణాలతో సంబంధం కలిగి వుంటాయి. ఉదాహరణకు పీడియాట్రిక్ ఆటో ఇమ్యూన్ న్యూరో సైకియాట్రిక్ డిజార్డర్ (పి.ఏ.ఎన్.డి.ఏ) గా పిలువబడే పరిస్థితి పిల్లలలో స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియా అనేది అబ్సెస్సివ్-కంపల్సివ్ డిజార్డర్ (నిరంతరం ఒకే భావంతో ఉండే స్థితి-తప్పనిసరి, బలవంత మైన వైకల్యం) మరియు ఇతర మానసిక రుగ్మతలు పెరగడంతో సంబంధం కలిగి ఉంటుంది. మెదడులో లోపాలు లేక గాయం...మెదడులో లేక మెదడు లోని కొన్ని భాగాలలో లోపాలు కలుగడం లేక గాయాలు కలిగి వుండడం అన్నది కొన్ని మానసిక రుగ్మతలతో సంబంధం కలిగి ఉంటుంది.


రామ కిష్టయ్య సంగన భట్ల...

## విశ్వాసాలకు ప్రతీకలు భారతీయ తపాలా సేవలు

ఒకనాడు సమాచారాన్ని పావురాలు, గుర్రపు స్వారీ చేసే వ్యక్తుల ద్వారా పంపించడం గూర్చి మనకు తెలుసు. తర్వాత కాలక్రమంలో పలు మార్పులు చెందుతూ ప్రభుత్వాలు తపాలా శాఖలను ఏర్పాటు చేయడంతో ఉత్తరాల బట్వాడా ప్రారంభమైంది. 1837లో బ్రిటీష్ ఇండియా గవర్నర్ జనరల్ "లార్డ్ డల్హౌసీ" చొరవతో ఈస్ట్ ఇండియా కంపెనీ తొలిసారి దేశంలో తపాలా వ్యవస్థను ముఖ్య నగరాల్లో ఏర్పాటు చేసి, తదుపరి దేశవ్యాప్తంగా విస్తరించింది. భారత ఆధునిక తపాలా సేవలను స్థాపించిన "లార్డ్ డల్హౌసీ"ని భారత తపాలా సేవల పితామహుడిగా అభివర్ణించారు. 1854లో భారతీయ తపాలా శాఖ ఆధునీకరణ చేయబడి ప్రజలకు మరింత చేరువైంది. 1947లో స్వాతంత్ర్యానంతరం "ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్" ప్రారంభమైంది. కాలక్రమంలో టెక్నాలజీని అందిపుచ్చుకొని మారుమూల ప్రాంతాలకు సహితం తపాలా సేవలు విస్తరించాయి. 20వ శతాబ్దంలో టెక్నాలజీ వినియోగంతో టెలిఫోన్, టెలెక్స్ మెషిన్స్, కంప్యూటరైజేషన్ వంటివి అందుబాటులోకి రావడంతో భారతీయ తపాలా విభాగం కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు సాగుతోంది. 1982లో భారత తపాలా విభాగం తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 10 అక్టోబర్ రోజు "జాతీయ తపాలా దినోత్సవం" లేదా "నేషనల్ పోస్ట్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. దేశ, ప్రపంచ ప్రజలను అనుసంధానం చేయడం, డిజిటల్ ప్రపంచంలో కమ్యూనికేషన్, వాణిజ్యం, సామాజిక అభివృద్ధి లాంటి ప్రధాన అంశాలకు మద్దత్తుగా నిలవడంలో భారతీయ తపాలా సేవల విభాగం ప్రధాన భూమిక నిర్వహించం ముదావహం. గ్రామాలను, పట్టణాలను కలపడంలో వారధిగా తపాలా సేవలు అవిశ్రాంత సేవలు అందిస్తున్నాయి. ఈ రోజున ప్రదర్శనలు, కవాతులు, పోస్టల్ వర్కర్స్ సన్మానాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఏట 09 అక్టోబర్ రోజున ''ప్రపంచ తపాలా దినోత్సవం'' నిర్వహించుకోవడం కూడా జరుగుతోంది. పోస్టల్ సేవలతో ప్రపంచ సరిహద్దులు చెరిగి పోయాయి. గ్రామాలతో పట్టణాలు అనుసంధానం అవుతున్నాయి. మన ఊరి నుంచి పంపించిన పోస్టల్ కవర్స్ కొన్ని రోజుల్లో విదేశీ గమ్య స్థానాలకు చేరుతున్నాయి. తపాలా సేవల్లో ఆర్థిక కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయి. తపాలా సేవలతో ప్రపంచం కుగ్రామం అయ్యింది. అంతర్జాతీయ వాణిజ్యం సులభం అయింది. నమ్మకమైన, సురక్షితమైన సమాచార వితరణ జరుగుతున్నది. చేవ్రాత ఉత్తరం నుంచి డిజిటల్ లాజిస్టిక్స్ వరకు అన్నీ తపాలా సేవల్లో భాగం అయ్యాయి. దూరాలను చెరిపి వేస్తూ, సంస్కృతులను కలుపుతూ తపాలా సేవలు కొనసాగుతున్నాయి. ఆన్‌లైన్ సేవలు, మారుమూల ప్రజలకు సేవలు, భద్రతతో కూడిన తపాలా సేవలు, అత్యవసర సమయాల్లో నమ్మకమైన సేవలను నేడు తపాలా శాఖలు నిర్వహిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో వెలసిన అంతర్జాతీయ కొరియర్ సంస్థలతో ప్రభుత్వ తపాలా శాఖలు తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నాయి. నేడు ఉత్తరాల బట్వాడా తగ్గడంతో ప్రభుత్వ పోస్టల్ విభాగాలు తమ విధులను పునర్ నిర్వహించుకోవడం తప్పనిసరి అయ్యింది. నేడు భారతీయ పోస్టల్ విభాగం మెయిల్స్, పార్సిల్స్, బ్యాంకింగ్ తదితర సేవలను అందిస్తూ ముందుకు సాగుతోంది. దేశవ్యాప్తంగా 1,64,999 పోస్ట్ ఆఫీసుల ద్వారా వేగంగా ఉత్తరాలను బట్వాడా, బ్యాంకింగ్ సేవలను చేయడంలో నిమగ్నం అయ్యింది. నమ్మదగిన సంస్థలుగా భద్రత విషయంలో ప్రభుత్వ తపాలా సేవలు నేటికీ అప్రతిహతంగా కొనసాగుతున్నాయి. ప్రైవేట్ కొరియర్ కంపెనీలు లాభాపేక్షతో వ్యాపారం చేస్తున్నాయి. ప్రభుత్వ తపాలా సేవలు బాధ్యతగా మారుమూల ప్రాంతాల్లో సహితం తమ సేవలను అందిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నాయి. ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ అంటే ఓ నమ్మకం, అమితమైన విశ్వాసం. భారతీయ పోస్టల్ సేవలు దేశ, ప్రపంచ మానవాళిని ఏకం చేస్తున్నాయి. పోస్ట్ అంటే అక్షరాలు మాత్రమే కాదని, ఆశలతో కూడిన సువార్తలు తెచ్చే వారసులని తెలుసుకుందాం. ఉత్తరం చేతులు మారితే రెండు హృదయాల కలయిక జరుగుతుంది. డిజిటల్, ఫిజికల్ ప్రపంచాన్ని కలిపే వారధిగా పోస్టల్ సేవలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో కూడా నిర్విరామంగా కొనసాగాలని కోరుకుందాం.

# ఆకాశవాణి అగ్రగణ్య కళాకారుడు నేదునూరి



నేదునూరి కృష్ణమూర్తి (1927, అక్టోబరు 10 - 2014, డిసెంబరు 8) కర్ణాటక సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి బిరుదు పొందిన వాడు. మొదట్లో వయొలిన్ మీద ఆసక్తితో ఉన్నా తర్వాత గురువుల సలహాపై గాత్ర సంగీతం వైపు మొగ్గు చూపా డు. శ్రీపాద పినాక పాణి వంటి వారి వద్ద శిష్యరికం చేశాడు. అన్నమాచార్య సంకీర్త నలు, రామదాస కీర్తనలను స్వర పరిచాడు. నాదసుధా తరంగిణి అనే ట్రస్టును ఏర్పాటు చేసి స్వరపరిచిన కీర్తనలను వాటి నొటేషన్లతో సహా ప్రచురిం చాడు. కృష్ణమూర్తి అక్టోబరు 10, 1927 న తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో రామమూర్తి పంతులు, విజయలక్ష్మి దంప తులకు జన్మించాడు. ఇంట్లో అందరికన్నా చిన్నవాడు. ఆయన తండ్రి పిఠాపురం రాజా వారి సంస్థాన కార్యాలయంలో పనిచేస్తూండే వారు. నేదునూరి 1940 లో విజయనగరం మహారాజా సంగీత కళాశాలలో వయొలిన్, గాత్రంలో ప్రాథమిక శిక్షణ పొందాడు. కీర్తిశేషులు ద్వారం నరసింగరావు నాయుడు శిష్యుడిగా ఉన్నాడు. 1945 నుంచి సంగీత సభలలో పాల్గొంటూ వచ్చాడు. 1949లో ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి వద్ద చేసి సంగీతంలో గమకాలు, ఇతర మెళకువలలో శిక్షణ పొంది, సంగీత నైపుణ్యానికి మెరుగులు దిద్దాడు. ఆల్ ఇండియా రేడియోలో అగ్రగణ్య కళాకారుడిగా వెలుగులోకి వచ్చాడు. 1951 నుండి ఐదు దశాబ్దాలకు పైగా మద్రాసు సంగీత అకాడమీలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చాడు.బాల్యం నుండి ఆయనకు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది. అష్టపదులు, తరంగా లు, రామాయణ కృతులు పాడారు. చిన్నతనంలో నేదునూరి గ్రామంలో పెరిగిన ఆయన, విద్వాన్ అప్పా రావు వద్ద వర్ణాలుబీ కల్లూరి వేణు గోపాల రావు వద్ద అష్ట పదులు, తరంగాలు నేర్చు కున్నారు. అప్పల నరసింహం సహాకారం తో విజయ నగరం మహారాజా కాలేజీలో చేరాడు. ఆయన అనేక అన్నమయ్య కృతులకు బాణీలు కట్టాడు. "నానాటి బ్రతుకు నాటకము" కీర్తనకు నేదునూరి కట్టిన బాణీని ప్రశంసిస్తూ ఎం. ఎస్. సుబ్బలక్ష్మి "నేదునూరి గారూ, ఆ ఒక్కపాటకు బాణీని కట్టినందుకు మీకు సంగీత కళానిధి ఇవ్వచ్చండి" అని మెచ్చుకున్న సంఘటన. 1991 లో సంగీత కళానిధి పురస్కారం ఇచ్చినప్పుడు సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ ఆయన పేరును ప్రతిపాదించగా, సుబ్బలక్ష్మి ఆ ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేశారు. 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారానికి కూడా ఎంపికయ్యాడు.సంగీత లోకంలో ప్రముఖ స్థానం సంపాయించు కున్నాడు. సంగీత అకాడమీలో యాభై యేళ్ళకు పైగా పాడాడు. తన సుదీర్ఘ సంగీత యాత్రలో అనేక సంగీత కోవిదు లయిన ద్వారం వెంకట స్వామి నాయుడు, డాక్టర్ శ్రీపాద పినాక పాణి, లాల్గుడి జయరామన్, ఎం ఎస్ సుబ్బులక్ష్మి, పేరి శ్రీరామ మూర్తి (వయొలిన్), వెంకట రమణ (మృదంగం), నేమాని సోమ యాజులు (ఘటం) ఇత్యాదు లచే నేదునూరి కొనియాడ బడ్డాడు. నేదునూరి విజయవాడ జీ వీ ఆర్ ప్రభుత్వ సంగీత, నాట్య కళాశాల, ప్రధాన అధ్యాప కుడిగా, సికింద్రా బాద్, విజయ నగరం, తిరుపతి సంగీత కళాశాలలో పని చేసాడు. వేంకటేశ్వర, నాగార్జున విశ్వ విద్యాలయాలలో ఆర్ట్స్ విభాగం డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా, ఆల్ ఇండియా రేడియో, సంగీత విభాగ ఆడిషన్ బోర్డ్ సభ్యుడిగా పనిచేసాడు. కొంతకాలం ఆంధ్ర విశ్వ విద్యాలయం గౌరవ ఆచార్యుడిగా ఉన్నాడు. నేదునూరి కృష్ణమూర్తి స్వర పరచిన కీర్తనలలో - దాశరథి శతకం పద్యాలు, రాగ సుధా రసాలతో భద్రాచల రామదాస కీర్తనలు సీడీల రూపంలో తెచ్చారు. అన్నమాచార్య సంకీర్తనలు, పద కదంబం మీద పలు సీడీలు, కేసెట్లు వెలువరిం చారు. ఆల్ ఇండియా రేడియో భక్తి రంజనిలో కూర్చిన నారాయణ తీర్థ తరంగాలు, రామదాస కీర్తనలు వాసి కెక్కాయి. టీ టీ డీ - ఆస్థాన విద్వాంసులుగా నియమితులైయ్యాడు. అన్నమాచార్య కృతులని కూర్చి సంగీత లోకానికి అందించాడు. మద్రాసు సంగీత అకాడమి నుండి సంగీత కళానిధి గౌరవం అందు కున్నాడు. శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం (2002), నేషనల్ ఎమినెన్స్ అవార్డు (2006), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి కళా నీరాజనం పురస్కారం (1995), 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారం అవార్డులు, గౌరవ పురస్కారాలు అందుకున్నాడు. నేదునూరి ప్రముఖ శిష్యులలో కళాప్రపూర్ణ చిట్టి అబ్బాయి, శ్రీమతి కోక సత్యవతి, శ్రీమతి కె. సరస్వతి వుధ్యార్తి, జి. బాలకృష్ణ ప్రసాద్, శ్రీమతి శోభారాజు, మల్లాది సోదరులు (శివరామ ప్రసాద్, రవి కుమార్) ఉన్నారు.నేదునూరి 2014 డిసెంబరు 8న, అనారోగ్యంతో బాధపడుతూ 87 సంవత్సరాల వయసులో దేహం చాలించాడు. సంగీత అకాడమీలో యాభై యేళ్ళకు పైగా పాడాడు. తన సుదీర్ఘ సంగీత యాత్రలో అనేక సంగీత కోవిదు లయిన ద్వారం వెంకట స్వామి నాయుడు, డాక్టర్ శ్రీపాద పినాక పాణి, లాల్గుడి జయరామన్, ఎం ఎస్ సుబ్బులక్ష్మి, పేరి శ్రీరామ మూర్తి (వయొలిన్), వెంకట రమణ (మృదంగం), నేమాని సోమ యాజులు (ఘటం) ఇత్యాదు లచే నేదునూరి కొనియాడ బడ్డాడు. నేదునూరి విజయవాడ జీ వీ ఆర్ ప్రభుత్వ సంగీత, నాట్య కళాశాల, ప్రధాన అధ్యాప కుడిగా, సికింద్రా బాద్, విజయ నగరం, తిరుపతి సంగీత కళాశాలలో పని చేసాడు. వేంకటేశ్వర, నాగార్జున విశ్వ విద్యాలయాలలో ఆర్ట్స్ విభాగం డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా, ఆల్ ఇండియా రేడియో, సంగీత విభాగ ఆడిషన్ బోర్డ్ సభ్యుడిగా పనిచేసాడు. కొంతకాలం ఆంధ్ర విశ్వ విద్యాలయం గౌరవ ఆచార్యుడిగా ఉన్నాడు. నేదునూరి కృష్ణమూర్తి స్వర పరచిన కీర్తనలలో - దాశరథి శతకం పద్యాలు, రాగ సుధా రసాలతో భద్రాచల రామదాస కీర్తనలు సీడీల రూపంలో తెచ్చారు. అన్నమాచార్య సంకీర్తనలు, పద కదంబం మీద పలు సీడీలు, కేసెట్లు వెలువరిం చారు.

# జాతీయం – అంతర్జాతీయం

## అజర్‌బైజాన్ విమాన ప్రమాదంలో రష్యా పాత్రపై పుతిన్ తొలిసారి అంగీకారం



అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం కూలిపోయిన ఘటనలో తమ వైమానిక దళం పాత్ర ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తొలిసారి బహిరంగంగా అంగీకరించారు. ఈ దుర్ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియెవ్‌తో బాకూలో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ కీలక ప్రకటన చేశారు. ఏడాది కాలంగా ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైన ఈ ఘటనపై పుతిన్ తాజా అంగీకారం ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 డిసెంబర్ 25న అజర్‌బైజాన్ రాజధాని బాకూ నుంచి 67 మంది ప్రయాణికులతో చెచెన్యాలోని గ్రోజ్నీ నగరానికి బయలుదేరిన అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ విమానం రష్యా గగనతలంలో ప్రమాదానికి గురైంది. ఆ సమయంలో రష్యా వైమానిక దళం ఉక్రెయిన్‌కు చెందిన డ్రోన్‌లను లక్ష్యంగా చేసుకుని క్షిపణులను ప్రయోగించింది. ఆ క్షిపణులు పౌర విమానానికి అత్యంత సమీపంలో పేలిపోవడంతో, వాటి శకలాలు విమానాన్ని బలంగా తాకాయి. దీంతో విమానం తీవ్రంగా దెబ్బతింది. పైలట్లు అత్యవసరంగా కజకిస్థాన్‌లో ల్యాండ్ చేయడానికి ప్రయత్నించినా విఫలమై విమానం కుప్పకూలింది. ఈ ఘోర ప్రమాదంలో 38 మంది అక్కడికక్కడే మరణించగా, మిగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు. అధ్యక్షుడు అలియెవ్‌తో భేటీ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, "ఆ విమాన ప్రమాదంలో మా వైమానిక దళం ప్రమేయం ఉన్న మాట వాస్తవమే. ఇది చాలా బాధాకరమైన సంఘటన" అని తెలిపారు. ఉక్రెయిన్ డ్రోన్లను నాశనం చేసే క్రమంలో ఈ పొరపాటు జరిగిందని, పౌర విమానంపై నేరుగా దాడి చేయలేదని స్పష్టం చేశారు. "ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి కాదు" అని ఆయన పునరుద్ఘాటించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పూర్తి స్థాయిలో పరిహారం అందిస్తామని, ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటన జరిగినప్పటి నుంచి అజర్‌బైజాన్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. "రష్యా భూభాగం నుంచే మా విమానంపై దాడి జరిగింది" అని అధ్యక్షుడు అలియెవ్ పలుమార్లు ఆరోపించారు. రష్యా క్షమాపణ చెప్పినా, నేరాన్ని అంగీకరించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం తర్వాత రష్యాలో అజర్‌బైజాన్ పౌరులు, అజర్‌బైజాన్‌లో రష్యా పౌరులు అరెస్ట్ కావడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. తాజా పరిణామంతో ఈ వివాదానికి తెరపడే అవకాశం ఉందని, ఇరు దేశాల మధ్య సంబంధాలు తిరిగి మెరుగుపడొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

## చైనాలో భారీ ట్రాఫిక్ జామ్: వాహనాలు కిలోమీటర్ల పాటు నిలిచివెళ్లడం

చైనా దేశంలో అప్రతిహతంగా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు మైళ్ల తరబడి నెమ్మదిగా కదులుతున్నాయి. 36 లైన్లతో కూడిన వుజువాంగ్ టోల్ స్టేషన్ వద్ద వాహనాలు క్యూ కట్టుకున్నాయి. వేలాది వాహనాలు రహదారిపై నిలిచిపోయాయి. ఎర్రని లైట్ల వెలుగుతో నిండి ఉన్న వాహనాల సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జాతీయ దినోత్సవం మరియు మిడ్-ఆటమ్ పండుగ సెలవుల ముగింపు సందర్భంగా తిరుగు ప్రయాణం ప్రారంభమయ్యింది. ఇందుకోసం అన్హుయ్ ప్రావిన్స్‌లోని వుజువాంగ్ టోల్ స్టేషన్ వద్ద భారీట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అక్టోబర్6న లక్షలాది ప్రయాణికులు తమ స్వదేశాలకు వెళ్లడంతో పరిస్థితి మరింత దిగజారింది. టోల్ స్టేషన్ వద్ద వాహనాల బారులు వందలాది మీటర్ల మేర కొనసాగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. టోల్ గేట్ వద్ద సుమారు 1,20,000 కంటే ఎక్కువ వాహనాలు నిలిచిపోయాయి. వాహనాలు చాలా నెమ్మదిగా మాత్రమే ముందుకు కదులుతున్నాయి. డ్రైవర్లు కొత్త ఏడాది ట్రాఫిక్ జామ్‌ను గుర్తు చేసుకుంటున్నారు. డ్రోన్ ద్వారా పొందిన ఫుటేజ్‌లో వాహనాలు ఒకదాని వెంట ఒకటి బారులలో కదులుతున్న దృశ్యాలు కనపడుతున్నాయి. చైనాలో మిడ్-ఆటమ్ పండుగ కుటుంబ సమావేశాల దృష్ట్యా ఎంతో ముఖ్యమైనది. ఈ సంవత్సరం జాతీయ దినోత్సవ సెలవులు కూడా అదే సమయానికి వచ్చాయని ఇది ఒక పెద్ద కారణమైంది. అక్టోబర్1 నుంచి 8వరకు సాధారణ ట్రాఫిక్ కన్నా ఎక్కువ ట్రిప్పులు జరిగాయని సాంస్కృతిక, పర్యాటక శాఖ తెలిపింది. ఈ ఏడాదిలో దాదాపు 888 మిలియన్ల ట్రిప్పులు జరిగాయి, గత సంవత్సరంతో పోల్చితే ఇది పెరుగుదలని తెలిపింది. చైనాలో ఇలాంటి భారీ ట్రాఫిక్ జామ్‌లు గతంలో కూడా చోటు చేసుకున్నాయి. అందులో ప్రసిద్ధమైనది 2010లో 12 రోజుల పాటు కొనసాగిన ట్రాఫిక్ జామ్. ఆ సమయంలో బీజింగ్ నుంచి టిబెట్ వరకు 100 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈకారణంగా ప్రజలజీవనం పూర్తిగా అడ్డంకి చెందిన విషయం తెలిసిందే. ట్రక్కులు పాడై వేలాది వాహనాలు, ప్రయాణికులు 12 రోజుల పాటు రహదారిపై చిక్కుకుని పలు కష్టాలు ఎదుర్కొన్నారు.

## జైషే మహ్మద్ కొత్త వ్యూహం..



పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ తన కార్యకలాపాలను విస్తృతం చేస్తూ ఒక కొత్త, ఆందోళన కలిగించే వ్యూహాన్ని అమలు చేసింది. ఈ సంస్థ ప్రత్యేకంగా మహిళా వింగ్ను ఏర్పాటు చేసింది, దీనికి 'జమాత్-ఉల్-మోమినాత్' అని పేరు పెట్టింది. ఈ పరిణామం ఉగ్రవాద సంస్థల రిక్రూట్‌మెంట్ మరియు ఆపరేషన్లలో మహిళల పాత్ర పెరుగుతుందనే సంకేతాలను ఇస్తోంది. ఈ కొత్త విభాగానికి సంస్థ అధినేత మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నాయకత్వం వహించనుంది. ఈ మహిళా వింగ్‌కు నాయకత్వం వహించనున్న సాదియా అజార్ వ్యక్తిగత జీవితంలో ఇటీవల విషాదం నెలకొంది. ఆమె భర్త, ప్రముఖ ఉగ్రవాది యూసుఫ్, ఈ ఏడాది మే నెలలో భారత బలగాలు చేపట్టిన ''ఆపరేషన్ సిందూర్''లో హతమయ్యాడు. భర్త మరణం తర్వాత సాదియా ఉగ్ర కార్యకలాపాల్లో మరింత చురుకుగా పాల్గొనడం, ఏకంగా మహిళా విభాగానికి నేతృత్వం వహించడం గమనార్హం. జైషే మహ్మద్ సంస్థ ఆమెను ఈ కీలక పదవిలో నియమించడం ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు మహిళలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టమవుతోంది. జమాత్-ఉల్-మోమినాత్ సభ్యురాళ్ల రిక్రూట్‌మెంట్ ఇప్పటికే ప్రారంభమైనట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ముఖ్యంగా జైషే కమాండర్ల భార్యలే కాక, పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతాలలోని ప్రధాన నగరాలు మరియు ప్రాంతాలైన బహవల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరిపూర్, మెన్‌సెహ్రా ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ చదువుతున్న మహిళలను ప్రభావితం చేసి, వారిని ఉగ్రవాద భావజాలంలోకి ఆకర్షించి, సంస్థ కోసం పని చేసేలా సిద్ధం చేయడమే ఈ వింగ్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

## మహిళలకు ప్రతి నెలా ఒక రోజు వేతనంతో కూడిన సెలవుకు ఆమోదం

బెంగళూరు: మహిళా ఉద్యోగుల సంక్షేమం దిశగా కర్ణాటక ప్రభుత్వం ఒక కీలక అడుగు ముందుకేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు ప్రతి నెలా ఒక రోజు వేతనంతో కూడిన నెలసరి సెలవు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కీలక ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. ఈ కొత్త విధానం ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే మహిళలతో పాటు టెక్స్‌టైల్, ఐటీ, బహుళజాతి కంపెనీలు సహా రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు సంస్థల్లోని మహిళా సిబ్బందికి వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళా ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. వారికి మద్దతుగా నిలుస్తూ, ప్రోత్సాహకరమైన పని వాతావరణాన్ని సృష్టించడమే తమ లక్ష్యమని పేర్కొంది. మహిళల శారీరక, మానసిక ఆరోగ్యంపై సమాజంలో అవగాహన పెంచేందుకు కూడా ఇది దోహదపడుతుందని వివరించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఎంతో మంది మహిళలు ప్రయోజనం పొందుతారని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే దేశంలోని బిహార్, కేరళ, ఒడిశా, సిక్కిం వంటి రాష్ట్రాలు మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఇప్పుడు ఈ జాబితాలో కర్ణాటక కూడా చేరింది. ప్రభుత్వాలే కాకుండా, జొమాటో, స్విగ్గీ, ఎల్ అండ్ టీ వంటి కొన్ని ప్రైవేటు సంస్థలు సైతం ఇప్పటికే తమ మహిళా ఉద్యోగులకు ఈ సౌకర్యాన్ని అందిస్తున్నాయి. అయితే సంఘటిత రంగంలో ఈ మార్పులు వస్తున్నప్పటికీ, అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ఇలాంటి సౌకర్యాలు కల్పించడం ఇప్పటికీ ఒక సవాలుగానే ఉందని మహిళా హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి

## వ్యవస్థ మార్పు కోసమే ఈ ఎంపికలన్న ప్రశాంత్ కిశోర్




పాట్నా: ప్రశాంత్ కిశోర్ తన సొంత పార్టీ జన సురాజ్‌లో ఊహించని వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం గురువారం 51 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసిన కొద్దిసేపటికే పార్టీలో అసమ్మతి జ్వాలలు ఎగిసిపడ్డాయి. టికెట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందంటూ పలువురు నేతలు, కార్యకర్తలు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. అభ్యర్థుల జాబితా ప్రకటించిన వెంటనే పట్నాలోని జన్ సురాజ్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. టికెట్ ఆశించి భంగపడ్డ పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీ ఆఫీసు వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడ గందరగోళ వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సీనియర్ నేతలు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడి పనిచేసిన వారిని కాదని, క్షేత్రస్థాయిలో బలం లేని వారికి టికెట్లు కేటాయించారని అసంతృప్త నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జన్ సురాజ్ పార్టీ నాయకురాలు పుష్పా సింగ్ బహిరంగంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కారు. "అన్ని పార్టీలను వదిలి ప్రశాంత్ కిశోర్‌ను నమ్మి జన్ సురాజ్‌లో చేరాం. ఆయన పాదయాత్ర మొదలుపెట్టినప్పటి నుంచి నేను ఆయనతోనే ఉన్నాను. కష్టపడి పనిచేసిన వారికే టికెట్ ఇస్తామని మొదట చెప్పారు. కానీ ఇప్పుడు టికెట్ పొందిన వ్యక్తి కనీసం మా గ్రామానికి కూడా రాలేదు.

## ఈఫిల్ టవర్‌పై 12 నిమిషాల్లో సైకిల్ ఎక్కిన కొత్త గిన్నిస్ రికార్డు!



ఫ్రెంచ్ సైక్లిస్ట్ మరియు టిక్‌టాక్ స్టార్ అరోలియాన్ ఫాంట్‌నోయ్ అరుదైన వరల్డ్ రికార్డును సృష్టించారు. మెట్ల మార్గం ద్వారా సైకిల్‌పై ఈఫిల్ టవర్‌ను కేవలం 12 నిమిషాల్లో ఎక్కి, కొత్త రికార్డు సాధించారు. 686 మెట్ల ఉన్న ఈ ఈఫిల్ టవర్‌ను ఫాంట్‌నోయ్ 12 నిమిషాలు 30 సెకన్లలో ఎక్కారు, అది కూడా ఎక్కడా కాలు నేలకు తాకకుండా పూర్తి చేశారు. ఇదే కాకుండా, ఇలాంటి రికార్డు ప్రపంచంలో ఎక్కడా లేనిది. ఈ రికార్డుతో 2002లో హ్యూగ్స్ రిచర్డ్ నెలకొల్పిన పాత రికార్డు ధూళి పోయింది. ఆ రికార్డు ప్రకారం రిచర్డ్ ఈఫిల్ టవర్‌ను సైకిల్‌పై 19 నిమిషాల్లో ఎక్కినప్పటికీ, ఫాంట్‌నోయ్ దాన్ని 7 నిమిషాలు ముందుగానే పూర్తి చేసి కొత్త చరిత్రను సృష్టించారు. ఫాంట్‌నోయ్ తన తదుపరి లక్ష్యంగా దుబాయిలోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం బూర్జ్ ఖలీఫాను ఎక్కి కొత్త రికార్డు స్థాపించడం ఉందని తెలిపారు. ఈఫిల్ టవర్‌పై రికార్డు నెలకొల్పడం గురించి ఫాంట్‌నోయ్ మాట్లాడుతూ, "ఇది మూడు-నాలుగేళ్ల క్రితం చేయాలనుకున్నా, కొన్ని ప్రత్యేక కారణాల వల్ల ఆలస్యమైంది. ఒకవైపు %జూం×ణ%-19 మహమ్మారి ప్రపంచాన్ని సంకోచంలో పెట్టింది, మరోవైపు ఈఫిల్ టవర్ నిర్వహణ పనులు జరుపుతున్నాయి, అలాగే ఒలింపిక్స్ గేమ్స్ జరుగుతున్న కారణంగా కూడా ఆలస్యం తప్పలేదని" అన్నారు.

## కాబూల్‌పై పాక్ వైమానిక దాడులు..

అఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ భారీ పేలుళ్లతో దద్దరిల్లింది. పొరుగు దేశమైన పాకిస్థాన్‌కు చెందిన యుద్ధ విమానాలు నగరంలోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులకు పాల్పడినట్లు సంచలన కథనాలు వెలువడుతున్నాయి. ఈ దాడుల్లో ఉగ్రవాద సంస్థ తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) చీఫ్ నూర్ వలీ మెహసూద్ హతమైనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల్లో ఇది అత్యంత కీలక పరిణామంగా భావిస్తున్నారు. నిన్న రాత్రి కాబూల్ నగరంలోని సెంట్రల్, ఉత్తర జిల్లాల్లో వరుస పేలుళ్లు సంభవించాయని స్థానిక నివాసితులు తెలిపారు. గుర్తుతెలియని విమానాలు ఆకాశంలో చక్కర్లు కొట్టాయని, ఆ తర్వాత భీకర శబ్దాలతో బాంబులు పడ్డాయని వారు సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. ఈ దాడుల కారణంగా అనేక మంది పౌరుల నివాసాలు కూడా దెబ్బతిన్నట్లు సమాచారం. ఈ ఘటనతో నగర ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. మరోవైపు, కాబూల్‌లో పేలుళ్ల శబ్దాలు వినిపించిన మాట వాస్తవమేనని తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ అంగీకరించారు. అయితే, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అంతా ప్రశాంతంగానే ఉందని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని, ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు నివేదికలు అందలేదని పేర్కొన్నారు.

## విజయ్‌కు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ తీవ్ర హెచ్చరికలు జారీ



చెన్నై: తమిళగ వెట్రి కళగం అధినేత, ప్రముఖ నటుడు విజయ్‌కు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల 41 మంది మృతికి కారణమైన తొక్కిసలాట జరిగిన కరూర్ ప్రాంతానికి విజయ్ మళ్లీ వెళితే ఆయన ప్రాణాలకు ప్రమాదం తప్పదని సంచలన వ్యాఖ్యలుచేశారు. బాధితులను పరామర్శించేందుకు విజయ్ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు తమిళ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. తిరునల్వేలిలోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన నాగేంద్రన్, "విజయ్ ఇప్పుడు కరూర్ వెళితే ప్రజలనుంచి తీవ్రవ్యతిరేకత ఎదురవుతుంది. ఆయన ప్రాణాలకు భద్రతఉండదు. కరూర్ సభలో జరిగిన తొక్కిసలాటలో 41మంది నలిగిపోయి చనిపోయారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని విజయ్ ఇప్పటికే పోలీసుల రక్షణ కోరుతూ ఫిర్యాదు కూడా చేశారు" అని తెలిపారు. సెప్టెంబర్ 27నజరిగిన ఈదుర్ఘటన తర్వాత బాధితుల కుటుంబాలను పరామర్శించేం దుకు విజయ్ తన బృందం ద్వారా పోలీసుల అనుమతి కోరినట్లు వార్తలు వస్తున్నాయి.

## వలసదారుల గోడుపై గళం విప్పండి



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అవలంబిస్తున్న కఠిన విధానాలు వలసదా రులను ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నాయో పరిశీలించాలని పోప్ లియో బుధవారం బిషప్‌లకు సూచిం చారు. అమెరికాకు చెందిన కొందరు బిషప్‌లు వాటికన్ సిటీలో పోప్‌ను కలిశారు. పోప్ లియో కూడా అమెరికాకు చెందిన వారే. ట్రంప్ ప్రభుత్వం తమను దేశం నుంచి బలవంతంగా పంపేస్తుందేమోనని భయంగా ఉన్నదంటూ పలువురు వలసదారులు రాసిన లేఖలను బిషప్‌లు ఈ సందర్భంగా పోప్‌కు అందజేశారు. పోప్‌తో జరిగిన సమావేశానికి బిషప్‌లతో పాటు అమెరికా-మెక్సికో సరిహద్దుల నుంచి వచ్చిన సామాజిక కార్యకర్తలు కూడా హాజరయ్యారు. అమెరికాలో నివసించేందుకు చట్టపరమైన అనుమతిలేని ఓ కుటుంబం తమను బలవంతంగా పంపేస్తారేమోనన్న భయాన్ని వ్యక్తం చేస్తూ పోప్‌కు లేఖ రాసింది. 'మాపై జరుగుతున్న ఈ దాడులకు వ్యతిరేకం గా పోప్ బహిరంగంగా మాట్లాడాలని మేము కోరుకుంటున్నాము. మా పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారు' అంటూ ఆ కుటుంబం స్పానిష్ భాషలో లేఖ రాసింది. పోప్ లియోతో జరిగిన సమావేశం అనంతరం ఎల్ పాసో బిషప్ మార్క్ సైజ్ మాట్లాడుతూ వలసదారులకు సంబంధించిన అంశాలపై బిషప్ ఎంతో ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు. ఈ విషయంపై అమెరికా బిషప్‌ల సమావేశం గట్టిగా మాట్లాడాలని సూచించారని తెలిపారు. బిషప్‌లు గళం విప్పాలన్నది పోప్ కోరిక అని, దానిని నెరవేరుస్తామని అన్నారు. కాగా పోప్ సమావేశంపై వాటికన్ ఇప్పటి వరకూ స్పందించలేదు. ఫ్రాన్సిస్ మరణానంతరం పోప్‌గా మేలో లియో ఎన్నికయ్యారు. ఫ్రాన్సిస్ పోప్‌గా ఉన్నప్పుడు తరచుగా ట్రంప్ ప్రభుత్వంపై విమర్శలు సంధించేవారు. పలు వ్యాఖ్యలతో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసేవారు. అయితే పోప్ లియో మాత్రం ప్రారంభంలో ఆచితూచి వ్యవహరించారు.

## లాస్ ఏంజెలిస్ చరిత్రలోనే భారీ కార్చిచ్చు..

కాలిఫోర్నియాలోని పసిఫిక్ పాలిసేడ్స్‌లో జరిగిన విధ్వంసకరమైన కార్చిచ్చు వెనుక ఉద్దేశపూర్వక చర్య ఉందని అధికారులు నిర్ధారించారు. ఈ కేసులో 29 ఏళ్ల జొనాథన్ రిండర్‌నెక్ట్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ ఏడాది జనవరి 1న రిండర్‌నెక్ట్ పెట్టిన మంటలు త్వరలోనే అదుపు తప్పి, లాస్ ఏంజెలిస్ చరిత్రలోనే అత్యంత ఘోరమైన అగ్నిప్రమాదంగా మారింది. ఈ విషాదకర ఘటన వెనుక అసలు కారణం బయటపడటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ భయంకరమైన అగ్నిప్రమాదం తీవ్ర ప్రాణ నష్టానికి మరియు ఆస్తి నష్టానికి దారితీసింది. మంటల ధాటికి మొత్తం 12 మంది ప్రాణాలు కోల్పోయారు. నివాస గృహాలు, వ్యాపార సంస్థలతో సహా దాదాపు 6,800 కట్టడాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతమంతా బూడిద కుప్పలుగా మారి, ఆ విషాద దృశ్యాలు స్థానికులను కలచివేశాయి. ఈ విధ్వంసంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ఈ భారీ నష్టంతో అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి, వేల మంది తమ జీవనోపాధిని కోల్పోయారు. అధికారులు ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి మరియు బాధిత కుటుంబాలకు సహాయం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. అయితే, ఇంత పెద్ద మొత్తంలో జరిగిన నష్టం కాలిఫోర్నియా చరిత్రలోనే ఒక పెద్ద ఆర్థిక విపత్తుగా నిలిచింది. ప్రస్తుతం, అరెస్టు చేయబడిన జొనాథన్ రిండర్‌నెక్ట్‌పై అధికారులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా ఇంత పెద్ద విపత్తుకు కారణమైన రిండర్‌నెక్ట్‌కు కఠిన శిక్ష పడే అవకాశం ఉంది. ఈ కేసు విచారణకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే బయటపడతాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి కాలిఫోర్నియా ప్రభుత్వం అగ్నిమాపక భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని యోచిస్తోంది.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం.. చెట్లపొదల్లో కుప్పకూలిన విమానం



లక్నో: విజయవంతంగా టేకాఫ్ అయిన విమానం.. గాలిలో చక్కర్లు కొట్టకుండా.. చెట్ల పొదల్లో కుప్పకూలిపోయింది. ఈ షాకింగ్ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ జిల్లాలో ఈ రోజు మధ్యాహ్నం చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒక ప్రైవేట్ జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం కారణంగా కుప్పకూలింది. అదృష్టవశాత్తూ పైలట్లు, ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రైవేట్ జెట్ రన్‌వే నుండి టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే బ్యాలెన్స్ కోల్పోయి రన్‌వే పక్కన ఉన్న చెట్లపైకి దూసుకెళ్లింది. విమానం భాగాలు చెట్లలో చిక్కుకుపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానిక అధికారులు తెలిపారు. వెంటనే స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని రక్షణ చర్యలు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, జెట్‌లో ఇద్దరు పైలట్లు, ఇద్దరు ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. వారందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. విమానయాన శాఖ ఈ ఘటనపై వివరాలు సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## భారత్‌లో కుబేరుల అగ్రస్థానంలో ముకేశ్ అంబానీ..



న్యూఢిల్లీ: భారత దేశంలోని అత్యంత ధనవంతులపై ఫోర్బ్స్ విడుదల చేసిన తాజా జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ మరోసారి అగ్ర స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన వ్యాపారవేత్తగా ఆయన తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. అయితే, ప్రపంచఆర్థిక పరిస్థితుల ప్రభావంతో ఆయన మొత్తం సంపదలో స్వల్ప తగ్గుదల నమోదైంది. ప్రస్తుతం అంబానీ నికర సంపద 105 బిలియన్ డాలర్లుగా ఉంది, ఇది గత సంవత్స రంతో పోలిస్తే సుమారు 12శాతం తక్కువ. అయినప్పటికీ, భారతీయ కుబేరులలో ఆయన ముందంజ లో ఉన్నారు. రెండోస్థానంలో గౌతమ్ అదానీ నిలిచారు, వీరి సంపద 92 బిలియన్ డాలర్లుగా ఉంది. అంబానీతో పోలిస్తే అదానీ సంపద స్వల్ప వ్యత్యాసంలో ఉండటం, దేశంలో వ్యాపార సామ్రాజ్యాల మధ్య పెరుగుతున్న పోటీని సూచిస్తోంది. ఈ తాజా ర్యాంకింగ్‌లు దేశీయంగా వ్యాపార వాతావరణం లో మార్పులు మరియు వివిధ రంగాల వృద్ధిని ప్రతి బింబిస్తున్నాయి. గత సంవత్సరంలో ఎదురైన సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ ఇద్దరు దిగ్గజాలు తమ అగ్ర స్థానాలను నిలబెట్టుకోగలిగారు. ఈ అగ్రశ్రేణి జాబితాలో మహిళా పారిశ్రామికవేత్తల ప్రాతినిధ్యం కూడా బలంగా ఉంది. ఓపీ జిందాల్ గ్రూప్‌కు చెందిన సావిత్రి జిందాల్ తదుపరి స్థానాల్లో నిలిచి, దేశీయ వ్యాపార రంగంలో మహిళల ప్రాధాన్యతను చాటారు.




# బిజినెస్



## నష్టాల నుంచి లాభాల్లోకి స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలను అధిగమించి.. లాభాల్లోకి దూసుకెళ్లాయి. అన్నిరంగాల్లో కొనుగోళ్లు జరిగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,900 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,667.68 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,247.73 పాయింట్లను తాకింది. చివరకు 398.45 పాయింట్ల లాభంతో 82,172.10 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం నిఫ్టీ 135.65 పాయింట్లు పెరిగి 25,181.80 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.75శాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడినవి హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లాభపడ్డాయి. టాటా కన్స్యూమర్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, టైటాన్ కంపెనీ, భారతి ఎయిర్‌టెల్ నష్టపోయాయి. సీఈవో రాజీనామాతో ఓస్వాల్ ఆగ్రో మిల్స్ షేర్లు 3శాతం పడిపోయాయి. 1.2 మిలియన్ షేర్ల బ్లాక్ డీల్‌తో టాటా స్టీల్ షేర్లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. రూ.144 కోట్ల విజేత ప్రాజెక్ట్‌తో గరుడ కన్స్ట్రక్షన్ షేర్లు 5శాతం పెరిగాయి. రూ.303 కోట్ల విలువైన ఎగుమతి ఆర్డర్‌లతో హెచ్‌ఎఫ్‌సీఎల్ షేర్లు. రూ.290 కోట్ల ఈపీసీ ప్రాజెక్ట్‌ను దక్కించుకోవడంతో జీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ షేర్లు 3.5శాతం వృద్ధిని నమోదు చేశాయి. క్యూ2 ఆదాయం 6.5శాతం పెరిగినప్పటికీ సెంకో గోల్డ్ షేర్లు 4శాతం పతనం కాగా.. ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ షేర్లు 4శాతం పెరిగాయి. హిందుస్తాన్ కాపర్, టాటా స్టీల్, ఎటర్నల్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఉషా మార్టిన్, ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి 120 కి పైగా స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి. ఇక రూపాయి ప్రతికూలంగా ట్రేడవుతున్నది. ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి చేరింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 4 పైసలు తగ్గి 88.79 వద్ద ముగిసింది.

## జాన్సన్ అండ్ జాన్సన్‌కు రూ. 8,582 కోట్ల భారీ జరిమానా



15 ఏళ్ల నాటి కేసులో బేబీ పౌడర్లను తయారు చేసే జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి లాస్ ఏంజెలెస్ జ్యూరీ భారీ జరిమానా విధించింది. కంపెనీ తయారు చేసిన బేబీ పౌడర్ ఉత్పత్తులను వాడిన కారణంగా క్యాన్సర్ వస్తున్నట్టు నిర్ధారణ అయ్యిందని, దానివల్ల మెసోథెలియోమా వ్యాధికి గురై మరణించిన ఓ మహిళ కుటుంబానికి ఇచ్చిన తీర్పులో 966 మిలియన్ డాలర్లు (8,582 కోట్ల రూపాయలు) పరిహారంగా చెల్లించాలని జ్యూరీ తీర్పు వెలువరించింది. కాలిఫోర్నియాకు చెందిన మే మూర్ అనే మహిళ 2021లో క్యాన్సర్‌తో మరణించింది. కంపెనీకి చెందిన బేబీ పౌడర్‌ను జీవితాంతం వాడటం వల్లే తనకు క్యాన్సర్ వచ్చిందని సదరు మహిళ కుటుంబం ఆరోపించింది. మొత్తం జరిమానాలో 16 మిలియన్ డాలర్లను పరిహారంగానూ, కంపెనీ చర్యలకు వ్యతిరేకంగా బలమైన సందేశం పంపేందుకు కంపెనీపై 950 మిలియన్ డాలర్ల శిక్షాత్మక నష్ట పరిహారాన్ని జ్యూరీ విధించింది. దీంతో ఇలాంటి కేసులో ఇప్పటివరకు విధించిన అతిపెద్ద జరిమానాల్లో ఇదొకటి. అయితే, ఈ తీర్పును జాన్సన్ అండ్ జాన్సన్ విభేదిస్తోంది. ఈ నిర్ణయం అన్యాయమని, అత్యంత కఠినంగా ఇచ్చిన ఈ తీర్పుపై అప్పీలుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్టు కంపెనీ తెలిపింది.

## మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని సంకేతమిచ్చిన టీసీఎస్

దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రానున్న త్రైమాసికంలో మరిన్ని లేఆఫ్‌లు ఉంటాయని సంకేతాలిచ్చింది. గురువారం కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా ఉద్యోగుల తొలగింపుపై స్పష్టత ఇచ్చింది. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో సుమారు 6 వేల మందిని మాత్రమే తొలగించామని వివరణ ఇచ్చింది. సీనియర్, మిడిల్ మేనేజ్‌మెంట్ స్థాయి లలో మాత్రమే ఈ తొలగింపు జరిగినట్టు కంపెనీ ప్రతినిధి తెలిపారు. అయితే, ఐటీ ఉద్యోగుల సంఘం నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనెట్(నైట్స్) ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం నుంచి రెండో త్రైమసికం మధ్య కంపెనీ మొత్తం 19,755 మందిని తొలగించినట్టు వెల్లడించింది. ఉద్యోగుల తొలగింపులకు అనేక అంశాలు కారణమని కంపెనీ చెబుతోంది. మరింత చురు కైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సంస్థగా మారాలనే లక్ష్యం కోసం ఈ నిర్ణయం తీసుకుంటు న్నట్టు తెలిపింది.. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు (ఏఐ)లో కంపెనీకి కొత్త స్కిల్స్ ఉన్న ఉద్యోగులు అవసరం. ఇప్పటికే ఉన్న కొన్ని ఉద్యోగాలు రానున్న రోజుల్లో అవసరం ఉండవు. కొన్ని ఉద్యోగాలకు ఎక్కువ మంది ఉన్నారు. కాబట్టి, సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని లేఆఫ్స్ విషయంలో నిర్ణయం తీసుకుంటామని టీసీఎస్ పేర్కొంది.



## చరిత్ర సృష్టించిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా..



ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓలో చరిత్ర సృష్టించింది. గురువారం ముగిసిన ఐపీఓలో కంపెనీకి రూ. 4 లక్షల కోట్లకు పైగా బిడ్లను అందుకున్న తొలి భారతీయ కంపెనీగా నిలిచింది. ఇది దేశ చరిత్రలోనే ఏ ఐపీఓకైనా ఇప్పటివరకు అత్యధికం. ఈ స్థాయి డిమాండ్ ప్రధానంగా క్యూఐబీ(క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు) అయిన బడా ఇన్వెస్టర్ల ఇన్వెస్టర్ల విశ్వాసం కారణంగానే మొత్తం బిడ్‌లను అందుకోవడంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా రికార్డు నమోదు చేసింది. బీఎస్ఈ డేటా ప్రకారం, అక్టోబర్ 7న మొదలైన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐపీఓ ప్రక్రియలో 65.06 లక్షలకు పైగా దరఖాస్తులను అందుకుంది. బిడ్డింగ్ మొత్తంలో సంస్థాగత బిడ్డర్ల నుంచి 166.51 రెట్ల దరఖాస్తులు రావడం నుంచి వచ్చింది. క్యూఐబీల్లో బ్యాంకులు, బీమా కంపెనీలు, మ్యూచువల్ ఫండ్‌లు, విదేశీ పెట్టుబడిదారులు ఉన్నారు. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ దేశంలో ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల మార్కెట్‌లో విస్తృతమైన వ్యాపార సామర్థ్యాన్ని కలిగి ఉంది. దీంతో భవిష్యత్తులో కంపెనీ మరింత విస్తరించనుందని, లాభాలు తెచ్చిపెడుతుందని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే షేర్లను బుక్ చేసుకోవడానికి సిద్ధపడ్డారు.

## తండ్రి స్ఫూర్తితో క్రికెటర్‌గా.. వరల్డ్ కప్‌లో టీమిండియా ఫినిషర్‌గా



స్వదేశంలో జరుగుతున్న మహిళల వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టు వరుసగా రెండు విజయాలు నమోదు చైసింది. ఉత్కంఠగా సాగిన మూడో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడింది. పాక్‌పై, సఫారీలపై టాపార్డర్ చితక్కొట్టలేదు. మిడిలార్డర్ బ్యాటర్లు దంచేయలేదు. అయినా సరే హర్మన్‌ప్రీత్ కౌర్ సేన పోరాడగలిగే స్కోర్లతో సాధించడానికి కారణం రిచా ఘోష్ . కొంతకాలంగా భారత జట్టు విజయాల్లో కీలకమవుతున్న రిచా ప్రపంచకప్‌లో విధ్వంసక ఆటతో విరుచుకుపడుతోంది. విశాఖపట్టణంలో దక్షిణాఫ్రికా బౌలర్లను ఊచకోత కోస్తూ టీమిండియాకు భారీ స్కోర్ అందించిన రిచా.. వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించింది. అత్యంత వేగంగా వెయ్యి పరుగుల క్లబ్‌లో చేరిన భారత మొదటి మహిళ క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఎనిమిదో స్థానంలో ఆడుతూ.. 94 రన్స్‌తో మరో రికార్డు తన పేరిట రాసుకుందీ యంగ్‌స్టర్. దూకుడే మంత్రగా భారత జట్టు హ్యాట్రిక్ విజయాల్లో కీలమైన రిచా గురించి ఆసక్తికర విషయాలివి. బౌలర్ల పాలిట విలన్‌గా మారిన రిచా ఘోష్ క్రికెటర్ అవ్వాలనుకోవడానికి కారణం ఆమె తండ్రి మనబేంద్ర. ఆయన ఒక క్రికెటర్ ఆ తర్వాత అంపైర్‌గానూ సేవలందించారు. తండ్రి క్లబ్ మ్యాచ్‌లు ఆడడం చూసినన రిచా నాలుగేళ్ల వయసులోనే ఆటపై ఇష్టం పెంచుకుంది. పెద్దయ్యాక నాన్నలా క్రికెటర్ అవ్వాలనుకుంది. కూతురి ఆసక్తిని గమనించి తొలి గురువుగా మారారు మనబేంద్ర. సిలిగురిలోని భగత్ అనే క్రికెట్ క్లబ్‌లో రిచాను చేర్పించిన ఆయన.. అక్కడ అబ్బాయిలతో కలిసి క్రికెట్ ఆడించేవారు. ఫాస్ట్ బౌలర్లకు ఏమాత్రం అదరకుండా.. వాళ్లను సమర్ధంగా ఎదుర్కోవడం అలవర్చుకున్న రిచా.. హిట్టింగ్ మీద దృష్టి సారించింది. తన దూకుడైన ఆటకు తోడూ వికెట్ కీపింగ్‌లో రాణించడం ద్వారా సెలెక్టర్ల దృష్టిలో పడింది. అలా.. పద్నాలుగేళ్లకు బెంగాల్ సీనియర్ టీమ్‌లోకి వచ్చింది. 2017లో దేశవాళీలో అరంగేట్రం చేసిన రిచా ఆ తర్వాతి రెండేళ్లకే అంతర్జాతీయ టీ20ల్లోకి దూసుకొచ్చింది. ఆ తర్వాత టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లోనూ చోటు దక్కించుకుందీ రన్ మెషీన్. కరోనా సమయంలో రూ.1లక్ష విరాళంగా ప్రకటించి తన సేవాగుణాన్ని చాటుకుందీ యువబ్యాటర్.

## భారత్ 1-1 సింగపూర్



2027 ఏఎఫ్‌సీ ఆసియా కప్ అర్హత టోర్నమెంట్‌లో భారత్ మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఆదివారం సింగపూర్ నేషనల్ స్టేడియంలో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో భారత్ విలువైన ఓ పాయింట్ దక్కించుకుంది. సింగపూర్, భారత్ మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. ప్రథమార్ధం ఆరంభంలోనే రెడ్ కార్డ్‌తో సందేశ్ జింఘాన్ సేవలను కోల్పోయిన భారత్.. అదనపు సమయంలో సింగపూర్‌కు గోల్ కోల్పోయింది. 1-0తో సింగపూర్ ముందంజ వేయగా.. భారత్ ఆశలు ఆవిరైనట్టే కనిపించాయి. కానీ 90వ నిమిషంలో రహీమ్ ఆలీ మెరుపు గోల్ సాధించి స్కోరు సమం చేశాడు. అంతర్జాతీయ కెరీర్‌లో రహీమ్ అలీకి ఇదే తొలి గోల్. అదనపు సమయంలోనూ ఇరు జట్లు గోల్ కోసం పోటీపడినా మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇరు జట్లు చెరో పాయింట్ పంచుకున్నాయి. గ్రూప్-సిలో ఇప్పటివరకు మూడు మ్యాచులు ఆడిన భారత్ ఓ ఓటమి సహా రెండు మ్యాచులను డ్రా చేసుకుంది.

## యువ షట్లర్ల చరిత్ర



భారత బ్యాడ్మింటన్‌లో సీనియర్ షట్లర్లు నిరాశపరిస్తున్నా.. యువ షట్లర్లు సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రపంచ జూనియర్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో చారిత్రక మెడల్‌ను ఖాయం చేశారు. గువహటిలోని నేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో గురువారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో భారత జట్టు దక్షిణ కొరియాపై మెరుపు విజయం సాధించింది. ఆతిథ్య భారత్ 44-45, 45-30, 45-33తో దక్షిణ కొరియాపై గెలుపొందింది. ఆఖరు పాయింట్ వరకు ఉత్కంఠగా సాగిన తొలి సెట్‌ను 44-45తో చేజార్చుకున్న టీమ్ ఇండియా.. ఆ తర్వాత వరుస సెట్లలో పుంజుకుంది. సెమీఫైనల్లోకి ప్రవేశించిన భారత్.. కనీసం కాంస్య పతకం ఖాయం చేసుకుంది. నేడు సెమీఫైనల్లో ఆసియా అండర్-19 చాంపియన్స్ ఇండోనేషియాతో తలపడనుంది. చైనీస్ తైపీపై 45-35, 45-35తో విజయం సాధించి ఇండోనేషియా సెమీఫైనల్‌కు చేరుకుంది. భారత జట్టులో భార్గవ్ రామ్, విశ్వ తేజ, వెన్నెల, రెషిక, ఉన్నతి రాణించారు.

## క్లీన్ స్వీప్‌పై టీమిండియా కన్ను..

వెస్టిండీస్‌తో శుక్రవారం నుంచి జరిగే రెండో, చివరి టెస్టుకు ఆతిథ్య టీమిండియా సమరోత్సాహంతో సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో భారత్ బరిలోకి దిగుతోంది. ఇక తొలి టెస్టులో ఇన్నింగ్స్ తేడాతో ఘోర పరాజయం చవి చూసిన వెస్టిండీస్‌కు ఈ మ్యాచ్ చావోరేవోగా తయారైంది. సిరీస్‌ను సమం చేయాలంటే ఈ మ్యాచ్‌లో గెలవడం తప్పించి జట్టు ముందు మరో మార్గం లేకుండా పోయింది. తొలి టెస్టులో బ్యాటింగ్ వైఫల్యం విండీస్‌ను వెంటాడింది.

ఇక టీమిండియా ఇటు బ్యాటింగ్, అటు బౌలింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేసి ఇన్నింగ్స్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఓపెనర్ కెఎల్ రాహుల్, వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాలు శతకాలతో కదంతొక్కారు. దీంతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆరంభ టెస్టులో శుభ్‌మన్ సేన చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు రాహుల్, యశస్వి జైస్వాల్‌లు శుభారంభం అందించేందుకు సిద్ధమయ్యారు. రాహుల్ ఇప్పటికే సెంచరీతో ఆకట్టుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా తొలి టెస్టులో అర్ధ సెంచరీ సాధించాడు.



ఈసారి మరింత మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. అయితే యువ ఆటగాడు సాయి సుదర్శన్ తొలి ఇన్నింగ్స్‌లో నిరాశ పరిచాడు. అతను సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఈసారి మాత్రం సత్తా చాటాలనే లక్షంతో సిద్ధమయ్యాడు. రాహుల్ ఫామ్‌లో ఉండడం టీమిండియాకు ఊరటనిచ్చే అంశంగా చెప్పాలి.

# ఆట

## భారత్ జోరుకు సౌతాఫ్రికా బ్రేక్

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో వరుసగా రెండు విజయాలతో జోరు మీద ఉన్న టీమిండియాకు షాక్.. టోర్నీలో తొలి పరాజయాన్ని చవిచూసింది. విశాఖపట్నంలో గురువారం జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో 3 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. గత మ్యాచ్‌ల్లో శ్రీలంక, పాకిస్తాన్‌లపై గెలిచిన భారత జట్టు సౌతాఫ్రికాపై తడబడింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ దిగగా 49.5 ఓవర్లలో 251 పరుగులు చేసి ఆలౌటైంది. మిగతా బ్యాటర్లు నిరాశపర్చిన వేళ రిచా ఘోష్(94) ఒంటరి పోరాటం చేసి జట్టుకు మంచి స్కోరు అందించింది. అయితే, 252 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోవడంలో భారత జట్టు విఫలమైంది. దీంతో రిచా ఘోష్ శ్రమకు ఫలితం లేకుండా పోయింది. ఛేదనలో నడినె డె క్లెర్క్(84 నాటౌట్), కెప్టెన్ వొల్వార్ట్(70)లకుతోడు ట్రైయోన(49) రాణించడంతో సౌతాఫ్రికా మరో 7 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. భారత్ ఇన్నింగ్స్‌లో రిచా ఘోష్ ఆటే హైలెట్. ఆమె ఆట గురించి ఎంత పొగిడినా తక్కువే. రిచా విఫలమైతే భారత్ పరిస్థితి మరోలా ఉండేది. ఎందుకంటే మిగతా బ్యాటర్లు దారుణంగా నిరాశపరిచారు. మొదట ఓపెనర్లు ప్రతీక(37), స్మృతి మంధాన(23) జట్టుకు మంచి ఆరంభమే అందించారు. కానీ, భారీ ఇన్నింగ్స్‌గా మల్చడంలో విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత్ వరుసగా వికెట్లు కోల్పోయింది. హర్లీన్ డియోల్(13), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(9), రోడ్రిగ్స్(0), దీప్తి శర్మ(4)విఫలమవడంతో 102 పరుగులకే 6 వికెట్లు పడ్డాయి. దీంతో భారత్ పీకల్లోతు కష్టాల్లో పడి 150 పరుగుల కూడా చేస్తుందా? అన్న అనుమానాలు కలిగాయి. ఈ సమయంలో రిచా ఘోష్ నేనున్నాంటూ జట్టును ఆదుకుంది. సౌతాఫ్రికా బౌలర్లను చూసి బెదరలేదు. వారిపై ఎదురుదాడికి దిగి మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. ఆమె ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. అసాధారణ ఇన్నింగ్స్ ఆడిన రిచా 77 బంతుల్లో 94 పరుగులు చేసి తృటిలో సెంచరీ చేజార్చుకుంది. రిచా పోరాటంతో భారత్ 251 పరుగులు చేయగలిగింది. ఆమెకు స్నేహ్ రాణా(33) చక్కటి సహకారం అందించింది. సౌతాఫ్రికా గెలుపులో కెప్టెన్ వొల్వార్ట్(70), నడినె డె క్లెర్క్(84 నాటౌట్) కీలక పాత్ర పోషించారు.



# చక్కని ఆరోగ్యం

## సోంపు... లాభాల్లో రాజీ లేదు

చాలా మంది భోజనం తర్వాత సోంపు గింజలను తింటుంటారు. ఇలా తినడం వల్ల జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. అలాగే పెళ్లిళ్లు, శుభకార్యాల్లో అన్ని రకాల ఆహార పదార్థాలతో పాటు దీన్ని తప్పనిసరిగా పెడతారు. హెూటల్స్‌లోనూ భోజనం చివర్లో ప్రత్యేకంగా అందిస్తారు. ఆహారం బాగా జీర్ణమవుతుందనేది ఇందుకు కారణం..భోజనం తర్వాత భోజనం తిన్న తర్వాత నోట్లో కాసిన్ని సోంపు గింజలు వేసుకుంటే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. లవంగాలలో యూజినాల్ అనే రసాయనం ఉంటుంది. ఇది క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంటుంది. లవంగాలు దంతాలు, చిగుళ్ళకు కూడా ఉపయోగపడతాయి. అందువల్ల మీరు భోజనం తర్వాత లవంగాలను కూడా తినవచ్చు. భోజనం తర్వాత పుదీనా ఆకులను తినవచ్చు. పుదీనా ఆకులు నోటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రాత్రి భోజనం తర్వాత 2-3 పుదీనా ఆకులను నోటిలో ఉంచుకోవడం వల్ల దుర్వాసన తొలగిపోతుంది. అయితే ఆమ్లత్వంతో బాధపడేవారు నిపుణుడిని సంప్రదించకుండా పుదీనా ఆకులను తినకూడదు. సోంపు గింజలుమీరు భోజనం తర్వాత జీలకర్ర, మెంతులు కూడా తినవచ్చు. భోజనం తర్వాత జీలకర్ర, మెంతులు కలిపి తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని, ఉబ్బరం, గ్యాస్ తగ్గుతుందని తద్వారా బరువు నియంత్రణలో సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. చాలా మంది సోంపు గింజలు తినడానికి ఇష్టపడతారు. కొంతమంది రాత్రంతా వీటిని నీటిలో నానబెట్టి ఉదయం ఈ నీటిని తాగుతుంటారు. భోజనం తర్వాత కొత్తిమీర నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి ఆమ్లత్వం తగ్గుతుంది. అలాగే శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు జీర్ణక్రియను సజావుగా చేయడంలో, ఉబ్బరం తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి.



సోంపుతో పాటు ఇతర ఆహారాలను కూడా తినవచ్చు. ఆహారం రుచిని పెంచే సుగంధ ద్రవ్యం గ్రీన్ కార్డమమ్ (యాలకులు). ఇది నోటి దుర్వాసనను తొలగించడమే కాకుండా కడుపులోని ఎంజైమ్‌లను కూడా సక్రియం చేస్తుంది.

## ఇది పండు కాదు అమృతం..



చౌకగా లభించే.. పోషకాలు అధికంగా ఉండే.. పండ్లలో జామ ముందు వరుసలో ఉంటుంది. ఈ పండులో విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉండటమే కాకుండా ఇది యాంటీ ఆక్సిడెంట్లకు 'పవర్‌హౌస్' కూడా ప్రసిద్ధి. సరైన సమయంలో, సరైన మార్గంలో మీ రోజువారీ ఆహారంలో జామను చేర్చుకోవడం వల్ల అనేక వ్యాధుల.. చౌకైన, సులభంగా లభించే, పోషకాలు అధికంగా లభించే పండ్లలో జామ ముందు వరుసలో ఉంటుంది. ఈ పండులో విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉండటమే కాకుండా ఇది యాంటీఆక్సిడెంట్లకు 'పవర్‌హౌస్' కూడా ప్రసిద్ధి. సరైన సమయంలో, సరైన మార్గంలో మీ రోజువారీ ఆహారంలో జామను చేర్చుకోవడం వల్ల అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. వ్యాధి నిరోధకత కూడా లభిస్తుంది. జామకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, లైకోపీన్, పొటాషియం, ఫైబర్ వంటి అనేక ఇతర ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ మూలకాలు వివిధ ముఖ్యమైన శరీర విధులు సజావుగా సాగడానికి సహాయపడతాయి. అయితే జామకాయ తినడానికి సరైన సమయం ఏది? అనే ప్రశ్నపై ఆధారపడి ఉంటుంది. నిజానికి, జామ పండ్లు తినే సమయం శరీర అవసరాలు, జీర్ణ సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. ఉదయం బ్రేక్ పాస్ట్ తర్వాత లేదా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య జామపండ్లు తినడం చాలా మంచిది. ఈ సమయంలో జామపండ్లు తినడం వల్ల శరీరంలో శక్తి ఉత్పత్తి అవుతుంది. జామపండులోని ఫైబర్, సహజ చక్కెరలు రోజంతా అవసరమైన శక్తినిస్తాయి. దీనితో పాటు జీర్ణ ప్రక్రియ మెరుగుపడుతుంది. ఇది కడుపుని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియను పెంచడంలో పాత్ర పోషిస్తుంది. జామపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడానికి సహాయపడుతుంది. భోజనానికి ముందు జామపండు తినడం వల్ల అతిగా తినడం నివారించవచ్చు. బరువు నియంత్రణలో కూడా ఇది చాలా సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజూ మధ్యాహ్నం ఒక జామపండు తినడం వల్ల ఒంట్లో షుగర్ లెవెల్స్ స్థిరంగా ఉంటాయి. ఇందులో ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. జామ పండ్లు తొక్క, గింజలలో అత్యధిక యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి.

## ఈ ఒక్కటి తాగితే చాలు.. కళ్లుచెదిరే బెనిఫిట్స్..


అల్లంను ఆయుర్వేదంలో అనాదిగా ఒక ముఖ్యమైన ఔషధంగా ఉపయోగిస్తున్నారు. అల్లం వేరులో ఉండే జింజెరాల్ అనే శక్తివంతమైన సమ్మేళనం మన శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఉదయం ఒక కప్పు అల్లం టీ తాగితే జీర్ణ సమస్యలు నుంచి బరువు తగ్గడం వరకు ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మీకు తెలుసా.. మనం రోజు తాగే అల్లం టీ మామూలు టీ కాదు.. ఇది ఒక సూపర్ పవర్ డ్రింక్ అని చెప్పొచ్చు. ఆయుర్వేదం దీనిని ఔషధంగా వాడింది అంటే దాని పవర్ ఏంటో అర్థం చేసుకోవచ్చు.



ఉదయం ఒక కప్పు అల్లం టీ తాగితే రోజంతా ఎనర్జీగా ఉంటారు. అల్లం టీ కడుపు సమస్యలకు దివ్యౌషధం లాంటిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గ్యాస్, అసిడిటీని తగ్గిస్తుంది. భోజనం తర్వాత తాగితే జీర్ణం బాగా అవుతుంది. మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. కడుపుకి ఇది చాలా రిలాక్సింగ్‌గా పనిచేస్తుంది. మీరు బరువు తగ్గాలని అనుకుంటున్నారా? అయితే అల్లం టీని ట్రై చేయండి. ఇది మీ మెటబాలిజంను పెంచుతుంది. అంటే మీ శరీరం కేలరీలను వేగంగా కరిగిస్తుంది. దీనివల్ల కొవ్వు పేరుకుపోవడం తగ్గి, బరువు తగ్గడం ఈజీ అవుతుంది. అల్లం టీలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలో నొప్పి, మంటను తగ్గిస్తాయి. కండరాల నొప్పి, కీళ్ల నొప్పి ఉన్నవారికి ఇది చాలా మంచిది. అంతేకాదు పీరియడ్స్ నొప్పి నుంచి కూడా ఇది ఉపశమనం ఇస్తుంది. ఇది ఒక నేచురల్ పెయిన్ కిల్లర్ లా పనిచేస్తుంది. ప్రయాణించేటప్పుడు వాంతులు లేదా వికారం సమస్య ఉందా? లేక గర్భిణీ స్త్రీలలో కనిపించే మార్నింగ్ సిక్నెస్ అయినా సరే, అల్లం టీ తాగితే వెంటనే ఉపశమనం దొరుకుతుంది. వికారం సమయంలో అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు అద్భుతంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అల్లం టీలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు మీ రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుతాయి. ఇది జలుబు, దగ్గు, జ్వరం వంటి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది.

## రోజుకు 2 అరటిపండ్లు తింటే..

ప్రతిరోజూ రెండు అరటిపండ్లు తినడం వల్ల ఆరోగ్యంలో అనేక సానుకూల మార్పులు వస్తాయి. అరటిపండ్లు శక్తి, ఫైబర్, పొటాషియంకు అద్భుతమైన మూలం. కాబట్టి మీరు ప్రతిరోజూ రెండు అరటిపండ్లు తింటే మీరు ఖచ్చితంగా ఈ 6 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. ప్రతిరోజూ మన ఆహారంలో పండ్లు చేర్చుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. అలాంటి పోషకాల గనిలో ముఖ్యమైనది అరటిపండు. మీరు రోజుకు కేవలం రెండు అరటిపండ్లు తినడం మొదలుపెడితే.. మీ ఆరోగ్యంలో సానుకూలమైన, అద్భుతమైన మార్పులను గమనించవచ్చు. అరటిపండులో ఉండే అద్భుతమైన పోషకాలు మీ శరీరానికి ఎలా మేలు చేస్తాయో తెలుసుకుందాం. అరటిపండ్లు సహజమైన చక్కెరలు, ఫైబర్ యొక్క గొప్ప మిశ్రమం. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అందుకే జిమ్‌కి వెళ్లేవారు, అథ్లెట్లు వ్యాయామానికి ముందు, తర్వాత అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు. దీనివల్ల కండరాలకు శక్తి అంది. త్వరగా అలసట రాకుండా ఉంటుంది. అరటిపండ్లు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. వీటిలోని డైటరీ ఫైబర్ ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. అంతేకాక వీటిలో ఉండే ప్రీబయోటిక్స్ ప్రేగులలో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. మలబద్ధకం సమస్య ఉన్నవారికి అరటిపండ్లు తినడం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది.



అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా అవసరమైన ఖనిజం. పొటాషియం శరీరంలో సోడియం ప్రభావాన్ని సమతుల్యం చేస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజుకు రెండు అరటిపండ్లు తినడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.


## ఆరోగ్యానికి ఎంత మంచిదో.. అంతే డేంజర్!

సీతాఫలం రుచికరమైన పండు. దీనిని హిందీ, తెలుగులో సీతాఫల్ లేదా శరీఫా అని కూడా పిలుస్తారు. ఈ పండులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షించి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, గుండె, కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తోడ్పడతాయి. అయితే, ఈ పండును అతిగా తినడం లేదా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం కావచ్చు. కాబట్టి, సీతాఫలం ఎవరు తినకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. సీతాఫలంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. కానీ అతిగా తింటే జీర్ణ సమస్యలు, వాంతులు వచ్చే అవకాశం ఉంది. విత్తనాలు విషపూరితం. సీతాఫలం పండు ఆరోగ్యానికి చాలా మంచిది. అయినా, కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు, లేదా దీన్ని అతిగా తీసుకునేవారు జాగ్రత్తగా ఉండాలి. సీతాఫలం తీసుకోవడం ఎవరికి ప్రమాదకరమో, దీని దుష్ప్రభావాలు ఏమిటో చూద్దాం. అలెర్జీ సమస్యలు ఉన్నవారు: కొంతమందికి సీతాఫలం తిన్న తరువాత దురద, దద్దుర్లు, చికాకు లాంటి అలెర్జీ సమస్యలు రావచ్చు. అలాంటి లక్షణాలు కనిపిస్తే ఈ పండు తినడం మానుకోవాలి. జీర్ణ సమస్యలు ఉన్నవారు: సీతాఫలంలో పీచు (ఫైబర్) శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని అతిగా తీసుకుంటే, జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. కడుపు ఉబ్బరం, కడుపునొప్పి, బిగుతుగా అనిపించడం, విరేచనాలు లాంటి సమస్యలు రావచ్చు. విషపూరిత విత్తనాలు: సీతాఫలం పండు ఆరోగ్యకరమే. కానీ, దీని విత్తనాలు విషపూరితం కావచ్చు.



## బాగా పాలిష్ పెట్టిన బియ్యంతో తీవ్రమైన వ్యాధి.. జాగ్రత్త!

మనం పాలిష్ చేసిన బియ్యంతో వండిన అన్నాన్ని తింటున్నాం. ఇక అసలే బియ్యం పాలిష్ చేసి ఉంటే దానిని మరింత గట్టిగా పిసికి పిసికి నీళ్లతో కడుగుతున్నాము. దీంతో బియ్యంలో ఉండే థయామిన్ పోతుంది. దీనివల్ల విటమిన్ బి1 లోపం వస్తుంది. ఇది తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా ఇది బెరిబెరి వ్యాధి రావడానికి కారణమవుతుంది. బెరిబెరి అనేది విటమిన్ బి1 లోపం వల్ల వచ్చే ఒక తీవ్ర మైన ఆరోగ్య సమస్య. ఇది మన శరీరంలోని గుండెను మరియు నాడీ వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. ఇందులో తడి బెరిబెరి, పొడి బెరిబెరి అని రెండు రకాలు ఉంటాయి. ముఖ్యంగా తడి బెరిబెరి గుండె మరియు రక్త ప్రసరణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. తీవ్రమైన సమయాలలో ఇది గుండె ఆగిపోవడానికి కూడా కారణమవుతుంది. గుండె పనితీరులో మార్పులు, శ్వాస ఆడక పోవడం వంటి లక్షణాలు ప్రధానంగా దీనితో కనిపిస్తాయి. ఇక పొడి బెరిబెరి శరీరంలోని నరాలను, కండరాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కండరాల బలహీనత, నరాల నష్టం, నడకలో ఇబ్బంది, స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చేతులు, కాళ్ళల్లో తిమ్మిర్లు రావడంతో పాటు నడకలో ఇబ్బంది, మానసిక గందరగోళం, మాటలు తడబడడం వంటి లక్షణాలు పొడి బెరిబెరి వ్యాధిలో కనిపిస్తాయి. అసలు ఈ తడి బెరిబెరి, పొడి బెరిబెరి ఎందువల్ల వస్తాయి? కారణాలు ఏమిటి.. అంటే ముఖ్యంగా శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల, దయా అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. అంతేకాదు ఎక్కువగా ఆల్కహాల్ తీసుకునే వారిలోనూ ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. ఇవి మాత్రమే కాకుండా థయామిన్ తీసుకోలేని జన్యుపరమైన సమస్యలు శరీరానికి ఉంటే కూడా ఈ వ్యాధి వస్తుంది. పాలిచ్చే తల్లులకు ఆహారంలో థయామిన్ లోపం ఉండడం వల్ల శిశువులకు ఆ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది.



# సినిమా

## శ్రీచిదంబరం టీజర్ ఎలా ఉందంటే?





వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'శ్రీ చిదంబరం'. వినయ్ రత్నం దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీకి.. చింతా వరలక్ష్మీ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా 'శ్రీ చిదంబరం' నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హీరో సత్యదేవ్, దర్శకులు వశిష్ట, వెంకటేష్ మహా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టీజర్ విషయానికి వస్తే.. ఓ అందమైన ప్రేమ కథ, వింటేజ్ విలేజ్ డ్రామాను ఎంతో అందంగా చూపించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఇందులో హీరోకి ఉన్న అసలు పేరు కాకుండా.. ఊరంతా కూడా చిదంబరం అని పిలుస్తుంటారు.. మరి అలా ఎందుకు పిలుస్తారు? అసలు హీరో ఎప్పుడూ కూడా కళ్లద్దాలు ఎందుకు పెట్టుకుని ఉంటాడు? అలా చేయడానికి గల కారణం ఏంటి? అనే ఇలాంటి ఎన్నో ఆసక్తికరమైన ప్రశ్నలు తలెత్తేలా, సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. ప్రజెంట్ ఈ టీజర్ అందరిని ఆకట్టుకుంటోంది.

## పూజా రెమ్యూనరేషన్ తెలిస్తే బిత్తరపోవాల్సిందే ?



టాలీవుడ్ ఇండస్ట్రీలో పూజా హెగ్డేకు ఉన్న క్రేజ్ అంతా కాదు. అప్పట్లో ఈ పొడుగు కాళ్ళ సుందరి స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. కానీ ఇప్పుడు ఆమెకు పెద్దగా అవకాశాలు రావడం లేదు. ఆచార్య సినిమా తర్వాత పూజా హెగ్డేకు ఛాన్సులు రాలేదు. గుంటూరు కారం సినిమాలో అవకాశం వచ్చినా మధ్యలో తీసేశారని ప్రచారం ఇప్పటికీ జరుగుతోంది. దీంతో అప్పటినుంచి తెలుగులో ఒక్క సినిమా అవకాశం దక్కించుకోలేదు పూజా హెగ్డే. ఇలాంటి నేపథ్యంలో ఇటీవల రజనీకాంత్ నటించిన కూలీ సినిమాలో ఐటమ్ సాంగ్ చేసింది ఈ బ్యూటీ. ఇక ఇప్పుడు దుల్కర్ సల్మాన్ సినిమాలో బంపర్ ఆఫర్ కొట్టేసింది పూజా హెగ్డే. వరుస హిట్లతో దూసుకు వెళ్తున్న దుల్కర్ సల్మాన్ సినిమాలో అవకాశం దక్కడమే గమనార్హం. అలాంటిది వరుస ఫెయిల్యూర్స్ ఎదుర్కొంటున్న పూజా హెగ్డే ఇందులో సెలెక్ట్ కావడం వింతే అని అంటున్నారు విశ్లేషకులు. ఈ మూవీ ఎస్ ఎల్వీ సినిమాస్ పతాకంపైన సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ మూవీకి రవి నేలకుడిటి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో శరా వేగంగా కొనసాగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్ బయటకు వచ్చింది. రాక రాక అవకాశం వచ్చిన ఈ సినిమాలో పూజా హెగ్డే భారీగా రెమ్యూనరేషన్ డిమాండ్ చేసిందట. ఏకంగా ఈ సినిమా కోసం మూడు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటుందట. అంతకుముందు మూడు కోట్ల కంటే తక్కువగానే తీసుకున్న పూజా, ఇప్పుడు 3 కోట్లు వసూలు చేయడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే కూలీ సినిమాలో ఐటెం సాంగ్ దెబ్బకు ఆమె బ్రాండ్ పెరిగిందని కొంతమంది అంటున్నారు.

## మంచి బిర్యానీ తిని నిద్రపోతే అంతా సెట్ అవుతుంది



యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి సమీపంలో విజయ్ దేవరకొండ ప్రయాణిస్తున్న కారు బొలెరో వాహనాన్నీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. స్నేహితుడి కారులో విజయ్ అక్కడి నుండి హైదరాబాద్ తిరిగివచ్చాడు. విజయ్ దేవరకొండ తన స్నేహితులతో కలిసి పుట్టపర్తికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పుట్టపర్తి సత్యసాయి మహా సమాధిని విజయ్ దర్శించుకున్నాడు. హైదరా బాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విజయ్ దేవరకొండ సోషల్ మీడియా ద్వారా స్పందించాడు. మేమంతా క్షేమం... తాను పూర్తి ఆరోగ్యంతో ఉన్నట్లు తెలిపాడు. ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని అభిమానులకు సూచిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టాడు. అంతేకాకుండా వర్కవుట్ చేసి ఇప్పుడే ఇంటికి వచ్చినట్లు కూడా చెప్పు కొచ్చాడు. అయితే కొంచెం తలపై నొప్పిగా ఉంది... కానీ మంచి బిర్యానీ తిని, సుఖంగా నిద్రపోతే అంతా సెట్ అవు తుందని చెప్పాడు. ఇక విజయ్, రష్మిక ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. అయితే వాళ్ళు తమ ఎంగేజ్‌మెంట్ గురించి అధికారికంగా ప్రకటించలేదు. విజయ్ దేవరకొండ ప్రస్తు తం దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో కూడా రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.

## 'వా..వాతియార్' రిలీజ్ డేట్ ఫిక్స్



హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'వా.. వాతియార్'. ఈ సినిమాను డిసెంబర్ 5న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు తాజాగా మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి దీన్ని రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా హీరో కార్తి నటిస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. కార్తి కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన చిత్రంగా ఇది నిలుస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. 'ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కథలు, సినిమాలతో కార్తి ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇప్పటివరకు ఆయన నటించిన సినిమాలతో పోలిస్తే ఇదొక మరో భిన్నమైన సినిమా. ఇందులో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా తన నట విశ్వరూపాన్ని చూపించబోతున్నారు' అని మేకర్స్ తెలిపారు. సత్యరాజ్, మధుర్‌మిట్టల్, ఆనంద రాజ్, రాజ్ కిరణ్, శిల్పా మంజునాథ్, కరుణాకరణ్ నటిస్తున్న ఈచిత్రానికి సినిమాటోగ్రఫీ – జార్జ్ సి.విలి యమ్స్, ఎడిటింగ్ – వెట్రే కృష్ణన్, మ్యూజిక్ – సంతోష్ నారాయణన్.

## నిహారిక అదిరిపోయే స్కెచ్...



మెగా డాటర్ నిహారిక కొణిదెల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మెగా కుటుంబం నుంచి వచ్చి, ఇండస్ట్రీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు నిహారిక. హీరోయిన్ గా ఒకప్పుడు రాణించిన ఈ బ్యూటీ, ఆ తర్వాత జడ్జిగా, ఇప్పుడు నిర్మాతగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం కమిటీ కుర్రాళ్ళు అనే సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నారు నిహారిక కొణిదెల. ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించారు. సందీప్ సరోజ్, యశ్వంత్, ఈశ్వర్ తదితరులు ఈ సినిమాలో ప్రత్యేక పాత్రలో మెరిశారు. కోనసీమలోని ఓ గ్రామంలో యువకుల చుట్టూ తిరిగే కథాంశాన్ని చాలా గ్రాండ్ గా వంశీ తెరకెక్కించారు. 2024 ఆగస్టు 9న రిలీజ్ అయిన ఈ సినిమా మంచి సక్సెస్ అందుకుంది. దాదాపు 9 కోట్లతో ఈ సినిమా తీస్తే, 25 కోట్ల వరకు కలెక్షన్స్ వచ్చాయి. అయితే యదు వంశీ, నిహారిక కొణిదెల కాంబినేషన్ లో మరో సినిమా సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం అందుతుంది. ఈ మేరకు కథ కూడా నిహారికకు చెప్పారట. 2026 సమయానికి ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లే ఛాన్స్ ఉందట. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై సినిమా రానుంది. త్వరలోనే ఈ సినిమా పూర్తి వివరాలు బయటకు రానున్నాయని సమాచారం.

## పోలీసులను, ప్రభుత్వాన్ని నిందించడం సులభమే..



రిషబ్ శెట్టి స్వీయ డైరెక్షన్‌లో వచ్చిన 'కాంతార: చాప్టర్1' బాక్సాఫీసు వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. దసరా కానుకగా వచ్చిన ఈ మూవీ ఘన విజయం సాధించడంతో ప్రజెంట్ మూవీ టీమ్ సక్సెస్ ఎంజాయ్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా ఓ సక్సెస్ మీట్‌లో పాల్గొన్న రిషబ్ శెట్టి తమిళనాడులోని జరిగిన కరూర్ ఇష్యూపై స్పందించాడు. 'కరూర్ తొక్కిసలాట ఘటన దురదృష్టకరం. ప్రజలు హీరోలను ఆరాధిస్తారు. తమకు ఇష్టమైన హీరో సినిమాలు రిలీజ్ అయినప్పుడు పాలాభిషేకాలు చేస్తారు. ఈ ఘటనపై స్పందించడానికి మాటలు రావడం లేదు. ఇది ఒకరి వల్ల జరిగిందని నేను అనుకోవట్లేదు. ఇది సమష్టి వైఫల్యం కావొచ్చు. ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఘటనలు జరగవు. ఇలాంటి ర్యాలీలు ఉన్నప్పుడు క్రౌడ్ ఎక్కువగా ఉంటుంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పోలీసులు, ప్రభుత్వాన్ని నిందించడం సులభమే. కానీ క్రౌడ్‌ని కంట్రోల్ చేయడం అంత ఈజీ కాదు' అని తెలిపాడు. కాగా.. కరూర్‌లో టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ చేపట్టిన ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు. 60 మంది గాయపడ్డారు.

## పూణేలో 'పెద్ది' సాంగ్ చిత్రీకరణ



రామ్ చరణ్ నటిస్తున్న యాక్షన్ డ్రామా 'పెద్ది'. ఈ సినిమా చిత్రీకరణ శర వేగంగా జరుగుతోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానరపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. నేటి(గురువారం) నుంచి పూణేలో ప్రారంభమయ్యే నెక్స్ట్ షెడ్యూల్ కోసం టీం సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌లో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్ పై అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నారు. దీని కోసం ఏఆర్ రెహమాన్ అదిరిపోయే సాంగ్‌ని కంపోజ్ చేశారు. ఈ సాంగ్‌కి జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాట విజువల్ ట్రీట్‌గా ఉండనుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. చిత్రీకరణతోపాటు పోస్ట్–ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో కొనసాగుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం సినిమా పూర్తయ్యేలా టీమ్ ప్యాషన్‌తో పని చేస్తోంది. రామ్ చరణ్ తన పాత్ర కోసం కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమా పాన్–ఇండియా థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన, సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సంగీతం: ఏఆర్ రెహమాన్, డీవోపీ: ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103